




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 1 సంచిక : 77 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : హైదరాబాద్ బుధవారం 28 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 77 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : HYDERABAD WED 28 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Hyderabad, Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur


# మేడారం జాతరకు సర్వం సిద్ధం...



- నాలుగు రోజుల పాటు జరగనున్న మేడారం సమ్మక్క-సారక్క మహాజాతర ప్రారంభం
- ఈ వేడుకకు రెండు కోట్ల మందికి పైగా భక్తులు హాజరవుతారని అంచనా
- రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రూ. 251 కోట్లతో భారీ ఏర్పాట్లు
- భక్తుల కోసం ప్రత్యేక బస్సులు, రైళ్లు... అందుబాటులో హెలికాప్టర్ సేవలు!
- భద్రత కోసం 13,000 మంది పోలీసుల మోహరింపు, డ్రోన్లతో నిఘా


**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర, మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతర (జనవరి 28) ప్రారంభం కానుంది. ములుగు జిల్లాలోని మేడారం గ్రామంలో జరిగే ఈ నాలుగు రోజుల వేడుకకు దేశం నలుమూలల నుంచి సుమారు రెండు కోట్లకు పైగా భక్తులు తరలివస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. హైదరాబాద్‌కు దాదాపు 240 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ గిరిజన పుణ్యక్షేత్రం ఇప్పటికే జనసంద్రంగా మారింది.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, ఒడిశా సహా పలు రాష్ట్రాల నుంచి గిరిజనులు, గిరిజనేతరులు ఈ జాతరకు పోటెత్తుతున్నారు. ఇప్పటికే గత కొద్ది రోజులుగా దాదాపు 10 లక్షల మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నారు. వనదేవతలైన సమ్మక్క, సారలమ్మల వీరత్వాన్ని, త్యాగాన్ని స్మరించుకుంటూ రెండేళ్లకోసారి ఈ జాతరను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు.

**ప్రభుత్వం భారీ ఏర్పాట్లు**

ఈ ఏడాది జాతర కోసం రాష్ట్ర ప్రభుత్వం శాశ్వత మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 251 కోట్లు ఖర్చు చేసింది. 21 శాఖలకు చెందిన 42,000 మందికి పైగా అధికారులు, సిబ్బందిని, 2000 మంది ఆదివాసీ వాలంటీర్లను భక్తుల సేవ కోసం నియమించారు. భద్రతా ఏర్పాట్లలో భాగంగా 13,000 మంది పోలీసులను మోహరించారు. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత డ్రోన్లతో జాతరను పర్యవేక్షిస్తున్నారు. 1,418 ఎకరాల్లో 42 పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు. జంపన్న వాగు వద్ద 200 మంది గజ ఈతగాళ్లను, 30 వైద్య శిబిరాల్లో 5,192 మంది వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచారు.

- మిగతా 2లో...




## ఫిబ్రవరిలో మున్సి‘పోల్’

### ఫిబ్రవరి 11న పోలింగ్, 13న కౌంటింగ్

- 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల
- తక్షణమే రాష్ట్రంలో అమల్లోకి ఎన్నికల కోడ్
- నేటి నుంచి నామినేషన్ల ప్రక్రియ
- ఫిబ్రవరి 16న మేయర్, డిప్యూటీ మేయర్, ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రాష్ట్రంలోని 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఎన్నికల షెడ్యూల్

- మిగతా 2లో...

## రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన కేటీఆర్

- సింగరేణి బొగ్గు కుంభకోణంపై సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్
- కుంభకోణాన్ని ఆధారాలతో బయటపెట్టడంతో కాంగ్రెస్‌లో వణుకు ప్రారంభమైందన్న కేటీఆర్
- సింగరేణి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్

**హైదరాబాద్ పెన్ పవర్:**సింగరేణి బొగ్గు కుంభకోణంపై సీబీఐతో విచారణ జరిపించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిసి విజ్ఞప్తి చేశారు.

- మిగతా 2లో...





## ఢిల్లీలో చారిత్రక ఘట్టం..

### భారత్-ఈయూ ‘మదర్ ఆఫ్ ఆల్ డీల్స్‘ ఖరారు

- భారత్, యూరప్ సమాఖ్య మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఖరారు
- ‘మదర్ ఆఫ్ ఆల్ డీల్స్‘గా అభివర్ణించిన ఈయూ కమిషన్ అధ్యక్షురాలు
- 18 ఏళ్ల సుదీర్ఘ చర్చల తర్వాత తుది రూపం
- భారత్ నుంచి 97 శాతం ఎగుమతులపై సుంకాల రద్దు
- వచ్చే ఏడాది నుంచి ఒప్పందం అమల్లోకి వచ్చే అవకాశం

- మిగతా 2లో...



## మేము సూపర్‌పవర్‌గా మారాలంటే భారత్‌తో వ్యాపారం చేయాల్సిందే

- అత్యంత కీలకమైన ఇంధన మార్కెట్‌లలో ఒకటిగా భారత్ అభివృద్ధి చెందుతోందని వ్యాఖ్య
- కెనడా సూపర్ పవర్ కావాలంటే భారత్‌తో వ్యాపారం చేయాలన్న మంత్రి టిమ్ హాడ్గ్‌సన్
- ముడిచమురు, సహజ వాయువుల రవాణాకు కెనడా సిద్ధంగా ఉందన్న ఆ దేశ మంత్రి

- మిగతా 2లో...



## ముగిసిన హల్వా వేడుక...

### బడ్జెట్ ప్రవేశపెట్టేవరకు వాళ్లు బయటికి రారు!

- కేంద్ర బడ్జెట్ 2026-27 తయారీలో ముగిసిన హల్వా వేడుక
- ఈ వేడుకతో ప్రారంభమైన బడ్జెట్ అధికారుల ‘లాక్-ఇన్’ పీరియడ్
- ఫిబ్రవరి 1న పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నిర్మలా సీతారామన్
- మొబైల్ యాప్‌లోనూ అందుబాటులో ఉండనున్న బడ్జెట్ పత్రాలు
- ప్రసంగం పూర్తయ్యాకే యాప్‌లో బడ్జెట్ వివరాలు వెల్లడి

- మిగతా 2లో...

కేంద్ర బడ్జెట్ 2026-27 రూపకల్పన ప్రక్రియ చివరి అంకానికి చేరుకుంది. ఏటా బడ్జెట్ తయారీలో చివరి ఘట్టానికి సూచనగా నిర్వహించే సంప్రదాయ ‘హల్వా వేడుక‘ మంగళవారం నాడు ఢిల్లీలోని నార్త్ బ్లాక్‌లో ఉన్న బడ్జెట్ ప్రెస్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి హాజరయ్యారు. బడ్జెట్ రూపకల్పన ప్రక్రియ ముగింపు దశకు వచ్చిందని, ఇక ప్రింటింగ్ ప్రారంభమవుతుందని ఈ వేడుక సంకేతాన్నిస్తుంది. ఈ వేడుక ముగిసిన వెంటనే బడ్జెట్ రూపకల్పనలో పాలుపంచుకున్న కీలక అధికారులు ‘లాక్-ఇన్‘ పీరియడ్‌లోకి వెళతారు. ఫిబ్రవరి 1న పార్లమెంటులో బడ్జెట్‌ను ప్రవేశపెట్టే వరకు వీరంతా బయటి ప్రపంచంతో ఎలాంటి సంబంధాలు లేకుండా పూర్తి ఏకాంతంగా గడుపుతారు. ఫోన్, ఇంటర్నెట్ వంటి సదుపాయాలకు కూడా దూరంగా ఉంటారు. బడ్జెట్‌కు సంబంధించిన అత్యంత కీలకమైన,

## దేశవ్యాప్తంగా బ్యాంకుల సమ్మె... స్తంభించిన సేవలు




- వారానికి 5 రోజుల పనిదినాల కోసం దేశవ్యాప్త సమ్మె
- ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్
- యూఎఫ్‌బీయూ పిలుపుతో నిరసన బాట పట్టిన ఉద్యోగులు

- మిగతా 2లో...

## సింహం ఎక్కడ కూర్చుంటే అదే సింహాసనం

### రాహుల్ గాంధీని మూడో వరుసలో కూర్చోబెట్టడంపై జగ్గారెడ్డి

- గణతంత్ర వేడుకల్లో రాహుల్ గాంధీని మూడో వరుసలో కూర్చోబెట్టారని ఆవేదన
- ఐదో వరుసలో కూర్చోబెట్టినా ఆయన బాధపడరన్న జగ్గారెడ్డి
- రాహుల్ గాంధీ ఆలోచన, మాట తీరు, ప్రవర్తన సింహంలా ఉంటుందన్న జగ్గారెడ్డి




**హైదరాబాద్ పెన్ పవర్:**గణతంత్ర వేడుకల్లో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని మూడో వరుసలో కూర్చోబెట్టడంపై తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పందించారు. సింహం ఎక్కడ కూర్చుంటే అదే సింహాసనం అవుతుందని ఆయన వ్యాఖ్యానించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో రాజకీయ సంప్రదాయం గతంలో ఎలా ఉండేది, ఇప్పుడు ఎలా ఉందో గమనించాలని ఆయన కోరారు. స్వాతంత్రానంతరం

- మిగతా 2లో...

## ఐదు గంటల పాటు జోగినపల్లి సంతోష్ రావు విచారణ



- ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ మాజీ ఎంపీని ప్రశ్నించిన సిట్
- మధ్యాహ్నం 3 గంటల నుంచి ప్రశ్నించిన సిట్
- ఇంటెలిజెన్స్ చీఫ్‌గా ప్రభాకర్ రావు నియామకం నిర్ణయం ఎవరిదని ప్రశ్నించిన సిట్

**హైదరాబాద్ పెన్ పవర్:**బీఆర్ఎస్ నాయకుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు సంతోష్ రావును ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) సుదీర్ఘంగా విచారించింది. సిట్ విచారణ కొద్దిసేపటి కిందట ముగిసింది. సాయంత్రం మూడు గంటలకు

- మిగతా 2లో...



## పడిపోతున్న డాలర్.. నిలకడగా రూపాయి

- ప్రపంచ మార్కెట్లో బలహీనపడుతున్న అమెరికా డాలర్
- డాలర్‌తో పోలిస్తే రూ.90 వద్ద స్థిరంగా భారత రూపాయి
- భారత్‌లోకి విదేశీ పెట్టుబడుల ప్రవాహం పెరిగే అవకాశం
- అమెరికా ఫెడ్ వడ్డీ రేట్ల కోత అంచనాలతో డాలర్‌పై ఒత్తిడి

- మిగతా 2లో...




## దళిత సాహిత్యోద్యమ రథసారథి

పత్రికా పాఠకులకు సుపరిచితులు డాక్టర్ ఎండ్లూరి సుధాకర్. జీవితాంతం నిజాయితీ బాట లోనే నడిచారు. నిబద్ధతకు మారుపేరు గా నిలిచారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండే మనస్తత్వం మూర్తీభవించిన వ్యక్తిత్వం సుధాకర్ కే సొంతం. ఆచార్య ఎండ్లూరి సుధాకర్ జనవరి 21, 1959 న నిజామాబాద్ లోని పాముల బస్తిలో తన అమ్మమ్మ గారి ఇంట్లో జన్మించారు. కేంద్ర సాహిత్య అకాడమీ జ్యూరీ సభ్యులు, తెలుగు సలహా మండలి సభ్యులు, తెలుగు అకాడమీ సభ్యు లు, ప్రసిద్ధ హిందీ, ఉర్దూ పద్యాల, లఘు చిత్రాల అనువాదకులు. హైదరాబాద్ విశ్వ విద్యా లయం తెలుగు విభాగంలో సీనియర్ ప్రొఫెసర్ గా పని చేశారు. ఆచార్య ఎండ్లూరి సుధాకర్ జనవరి 21, 1959 లో నిజామాబాద్ లోని పాముల బస్తిలో దేవయ్య, శాంతా బాయిలకు ప్రథమ సంతానంగా జన్మించారు. హైదరాబాద్ వీధి బడిలో ప్రారంభమైన చదువు విశ్వవిద్యాలయం వరకు హైదరా బాద్ లోనే సాగింది. నల్లకుంట ప్రాచ్య కళాశాలలో ఓరియంటల్ విద్య, ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఎం .ఏ . ఎం.ఫిల్, పొట్టి శ్రీ రాములు తెలుగు విశ్వ విద్యాలయం లో పిహెచ్ .డి చేసారు. ఉపాధ్యాయునిగా ఉద్యోగ జీవితం ప్రారంభించి విశ్వవిద్యా లయ ఆచార్య స్థాయికి చేరు కున్నారు. 1985 నుంచి 1990 వరకు సికింద్రాబాద్ లోని వెస్లీ బాయ్స్ ఉన్నత పాఠశాలలో తెలుగు పండిట్ గా ఉద్యోగం చేసారు.1990 అక్టోబరు 6 వ తేది నుంచి వివిధ పదవుల్ని నిర్వ హించారు. 2004 సం.నుంచి 2011 సం.వరకు తెలుగు విశ్వ విద్యాలయం ప్రచు రించే 'వాఙ్మయి' సాహిత్య పత్రికకి సహాయ సంపాదకుడిగా, సంపాదకుడిగా వ్యవహరించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ గా, అసోసి యేట్ ప్రొఫెసర్ గా, ప్రొఫెసర్ గా ఆధునిక శాఖాధిపతిగా, (1994 నుంచి 2012 వరకు) పదవుల్ని నిర్వహించారు. 2009, సెప్టెంబరు 5వ తేదీ నుంచి రాజమండ్రి సాహి త్య పీఠానికి ఆచార్యులుగా, డీన్ గా బాధ్యతలు నిర్వహించారు. జూలై 2002లో అమెరికా తెలుగు అసోసియేషన్‌లో జరిగిన పలు సాహిత్య సభల్లో ప్రసంగించారు. 2011, డిసెంబర్ 8,9,10 తేదీలలో మారిషస్ లో ప్రపంచ తెలుగు సదస్సులో పాల్గొన్నారు. మే 2017లో అమెరికాలోని న్యూజెర్సీ సిటీలో సిలికాన్ ఆంధ్రా ద్వారా మనబడి కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌గా పాల్గొన్నారు. తెలుగు దళిత కవిత్వంలో తనదైన ముద్ర వేసుకున్న ఎండ్లూరి...వర్తమానం, కొత్త గబ్బిలం, నా అక్షరమే నా ఆయుధం, మల్లెమొగ్గల గొడుగు, నల్లద్రాక్ష పందిరి, వర్గీకరణీయం, గోసంగి, కథానాయకుడు జాషువా, తెలి వెన్నెల, తదితర రచనలు గావించి, తెలుగు సాహితీ క్షేత్రంలో తమదైన స్థానాన్ని పదిల పరచు కొన్నారు. నేటికి ఆయనను అనుకరిస్తూ, అనుసరిస్తూ ఆయన బాటలో పయనిస్తున్న వారు ఎందరో కవులు ఉన్నారంటే ఆయన ప్రభావం ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. సాటి కవుల పట్ల సహృదయతే తప్ప అసూయ ఎరగని వ్యక్తిత్వం, ఎంత ఎత్తు ఎదిగినా అతి సామాన్య జీవితం గడపడం లాంటి ప్రత్యేకతలు ఆయనకే చెందుతాయని ఆయన తో పరిచయమున్న వారు చెపుతా రు. గుర్రం జాషువా అనంతరం అంతటి విశాల హృదయం, భావుకత లాంటి బహుముఖీన ప్రజ్ఞ సుధాకర్ లోనే కనబడుతుంది అంటే అతిశయోక్తి కాదు.దళిత సాహితీ రథసారథి ఎండ్లూరి సహ దర్మచారిణి దివంగత హేమలత, రచయిత్రి సామాజిక సేవకురాలు కాగా, వారి కూతురు ఎండ్లూరి మానస కథా రచయిత్రి, ఆమె రాసిన కథా సంపుటి "మిళినీద" కు 2020 సం.పు కేంద్ర సాహిత్య యువ పురస్కారం లభించడం విశేషం. లలిత కళా పరిషత్ పురస్కారం, నల్గొండ, స్లిష్టల వెంకటల్లు దీక్షితులు స్మారక సాంస్కృతిక సాహితీ కళా సమితి , యల మంచిలి, ఫ్రీవర్స్ ఫ్రంట్, ఉదయ భారతి జాతీయ అవార్డు, భువనే శ్వర్, కవికోకిల జాషువా, తిలక్ అవార్డు, బెంగళూరు, గరిక పాటి సాహిత్య పురస్కారం కాకినాడ, సమతా రచయితల పురస్కారం అమలాపురం, రాజ మండ్రి ప్రతిభాపురస్కార్, రాజ మండ్రి, జాసిస్ అవార్డు, రాజ మండ్రి, మ్యాన్ ఆఫ్ ది ఇయర్, రాజమండ్రి, తెలుగు విశ్వ విద్యాలయం ధర్మనిధి పురస్కారం, బి.ఎస్. రాములు కథా పురస్కారం, ఎన్.జి. రంగాసెంటరీ అవార్డు, డెట్రాయిట్ తెలుగు అసో సియేషన్ సిల్వర్ జూబ్లీ అవార్డు, అమెరికా తెలుగు అసోసియేషన్ ఆటా, డల్లాస్ , సినారె పురస్కారం - కరీంనగర్ , నేదురుమల్లి జనార్ధన రెడ్డి ట్రస్ట్ ప్రకాశం, నెల్లూరు, సహృ దయ సాహితీ పురస్కారం, వరంగ ల్, కొండెపూడి శ్రీనివాసరావు కవితా పురస్కారం, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్ అధికారభాషా సంఘ పుర స్కారం, ఆంధ్రప్రదేశ్ ఉగాది విశిష్ట సాహిత్య పురస్కారం, గాడే పల్లి కుక్కుటేశ్వరరావు స్మారక పురస్కా రం, అద్దంకి, తపన ఫౌండేషన్ అవార్డు రాజమండ్రి, ప్రతిభా వంతులైన విశ్వవిద్యాలయ ఉపా ధ్యాయులకు రాష్ట్ర అవార్డు, కవి జాషువా సాహిత్య ఆం.ప్ర. ప్రభుత్వ అవార్డు, రాజహంస కృష్ణ శాస్త్రి కవితా పురస్కారం, పిఠా పురం, ఎన్టీఆర్ విజ్ఞాన్ ట్రస్ట్ ద్వారా ఎన్టీఆర్ ప్రతిభా పుర స్కారం, యువకళా వాహిని ద్వారా డాక్టర్ జి ఎన్ రెడ్డి మెమోరియల్ అవార్డు, అరుణ్ సాగర్ ట్రస్ట్ ద్వారా కవి అరుణ్ సాగర్ మెమోరియల్ అవార్డు, లెక్క లేనన్ని అందు కున్నారు. 28 జనవరి 2022 (శు క్రవారం) తెల్లవారు జామున హైదరాబాద్ లో తుది శ్వాస విడిచారు. 63వ పుట్టిన రోజు తర్వాత వారం రోజుల కే ఈ లోకాన్ని వదిలి వెళతారని ఎవరూ హిస్తారు. సుధాకర్ ఆకస్మిక అకాల మరణం ఆధునిక తెలుగు సాహిత్యానికి తీరని లోటు.

### ఐదు గంటల పాటు జోగినపల్లి

## సంతోష్ రావు విచారణ

- మొదటి పేజి తరువాయి

ప్రారంభమైన విచారణ ఐదు గంటల పాటు కొనసాగింది. సిట్ అధికారులు సంతోష్ రావు వాంగ్మూలాన్ని నమోదు చేశారు. ఇంటెలిజెన్స్ చీఫ్‌గా ప్రభాకర్ రావు నియామకం నిర్ణయం ఎవరిదని ప్రశ్నించినట్లు సమాచారం. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి సంబంధించి ఆధారాలను ముందుంచి సిట్ ఆయనను ప్రశ్నించినట్టు తెలుస్తోంది.

ప్రభాకర్ రావుకు ఇంటెలిజెన్స్ చీఫ్, ఎస్ఐబీ చీఫ్ బాధ్యతలు అప్పగించడంలో నిర్ణయం, ఆదేశాలు ఎవరు ఇచ్చారనే అంశంపై సంతోష్ రావును

సిట్ ప్రశ్నించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా, ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ ఇదివరకే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆ పార్టీ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావును విచారించిన విషయం విదితమే.

## పడిపోతున్న డాలర్.. నిలకడగా రూపాయి

ప్రపంచ కరెన్సీ మార్కెట్లలో తీవ్ర ఒడుదొడు కులు కొనసాగుతున్నాయి. ప్రధాన కరెన్సీల తో పోలిస్తే అమెరికా డాలర్ బలహీనపడు తుండగా, భారత రూపాయి మాత్రం స్థిరంగా కొనసాగుతోంది. డాలర్ బలహీనత కారణంగా భారత్‌లోకి విదేశీ సంస్థాగత పెట్టుబడులు పెరిగే అవకాశం ఉందని ఎమ్‌కే వెల్త్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ మంగళవారం విడుదల చేసిన నివేదికలో అంచనా వేసింది.అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను మరింత తగ్గించవచ్చన్న అంచనాలు, అంతర్జాతీయ పరిణామాల కారణంగా డాలర్ విలువ పడిపోతోందని నివేదిక పేర్కొంది. ప్రస్తుతం డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ సుమారు రూ.90 వద్ద నిలకడగా ఉందని, స్వల్పకాలంలో ఇదే స్థాయిలో కన్సాలిడేట్ కావొచ్చని మార్కెట్ వర్గాలు భావిస్తున్నట్లు తెలిపింది. భారత్ నికర దిగుమతిదారుగా ఉండటం రూపాయిపై భారం మోపుతున్నప్పటికీ, విదేశీ పెట్టుబడులకు అవకాశాలు మెరుగుపడటం మద్దతుగా నిలుస్తుందని వివరించింది.గత 18 నెలలుగా భారత ఈక్విటీ మార్కెట్లలో విదేశీ సంస్థలు నికర అమ్మకందారులుగా ఉన్నాయి. దీంతో పలు రంగాల్లో షేర్ల విలువ ఆకర్షణీయంగా మారింది. అమెరికాలో వడ్డీ రేట్లు తగ్గితే, డాలర్‌పై రాబడి తగ్గి, భారత్ వంటి వర్ధమాన మార్కెట్ల వైపు పెట్టుబడిదారులు మొగ్గు చూపే అవకాశం ఉందని విశ్లేషకులు అంటున్నారు."బలహీనపడిన డాలర్, వర్ధమాన మార్కెట్ల వైపు పెట్టుబడుల మళ్లింపు వంటివి అవకాశాలను, అదే సమయంలో నష్టభయాలను కూడా సృష్టిస్తున్నాయి. భారత్‌లో స్థిరమైన ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో విదేశీ పెట్టుబడులు కొనసాగితే, ప్రపంచ ఒడుదొడుకులు ఉన్నప్పటికీ రూపాయి ప్రస్తుత స్థాయిలోనే కొనసాగవచ్చు" అని ఎమ్‌కే వెల్త్ మేనేజ్‌మెంట్ సేల్స్ హెడ్ పరాగ్ మోరే వివరించారు.2025 ప్రారంభం నుంచి డాలర్ ఇండెక్స్ దాదాపు 9 శాతం పడిపోయి 98.60 వద్ద ఉంది. అయితే, సముద్ర రవాణా మార్గాలకు అంతరాయాలు లేదా ముడిచమురు సరఫరాలో సమస్యలు తలెత్తితే స్వల్పకాలంలో డాలర్‌కు మళ్లీ డిమాండ్ పెరిగే ప్రమాదం ఉందని, కాబట్టి హెడ్జింగ్ వ్యూహాలు పాటించడం మంచిదని నివేదిక సూచించింది.

# సింహం ఎక్కడ కూర్చుంటే అదే సింహాసనం

- మొదటి పేజి తరువాయి

నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ ఆనవాయతీని కొనసాగించారని జగ్గారెడ్డి గుర్తు చేశారు. ప్రధానమంత్రి జెండా ఎగురవేస్తే ప్రతిపక్ష నాయకుడిని మొదటి వరుసలో కూర్చోబెట్టేవారని, అది రాజ్యాంగం ఇచ్చిన మర్యాద, ప్రజలు ఇచ్చిన హక్కు అని ఆయన అన్నారు.ప్రస్తుత గణతంత్ర వేడుకల్లో రాహుల్ గాంధీని మూడో వరుసలో కూర్చోబెట్టి అవమానపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ప్రవర్తనను ప్రజలు గమనించాలని ఆయన కోరారు. మోదీ ప్రభుత్వం సంప్రదాయాలను పక్కన పెట్టిందని ఆయన విమర్శించారు. రాహుల్ గాంధీ మూడో వరుసలో కూర్చున్నందుకు బాధపడరని, ఎందుకంటే ప్రధాని పదవి ఆయన ఇంట్లో పుట్టిందని అన్నారు. నరేంద్ర మోదీ ఇంట్లో ప్రధానమంత్రి పదవి పుట్టలేదని ఆయన ఎద్దేవా చేశారు.

న్యాయమైన పాలన, పేదలకు అండగా ఉండే పాలనను రాహుల్ గాంధీ కుటుంబమే అందించిందని జగ్గారెడ్డి అన్నారు. కాబట్టి ఆయనను మూడో వరుసలో కాదు, ఐదవ వరుసలో కూర్చోబెట్టిన బాధపడరని ఆయన వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ కుటుంబం దేశాన్ని 47 సంవత్సరాలు పాలించిందని గుర్తుంచుకోవాలని అన్నారు. ఇప్పుడు మాత్రం పద్ధతి లేని పాలన కనిపిస్తోందని ఆయన విమర్శించారు. రాహుల్ గాంధీ ఆలోచన, మాట తీరు, ప్రవర్తన అన్నీ సింహంలా ఉంటాయని ఆయన అన్నారు.

సింహానికి సింహాసనం అవసరం లేదని, సింహం ఎక్కడ కూర్చుంటే అదే సింహాసనం అవుతుందని ఆయన అన్నారు. మోదీ సింహాసనం మీద కూర్చుంటేనే ప్రధాని అవుతారని ఆయన విమర్శించారు. ప్రియాంక గాంధీ పార్లమెంటులో మోదీని పులిలా వేటాడుతోందని అన్నారు. మంచి పాలన ఇవ్వమని బీజేపీకి ప్రజలు అధికారం ఇచ్చారని, కానీ రాహుల్ గాంధీ కుటుంబాన్ని ఇబ్బంది పెట్టమని కాదని ఆయన వ్యాఖ్యానించారు.రాహుల్ గాంధీ కుటుంబంపై రాజకీయ కుట్రలు మానుకోవాలని హితవు పలికారు. వాజపేయి లాంటి వారు పార్లమెంటులో ఉండాలని, ప్రతిపక్షంలో ఆయనలాంటి వారు ఉంటేనే అన్ని అంశాలు చర్చకు వస్తాయని ఇందిరా గాంధీ గౌరవం ఇచ్చారని గుర్తు చేశారు. వాజపేయి, అద్వానీ లాంటి వారిని మొదటి వరుసలో కూర్చోబెట్టి ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ గౌరవించారని అన్నారు. ఇప్పుడు సంప్రదాయాలను ఎందుకు పక్కన పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇప్పుడున్న జనరేషన్‌కు మీరు ఏం చెప్పదలుచుకున్నారని ఆయన నిలదీశారు. బీజేపీ వారు ధర్మం అంటారని, కానీ పాటించరని, దేవుడు అంటారు కానీ పద్ధతులు పాటించరని ఆయన విమర్శించారు. ప్రధానమంత్రులు వస్తారు.. పోతారు, కానీ చరిత్రను రాయలేరని అన్నారు. ఒక నిజాంను వదిలేసి మిగిలిన నిజాం నవాబులను ప్రజలు గుర్తు చేసుకుంటారని పేర్కొన్నారు. బీజేపీ ఎంతసేపూ ప్రజల్లోకి చెడను ఎలా చొప్పించాలనే చూస్తోందని ఆరోపించారు. ప్రజలను ట్రాప్ చేయడం ఎలా అనేది బీజేపీ పాలసీ అని, అంతకుమించి ఏమీ లేదని ఆయన విమర్శించారు.

### మేడారం జాతరకు

# సర్వం సిద్ధం...

- మొదటి పేజి తరువాయి

పారిశుద్ధ్యం కోసం 5,000 మంది కార్మికులు, 5,700 తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేశారు. భక్తుల రవాణా కోసం టీజీఎస్ఆర్టీసీ 4,000 ప్రత్యేక బస్సులను, దక్షిణ మధ్య రైల్వే 28 ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. పర్యాటక శాఖ హనుమకొండ నుంచి మేడారానికి హెలికాప్టర్ సేవలను కూడా అందిస్తోంది. రౌండ్ ట్రిప్‌తో కూడిన వీఐపీ దర్శనానికి రూ. 35,999, జాతర ఏరియల్ వ్యూ కోసం ఒక్కొక్కరికి రూ. 4,800 చొప్పున ఛార్జీలను నిర్ణయించారు.

**జాతర నేపథ్యం, సంప్రదాయాలు**

కాకతీయ పాలకుల పన్నుల విధానాన్ని ఎదిరించి పోరాడిన గిరిజన వీరవనితలు సమ్మక్క, ఆమె కుమార్తె సారక్క (సారలమ్మ)ల శౌర్యాన్ని స్మరించుకుంటూ ఈ జాతరను నిర్వహిస్తారు. కోయ తెగకు చెందిన ఈ తల్లీకూతుళ్లను గిరిజనులు దేవతలుగా కొలుస్తారు. పోరాటంలో అలసిపోయిన సమ్మక్క చిలుకలగుట్ట వైపు వెళ్లి అదృశ్యమయ్యిందని, ఆమె కోసం వెతికిన గిరిజనులకు ఓ వెదురు చెట్టు కింద కుంకుమ భరిణె మాత్రమే లభించిందని స్థానిక కథనం. అప్పటి నుంచి రెండేళ్లకోసారి గిరిజన పూజారులు వెదురు వనంలో ప్రత్యేక పూజలు చేసి, కుంకుమ భరిణె, ఎర్రటి వస్త్రం చుట్టిన వెదురు కర్రను సమ్మక్క ప్రతిరూపంగా భావించి గద్దెల వద్దకు తీసుకువస్తారు. అంతకుముందు రోజు కన్నేపల్లి నుంచి సారలమ్మను తీసుకువచ్చి గద్దెలపై ప్రతిష్ఠించడంతో జాతర అధికారికంగా మొదలవుతుంది. భక్తులు తమ బరువుకు సమానమైన బెల్లాన్ని (బంగారం) అమ్మవార్లకు సమర్పిస్తారు. జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించడం ఇక్కడి ముఖ్యమైన సంప్రదాయం.

# ఫిబ్రవరిలో మున్సి'పోల్'

- మొదటి పేజి తరువాయి

విడుదల చేశారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది.మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల కోసం రేపటి నుంచి ఈ నెల 30 వరకు నామినేషన్లను స్వీకరించనున్నట్లు తెలిపారు. జనవరి 31న నామినేషన్ల పరిశీలన, ఫిబ్రవరి 3వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంటుందని తెలిపారు.ఫిబ్రవరి 11న పోలింగ్, 13న ఓట్ల లెక్కింపు ఉంటుందని వెల్లడించారు. వచ్చే నెల 16వ తేదీన కార్పొరేషన్‌లలో మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపాలిటీల్లో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలు పరోక్ష పద్ధతిలో జరుగుతాయని తెలిపారు.మున్సిపల్ ఎన్నికల్లో 52 లక్షల 43 వేల మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 130 మున్సిపాలిటీలు ఉంటే వివిధ కారణాలతో 116 మున్సిపాలిటీలలో మాత్రమే ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినట్లు వెల్లడించారు. కంట్రోల్ రూం నుంచి ఓటింగ్ ప్రక్రియను మానిటరింగ్ చేయనున్నట్లు తెలిపారు. రూ.50 వేలకు మించి నగదుకు లెక్క చూపవలసి ఉంటుందని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికలు పార్టీ గుర్తులపై జరుగుతాయని తెలిపారు.

# రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన కేటీఆర్

- మొదటి పేజి తరువాయి

కేటీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందం ఈరోజు గవర్నర్‌ను కలిసి సింగరేణిలో బొగ్గు కుంభకోణం జరిగిందని, దీనిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసింది. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.సింగరేణిలో దోపిడీ అంశంపై గవర్నర్‌కు వినతిపత్రం ఇచ్చామని, ఆధారాలతో బయటపెట్టినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీలో వణుకు మొదలైందని అన్నారు. కుంభకోణాన్ని బహిర్గతం చేశాక అధికార పార్టీ గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని అన్నారు. అందుకే ప్రజల దృష్టిని మరల్చేందుకు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని తెరపైకి తీసుకువచ్చారని ఆరోపించారు. ఫుట్‌బాల్ ఆటకు రూ.10 కోట్ల సింగరేణి నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపించారు.

సీఎం అంటే కోల్ మాఫియా నాయకుడిగా సింగరేణి కార్మికులు భావించే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. సింగరేణి టెండర్లలో పారదర్శకత లేదని అన్నారు. సింగరేణి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో కీలక వ్యక్తి సృజన్ రెడ్డి ముఖ్యమంత్రికి

బావమరిదేనా, కాదా స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. సింగరేణి కుంభకోణాన్ని అడ్డుకోవాలని గవర్నర్‌ను కోరినట్లు చెప్పారు.రేవంత్ రెడ్డి సోదరులకు ఇదివరకే దోచుకున్నది సరిపోక, హిల్ట్ పాలసీ పేరుతో హైదరాబాద్‌లోని పారిశ్రామిక వాడల్లోని రూ.5 లక్షల కోట్ల విలువైన 9,200 ఎకరాల భూములను కొల్లగొట్టే ప్రయత్నం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి కుంభకోణం, హిల్ట్ పాలసీ వంటి ప్రజాధానాన్ని కొల్లగొట్టే ప్రయత్నాలను అడ్డుకోవాలని గవర్నర్‌ను కోరామని అన్నారు.

## దేశవ్యాప్తంగా బ్యాంకుల సమ్మె... స్తంభించిన సేవలు

వారానికి ఐదు రోజుల పనిదినాలు అమలు చేయాలనే ప్రధాన డిమాండ్‌తో దేశవ్యాప్తంగా బ్యాంక్ ఉద్యోగులు మంగళవారం సమ్మెకు దిగారు. యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్‌బీయూ) పిలుపు మేరకు జరిగిన ఈ సమ్మెతో బ్యాంకింగ్ సేవలకు తీవ్ర అంతరాయం కలిగింది. నగదు డిపాజిట్లు, విత్‌డ్రాయల్స్, చెక్కు క్లియరెన్సులు వంటి రోజువారీ లావాదేవీలు నిలిచిపోవడంతో ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.దేశంలోని దాదాపు అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులకు చెందిన ఉద్యోగులు ఈ సమ్మెలో పాల్గొన్నారు. గుజరాత్‌లోని వడోదర, పశ్చిమ బెంగాల్‌లోని కూచ్‌బెహార్, ఉత్తరప్రదేశ్‌లోని ఘాజీపూర్, ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్ సహా అనేక నగరాల్లో ఉద్యోగులు పెద్ద సంఖ్యలో నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ఐదు రోజుల పని విధానం కోసం ప్రభుత్వానికి చాలాసార్లు వినతిపత్రాలు సమర్పించినా ఎలాంటి స్పందన లేకపోవడంతో సమ్మెబాట పట్టాల్సి వచ్చిందని ఉద్యోగ సంఘాల నేతలు తెలిపారు."ఈరోజు సమ్మెలో దేశవ్యాప్తంగా 8 లక్షల మందికి పైగా ఉద్యోగులు పాల్గొంటున్నారు. 2015 నుంచి మా డిమాండ్ పెండింగ్‌లోనే ఉంది. ఎల్ఐసీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లో ఇప్పటికే వారానికి 5 రోజుల పనివిధానం అమలవుతోంది. బ్యాంకుల్లోనూ అమలు చేస్తామని హామీ ఇచ్చినా ఇంతవరకు కార్యరూపం దాల్చలేదు" అని ఓ ఉద్యోగి ఆవేదన వ్యక్తం

చేశారు.ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఐబీఏ)తో జరిగిన ద్వైపాక్షిక ఒప్పందంలో భాగంగా ఆరు నెలల్లోనే 5 రోజుల పనిదినాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారని, కానీ రెండేళ్లు గడిచినా ఆ హామీ నెరవేరలేదని పాట్నాలో ఉద్యోగులు తెలిపారు. "ఆర్‌బీఐ, నాబార్డ్, సెబీ వంటి సంస్థలన్నీ 5 రోజులే పనిచేస్తున్నాయి. మాకు మాత్రం ఎందుకు అమలు చేయడం లేదు?" అని వారు ప్రశ్నించారు. యూపీలోని ఘాజీపూర్ జిల్లాలో దాదాపు 250 బ్యాంకులకు చెందిన 10,000 మంది ఉద్యోగులు సమ్మెలో పాల్గొనడంతో సుమారు రూ.150 కోట్ల విలువైన లావాదేవీలు నిలిచిపోయాయి. ప్రభుత్వ హామీ నెరవేరే వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఉద్యోగ సంఘాలు స్పష్టం చేశాయి.

### ఢిల్లీలో చారిత్రక ఘట్టం.. భారత్-ఈయూ

## 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్' ఖరారు

భారత్, యూరోపియన్ యూనియన్ (ఈయూ) మధ్య చారిత్రక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) ఖరారైంది. 18 ఏళ్ల సుదీర్ఘ చర్చల తర్వాత కుదిరిన ఈ ఒప్పందాన్ని యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్ 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్'గా అభివర్ణించారు. ఈరోజు న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ప్రధాని నరేంద్ర మోదీ, ఈయూ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా, కౌన్సిల్ ప్రెసిడెంట్ ఆంటోనియో కోస్టాలతో జరిగిన 16వ శిఖరాగ్ర సమావేశంలో ఈ ఒప్పందాన్ని అధికారికంగా ఖరారు చేశారు.ఈ ఒప్పందం ద్వారా భారత్ నుంచి జరిగే 97 శాతం ఎగుమతులపై సుంకాలు రద్దు కానున్నాయి. ముఖ్యంగా టెక్స్‌టైల్స్, రత్నాలు, లెదర్ వంటి రంగాలకు ఇది భారీ ఊతాన్ని ఇవ్వనుంది. అదే సమయంలో యూరప్ కార్లు, యంత్ర పరికరాలకు భారత మార్కెట్‌లోకి ప్రవేశం సులభతరం అవుతుంది. "ఈరోజు యూరప్, భారత్ చరిత్ర సృష్టిస్తున్నాయి. మేం 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్'ను ముగించాం. ఇరుపక్షాలకు ప్రయోజనం చేకూర్చేలా 200 కోట్ల మంది ప్రజలతో స్వేచ్ఛా వాణిజ్య క్షేత్రాన్ని సృష్టించాం" అని ఉర్సులా 'ఎక్స్' వేదికగా తెలిపారు.ఈ ఒప్పందం రెండు ప్రపంచ దిగ్గజాల మధ్య భాగస్వామ్యానికి చక్కటి ఉదాహరణ అని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. వాణిజ్యంతో పాటు రక్షణ, భద్రత, వాతావరణ మార్పులు, కీలక సాంకేతికతలు వంటి అంశాలపై కూడా ఇరుపక్షాలు దృష్టి సారించాయి. అమెరికా, చైనాలపై ఆధారపడటాన్ని తగ్గించుకుని, ఇతర ప్రాంతాలతో సంబంధాలను బలోపేతం చేసుకోవాలని చూస్తున్న ఐరోపాకు ఈ ఒప్పందం వ్యూహాత్మకంగా చాలా కీలకం. ఈ ఒప్పందం వచ్చే ఏడాది నుంచి అమల్లోకి వస్తుందని అంచనా వేస్తున్నారు.

## మేము సూపర్‌పవర్‌గా మారాలంటే భారత్‌తో వ్యాపారం చేయాల్సిందే

భారత పర్యటనలో ఉన్న కెనడా ఇంధన, సహజ వనరుల మంత్రి టిమ్ హాడ్గ్‌సన్ ఇరు దేశాల మధ్య వ్యాపార సంబంధాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. భారతదేశం ప్రపంచంలోనే అత్యంత కీలకమైన ఇంధన మార్కెట్‌లలో ఒకటిగా ఎదుగతోందని, ఈ నేపథ్యంలో ఇంధన రంగంలో కెనడా అగ్రగామిగా నిలవాలంటే భారత్‌తో వ్యాపారం చేయడం ఎంతో అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.గోవాలో జరుగుతున్న భారత ఇంధన వారోత్సవాలకు కెనడా మంత్రి టిమ్ హాడ్గ్‌సన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇరు దేశాల ఇంధన సహకారానికి ఈ వారోత్సవాలు ఒక మంచి వేదికని అన్నారు. భారత్, కెనడా మధ్య వాణిజ్య సంబంధాలను, ఇంధన వ్యాపారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.చమురు, గ్యాస్ వాణిజ్యాన్ని విస్తరించడానికి ఒట్టావా నుంచి భారత్‌కు ముడిచమురు, పెట్రోలియం, సహజ వాయువులను రవాణా చేయడానికి కెనడా సంసిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. అంతకుముందు టిమ్ హాడ్గ్‌సన్ 'ఎక్స్' వేదికగా తన భారత పర్యటన గురించి స్పందిస్తూ, భారత్‌లో జరుగుతున్న ఇంధన వారోత్సవాల్లో పాల్గొనడం తన తొలి పర్యటన అని పేర్కొన్నారు.కాగా, వాణిజ్యం, కీలక ఖనిజాలు, ఇంధనం తదితర రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత పెంపొందించే దిశగా భారత్, కెనడా అడుగులు వేస్తున్నాయి. ఇందులో భాగంగా వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయి. కెనడా వాణిజ్య మంత్రితో చర్చల అనంతరం భారత పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి మాట్లాడుతూ, ఇరు దేశాల మధ్య పలు వాణిజ్య ఒప్పందాలపై చర్చలు జరుగుతున్నాయని తెలిపారు.హైడ్రోజన్, బయో ఇంధనాలు, బ్యాటరీ నిల్వ, కీలకమైన ఖనిజాలు, విద్యుత్ వ్యవస్థలు, ఇంధన పరిశ్రమలో కృత్రిమ మేధస్సు వినియోగం వంటి అంశాలపై దృష్టి సారించినట్లు ఆయన వెల్లడించారు. 2050 నాటికి ప్రపంచ ఇంధన డిమాండ్‌లో భారత్ వాటా 30 శాతం నుంచి 35 శాతానికి పెరుగుతుందని అంచనా వేయగా, తద్వారా భారత్ మూడవ అతిపెద్ద ఇంధన మార్కెట్‌గా అవతరిస్తుందని ఆయన అన్నారు.

# ముగిసినహల్వా వేడుక...

- మొదటి పేజి తరువాయి

రహస్య సమాచారం బయటకు పొక్కకుండా ఉండేందుకు దశాబ్దాలుగా ఈ కఠిన నిబంధనను పాటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, సహాయ మంత్రి పంకజ్ చౌదరి అధికారులకు హల్వాను వడ్డించి, శుభాకాంక్షలు తెలిపారు. హల్వా వేడుక అనంతరం నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రెస్‌ను సందర్శించారు. అక్కడ బడ్జెట్ పత్రాల ముద్రణకు సంబంధించిన తుది ఏర్పాట్లను సమీక్షించారు. బడ్జెట్ రూపకల్పన, ముద్రణ పనుల్లో నిమగ్నమైన సిబ్బందికి, అధికారుల బృందానికి ఆమె ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని వివిధ విభాగాల కార్యదర్శులు, బడ్జెట్ తయారీ ప్రక్రియతో సంబంధం ఉన్న ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

**డిజిటల్ రూపంలో బడ్జెట్ పత్రాలు**

గత కొన్నేళ్లుగా అనుసరిస్తున్న విధానాన్ని కొనసాగిస్తూ, ఈసారి కూడా బడ్జెట్ పత్రాలన్నీ ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండేందుకు డిజిటల్ రూపంలో విడుదల చేయనున్నట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. వార్షిక ఆర్థిక నివేదిక (బడ్జెట్), పద్దుల కేటాయింపులు (డిమాండ్ ఫర్ గ్రాంట్స్), ఆర్థిక బిల్లు వంటి కీలక పత్రాలన్నీ 'యూనియన్ బడ్జెట్ మొబైల్ యాప్'

ద్వారా లభిస్తాయి. పార్లమెంటు సభ్యులు, సాధారణ ప్రజలు ఈ యాప్ ద్వారా బడ్జెట్ వివరాలను సులభంగా తెలుసుకోవచ్చు. ఈ యాప్ ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఆండ్రాయిడ్, ఐఓఎస్ ప్లాట్‌ఫామ్‌లపై అందుబాటులో ఉంది. అలాగే, ఆఅనఋఎబసన్ష్రవ్.స్త్రశీజ.ఆఅ వెబ్‌సైట్ ద్వారా కూడా పత్రాలను యాక్సెస్ చేయవచ్చు. అయితే, ఫిబ్రవరి 1న పార్లమెంటులో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగం పూర్తయిన తర్వాతే ఈ పత్రాలు యాప్‌లో, వెబ్‌సైట్‌లో అందుబాటులోకి వస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# పెన్ పవర్
## తెలంగాణ రౌండప్




బౌరంపేట్‌లో కన్జర్వేషన్ జోన్‌లో వ్యాసా పాఠశాల..

# హెచ్ఎండిఏ కన్జర్వేషన్ జోన్‌కు..!
# తహశీల్దార్ 'నాలా కన్వర్శన్'..!

## నాలుగు శాఖల సమన్వయ అవినీతికి..? సాక్ష్యంగా బౌరంపేట్ "వ్యాసా పాఠశాల"..!

మాధవ్ పత్తి..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జనవరి 27:**

లిదుండిగల్ మండలంలో ఆ నాలుగు శాఖల అధికారుల అవినీతికి సాక్ష్యంగా బౌరంపేట్ "వ్యాసా పాఠశాల" నిరాటంకంగా కొనసాగుతుంది.. ఇటు కన్‌స్ట్రక్షన్‌కు పర్మిషన్ లేదు..! అటు ఇంటి నెంబర్‌లు లేవు, ఆస్తి పన్ను చెల్లింపులు అసలే లేవు..! నిర్మాణాలే నిషేధించిన కన్జర్వేషన్ జోన్‌లో కార్పోరేట్ విద్యాసంస్థ నిర్వహణపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళినా చర్యలు శూన్యం.. పలుకుబడి తోపాటు పైసలు పంచే సత్తా ఉన్న..! కార్పోరేట్ విద్యాసంస్థలకు, తొత్తులుగా వ్యవహరిస్తున్న వివిధ శాఖల అధికార యంత్రాంగం విధుల్లో ఉన్నంతవరకు "హెచ్ఎండిఏ" కన్జర్వేషన్ జోన్‌లకు కూడా భద్రత లేకుండా పోతోంది.. హెచ్ఎండిఏ నుండి 2022 మార్చి 5-7 తేదీలలో రెండు సార్లు "భూమి వినియోగం సమాచారం" పొందిన "వ్యాసా పాఠశాల" నిర్వాహకుడు అప్రమత్తమమై వెంటనే "ప్లాన్-బి" (రెవెన్యూ నాలా కన్వర్శన్‌కి) వర్కౌట్ చేశాడు.. దుండిగల్ తహశీల్దార్‌తో కుమ్మక్కై 'దక్షిణే సమర్పించాడో- లేక దళారులనే వాడాడో' తెలియదు కానీ, "2022 మార్చి 11న" నాలా కన్వర్శన్ పొందాడు.. దీనిని శాఖల సమన్వయ లోపంగా భావించాలా..? "తిలాపాపం-తలాపిడికెడు" అన్న చందంగా అవినీతికి పాల్పడ్డారో ఉన్నతాధికారులే తేల్చాలి..

హెచ్ఎండిఏ- మున్సిపల్ నుండి ఎలాంటి పర్మిషన్‌లు లేని వ్యాసా పాఠశాల నిర్మాణాలు..



- దుండిగల్ మండలంలో హెచ్ఎండిఏ కన్జర్వేషన్ జోన్‌కు విలువలేకుండా పోయింది.
- బౌరంపేట్ సర్వే నెం. 524, 525, ,567 కన్జర్వేషన్ జోన్‌గా హెచ్ఎండిఏ ప్రకటన..
- 2022 మార్చి 7న..! 2025 మార్చి 6 వరకు కన్జర్వేషన్ జోన్‌గా 'హెచ్ఎండిఏ స్పష్టత'..
- 2022 మార్చి 11న దుండిగల్ తహశీల్దార్ వి. భూపాల్ నాలా కన్వర్శన్..
- అదే నెల 2022-3-16న 'లీజ్ అగ్రిమెంట్' రిజిస్ట్రేషన్ ఏ కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్.
- "లీజ్ అగ్రిమెంట్" ప్రామాణికంగా మేడ్చల్ డీఈవో "వ్యాసా పాఠశాలకు" పర్మిషన్..
- రెవెన్యూ నాలా కన్వర్శన్‌లో అవగాహనా రాహిత్యమా..? ముడుపులే కారణమా..?
- ఒక్క రెవెన్యూ నాలా కన్వర్శన్ ఆధారంగా హెచ్ఎండిఏ కన్జర్వేషన్ జోన్ మాయం..
- కన్జర్వేషన్ జోన్‌లో దర్జాగా కార్పోరేట్ పాఠశాల నిర్వహణ ఎలా సాధ్యం సారూ..?
- నిర్మాణాలు నిషేధించిన చోటనే.. బౌరంపేట్ "వ్యాసా స్కూల్" భారీ భవన నిర్మాణాలు..
- హద్దుమీరి సహకరిస్తున్న దుండిగల్ రెవెన్యూ, టౌన్‌ప్లానింగ్, విద్యాధికారి..

బౌరంపేట్ వ్యాసా పాఠశాల ఆవరణలో (కన్జర్వేషన్ జోన్) స్కూల్ బస్సులు..



- చట్టాలను ధిక్కరించి, నిబంధనలకు విరుద్ధంగా రెవెన్యూ 'నాలా' కన్వర్శన్..?
- కళ్లులేని కబోదిలా హెచ్ఎండిఏ, మున్సిపల్, విద్యాశాఖ మౌనం..!
- బౌరంపేట్‌లో అధికారుల 'అనధికారిక సహకారం' బట్టబయలు..

-4లో

## ఓపెన్ నాలా మూసివేతతో.. రోడ్లపై మురుగునీటి వరదలు..

### అధికారుల నిర్లక్ష్యంతో అస్తవ్యస్తంగా తయారైన సూరారం కాలనీ బస్సురోడ్డు..

- గత ఏడాది జీహెచ్ఎంసి నిర్మించిన ఓపెన్ నాలాను అక్రమంగా మూసేసిన స్థానికులు..
- వర్షపు నీరు, డ్రైనేజీ నీరు రోడ్లపైకి వచ్చి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు..
- స్కూల్ పిల్లలపై మురికి నీరు చిమ్మి డ్రెస్‌లు పాడైన ఘటనలు..
- పాదచారులు, మహిళలు, వృద్ధులకు పెరుగుతున్న ప్రమాదాలు..
- నాలా కప్పులు తొలగించి నీటి ప్రవాహం పునరుద్ధరించాలంటూ స్థానికుల డిమాండ్..

- మిగతా 4లో...

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# ఇందిరమ్మ ఇళ్ల బిల్లులకే లంచం..!

- రూ.10 వేలు తీసుకుంటూ ఉన్నపళంగా పట్టుబడిన హౌసింగ్ ఏఈ అరెస్ట్..
- అదిలాబాద్ జిల్లా నార్నూర్‌లో ఏసీబీ వల.. గృహనిర్మాణ శాఖలో అవినీతి బండారం..

ఆదిలాబాద్ జిల్లా, పెన్ పవర్, జనవరి 27: ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద పేదల కోసం మంజూరైన ఇళ్ల బిల్లులు, ఫోటోల అప్‌లోడింగ్‌కే లంచం కోరిన గృహనిర్మాణ శాఖ అధికారి ఏసీబీ వలలో చిక్కాడు. ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల గృహనిర్మాణ శాఖ కార్యాలయంలో (అవుట్‌సోర్సింగ్) పనిచేస్తున్న హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ దుర్గం శ్రీకాంత్ రూ.10,000 లంచం తీసుకుంటుండగా తెలంగాణ అవినీతి నిరోధక శాఖ (ఏసిబి) అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.. ఏసీబీ అధికారులు విడుదల చేసిన సమాచారం ప్రకారం.. నార్నూర్ మండలానికి చెందిన ఓ లబ్ధిదారు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద తన ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేశాడు. అయితే, ఇంటి నిర్మాణానికి సంబంధించిన ఫోటోలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడం, తదనంతరం నిర్మాణ బిల్లులు మంజూరు చేయడం కోసం సంబంధిత హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ దుర్గం శ్రీకాంత్ లంచం డిమాండ్ చేశాడు. తొలుత మొహమాటం చూపినప్పటికీ, చివరికి రూ.10,000 ఇవ్వాలని ఒత్తిడి చేయడంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు.. ఫిర్యాదు అందుకున్న ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో ఉచ్చు బిగించారు. గురువారం నార్నూర్‌లోని గృహనిర్మాణ శాఖ కార్యాలయంలో లంచం మొత్తాన్ని స్వీకరిస్తున్న సమయంలో దుర్గం శ్రీకాంత్‌ను అధికారులు పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి లంచం మొత్తాన్ని స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేశారు.. ఈ ఘటనతో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో లంచాల మాయా జాలం మరోసారి వెలుగులోకి వచ్చింది. పేదల కోసం ఉద్దేశించిన సంక్షేమ పథకాలపై అవినీతి అధికారుల తీరు తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది.. లంచం అడిగితే నేరుగా ఏసీబీకి ఫిర్యాదు చేయమని అవినీతి నిరోధక శాఖ అధికారులు సూచిస్తున్నారు.. ప్రభుత్వ సేవకులు లంచం డిమాండ్ చేసిన సందర్భాల్లో ప్రజలు భయపడకుండా ముందుకు రావాలని ఏసీబీ అధికారులు పిలుపునిచ్చారు. లంచం అడిగినట్లయితే ప్రజలు తక్షణమే: టోల్ ఫ్రీ నెంబర్: 1064 వాట్సాప్: 9440446106, ఫేస్‌బుక్: Telangana ACB ఎక్స్ (ట్విట్టర్): @TelanganaACB వెబ్‌సైట్: acb.telangana.gov.inద్వారా సమాచారం ఇవ్వవచ్చని తెలిపారు.. ఫిర్యాదుదారులు, బాధితుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఏసీబీ స్పష్టం చేసింది..



లంచం తీసుకుంటూ దొరికి పోయిన హౌసింగ్ ఏఈ(ఔట్ సోర్సింగ్) దుర్గం శ్రీకాంత్..

## గుంపు మేస్త్రీకీ ప్రధాన గూఢచారియే సంతోష్ రావు
# ఎక్సైజ్, ఫారెస్ట్ సిబ్బందికి వెపన్స్ ఇవ్వాలి

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

- మిగతా 5లో...

# తిరుమలలో 'ఉత్తమ ఉద్యోగి'గా రాము..!

## టిటిడి ప్రశంసా అవార్డు అందుకోవడం మూడవసారి..



**హైదరాబాద్, పెన్ పవర్, జనవరి 27:** తిరుమల తిరుపతి దేవస్థానముల పరిధిలో గత 12 సంవత్సరాలుగా స్వామివారికి విశిష్టమైన, ఉత్తమ సేవలు అందించినందుకు గాను, హైదరాబాద్ సీతారాంబాగ్‌కు చెందిన పి.బి రాముకు మరో అరుదైన గౌరవం దక్కింది.సోమవారం తిరుమలలో నిర్వహించిన కార్యక్రమంలో టిటిడి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీమాన్ అశోక్ సింఘాల్ చేతుల మీదుగా రాముకు 'ఉత్తమ ఉద్యోగి ప్రశంసా అవార్డు ప్రదానం చేశారు. ఇదే అవార్డును రాము మూడుసార్లు అందుకున్నట్లు తెలిపారు.. రాము, తిరుమలలో పూజ్యులు పెద్దలుగా పేరుగాంచిన శ్రీమాన్ పి.బి అణంగారా చార్యులు స్వామి వారి కుమారుడు కావడం గమనార్హం. సేవా కైంకర్యాల్లో క్రమశిక్షణ, నిబద్ధత, భక్తి భావంతో రాము అందిస్తున్న సేవలను గుర్తించి టిటిడి యాజమాన్యం ఈ గౌరవాన్ని ప్రకటించినట్లు అధికారులు తెలిపారు.. ఈ కార్యక్రమంలో టిటిడి జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీమాన్ వెంకయ్య చౌదరితో పాటు పలువురు టిటిడి అధికారులు పాల్గొన్నారు. రాముకు లభించిన ఈ గౌరవం సేవా విభాగంలో పనిచేసే ఉద్యోగులకు ప్రేరణగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా పలువురు భక్తులు, సహోద్యోగులు రాముకు శుభాకాంక్షలు, శుభాభినందనలు తెలియజేశారు..

# హెచ్ఎండిఏ కన్జర్వేషన్ జోన్‌కు..! తహశీల్దార్ 'నాలా కన్వర్షన్'..!




వ్యాసా పాఠశాల అక్రమ నిర్వహణపై గతేడాది పెన్ పవర్ దినపత్రికలో వచ్చిన వార్తా కథనాలు..











వ్యాసా పాఠశాల ద్వారం..






ఈమధ్యనే మరికొన్ని అక్రమ నిర్మాణాలు చేపడుతున్న దృశ్యాలు..



Government of Telangana
Tahsildar & Jt. Sub Registrar Office, Gandimaisamma Dundigal

NALA Order

Proceedings of the Competent Authority & Tahsildar Gandimaisamma Dundigal Mandal Medchal-Malkajigiri District

Present: V BHUPAL
Proedgs. No. 2200278292
Sub:. NALA Order
Ref:.
Order:
Dated: 11/03/2022

Sri సరుగారి వెంకట్ రెడ్డి రాంరెడ్డి R/o Bowrampet, Gandimaisamma Dundigal, Medchal-Malkajigiri has applied for conversion of agriculture land situated in Sy.No 567 extent 1.1200 of Bowrampet Village, Gandimaisamma Dundigal Mandal, Medchal-Malkajigiri District for the purpose of Non- Agriculture. The request of the applicant is found to be consistent with the provisions of the Act.

Hence, the permission is hereby accorded for conversion of the Agricultural Land into Non-Agricultural purpose on the following terms and conditions:

1. The permission is issued on the request of the applicant and he is solely responsible for the contents made in the application;
2. The proposed land transfer is not in contravention of the following Laws:
   a. The Telangana Land Reforms (Ceiling on Agricultural Holdings) Act, 1973
   b. The Telangana Scheduled Area Land Transfer Regulation, 1959
   c. The Telangana Assigned Lands (Prohibition of Transfers Act), 1977
3. The grant of permission can not be construed that the contents of the application are ratified or confirmed by the authorities under the Act.
4. The permission confirms that the conversion fee has been paid under the Act in respect of above Agricultural lands for the limited purpose of conversion into Non-Agricultural purpose.
5. It does not confer any right, title or ownership to the applicant over the above Agricultural Lands.
6. This permission does not preclude or restrict any authority or authorities or any person or persons or any individual or individuals Or others, collectively of severally; for initiating any action or proceedings under any law for the time being in force.
7. The conversion fee paid will not be returned or adjusted otherwise under any circumstances;;
8. The authorities are not responsible for any incidental or consequential actions or any loss occurred to any body or caused otherwise due to or arising out of such permission granted on any false declaration, claim or deposition made by the applicant.
9. The authorities reserve the right to cancel the permission if it is found that the permission is obtained by fraud, misrepresentation or by mistake of fact.

Tahsildar & Jt. Sub Registrar Office,
Gandimaisamma Dundigal

To
Sri సరుగారి వెంకట్ రెడ్డి
Schedule

| Sl.No. | Village Mandal & District | Sy.No. | Total extent (Sy.No. wise) | Extent for which permission granted. | Remarks |
|---|---|---|---|---|---|
| 1 | Bowrampet , Gandimaisamma Dundigal & Medchal-Malkajigiri | 567 | 1.1200 | 0.2065 | |

2022 మార్చి 11వ తేదీన దుండిగల్ తహశీల్దార్ జారీచేసిన "నాలా కన్వర్షన్"



TG-bPASS
OFFICE OF THE HYDERABAD METROPOLITAN DEVELOPMENT AUTHORITY
LAND USE INFORMATION

Application No: 008539/LU/HMDA/DNDL/0302/2025
Date: 06-03-2025

[redacted]

Sir / Madam,

Sub:- HMDA- Issue of the Land Use Information, Survey No: 524,525,567, Village: Bowrampet, Mandal: Dundigal/Gandimaisamma, District: Medchal-Malkajgiri
Ref:-Your application No.008539/LU/HMDA/DNDL/0302/2025, dated: 01-03-2025.

With reference to your application cited, the details of Land Use Information as per statutory provisions of Metropolitan Development Plan-2031 for Hyderabad Metropolitan Region notified by the Govt. Vide ["Erstwhile Hyderabad Urban Development Authority (HUDA) - G.O.Ms.No.288, MA dt:03.04.2008"] is furnished hereunder:

| Survey No | Land Use |
|---|---|
| 524 | : Conservation Use Zone. |
| 525 | : Conservation Use Zone. |
| 567 | : Conservation Use Zone. |

Your's faithfully
Name : Sri Y Srinivasa Rao
Designation: APO
Date : 06-03-2025
Time: 12:04:29

NOTE:
1. This letter is solely for information purpose only.
2. The Land Use Information is based on the Cadastral/survey number data shown in notified master plans.
3. This information does not bar any public agency or department including the HMDA from acquisition of Lands for Public purpose or from converting the Land Use at any time as per the Law.
4. This information shall not be used as the proof of any title to the Land.
5. This information shall not be used as the sole reason for obtaining exemption from the provisions of U.L.C.Act.1976.
6. This information does not bar to provide any development permission under the APUA (Dev) Act 1975./HMDA Act 2008
7. Land use information does not guarantee that any Lay-Out or Building permission will be granted by competent authority. Any Building/Lay-Out permission will have to examined and granted by competent authority based on Building/Lay-Out/Land use Rules and conditions.
8. The Water bodies shall also be read as per revenue records.

NOTE: This is computer generated letter, doesn't require any manual signatures

Application No: 008539/LU/HMDA/DNDL/0302/2025 Page 1 of

సంబంధిత భూమి 2025 మార్చి 6వ తేదిన కూడా కన్జర్వేషన్ జోన్‌లోనే ఉన్నట్టు హెచ్ఎండిఏ జారీచేసిన వివరాలు..

## తహశీల్దార్ ఏం ఘనకార్యం చేశారు..?

దుండిగల్ గండిమైసమ్మ మండలం (2022 నాటి) తహశీల్దార్, హెచ్ఎండిఏ కన్జర్వేషన్ జోన్ నిబంధనలకే తిలోదకాలు పలికాడు.. దుండిగల్ తహశీల్దార్ నుండి "11-03-2022"న జారీ చేసిన నాలా ఆర్డర్ ప్రకారం.. బౌరంపేట్ సర్వే నెం.567లో మొత్తం విస్తీర్ణం 1.12 ఎకరాల్లో 0.2065 ఎకరాలకు "నాన్- అగ్రికల్చర్ ల్యాండ్ కన్వర్శన్ మంజూరు చేయడం వివాదాస్పదంగా మారింది.. విద్యాశాఖ పర్మిషన్‌పై "పెన్ పవర్" ప్రతినిధి ప్రశ్నించగా, ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది..! కన్జర్వేషన్ జోన్‌లో ఉన్న భూమికి, నాలా కన్వర్శన్ ఎలా ఇస్తారు..?
హెచ్ఎండిఏ మాస్టర్ ప్లాన్‌కు వ్యతిరేకంగా రెవెన్యూ అధికారి అనుమతి చెల్లుబాటు అవుతుందా..? కన్జర్వేషన్ జోన్‌లో భూమి వినియోగ మార్పులు చేయాలంటే హెచ్ఎండిఏ అనుమతి తప్పనిసరి, అని తెలిసిన దుండిగల్ తహశీల్దార్, నాలా కన్వర్శన్ "హెచ్ఎండిఏ అనుమతిని మీరి వ్యవహరించడంలో ఏ మేరకు దక్షిణ పుచ్చుకొని ఉంటారని సర్వత్రా విమర్శలు వస్తున్నాయి.. దుండిగల్ తహశీల్దార్ చేసినఈ ఒక్క పొరపాటు కన్జర్వేషన్ జోన్‌లో "వ్యాసా పాఠశాల" నిర్వహణకు దారులు వెలిశాయి.

## హెచ్ఎండిఏ "భూ వినియోగ సమాచారం" ఏం చెబుతోంది..?

బౌరంపేట్ "వ్యాసా పాఠశాల" నిర్వాహకులు వక్రమార్గంలో పొందిని, "రెవెన్యూ నాలా కన్వర్శన్"- మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అనుమతులు.. హెచ్ఎండిఏ నిబంధనలకు విరుద్ధంగా మంజూరు అయినట్టు "ల్యాండ్ యూజ్ ఇన్ఫర్‌మేషన్" జారీతో తేటతెల్లం చేస్తోంది.. మండలానికి చెందిన ఓ వ్యక్తి సంబంధిత సర్వే నెంబర్‌లపై హెచ్ఎండిఏకు దరఖాస్తు చేశాడు.. టిజి-బిపాస్ ద్వారా 06-03-2025న జారీ అయిన హెచ్ఎండిఏ ల్యాండ్ యూజ్ ఇన్ఫర్మేషన్ ప్రకారం.. బౌరంపేట్ సర్వే నెం.524, 525, 567 లను, జీ.వో.ఎం.ఎస్ నెం.288, 2008 ఏప్రిల్ 3 తేదీ (హుడా మాస్టర్ ప్లాన్) ఆధారంగా 2031 వరకు కన్జర్వేషన్ జోన్‌గా ప్రకటించారు..
ఈ భూముల్లో ఎటువంటి లేఅవుట్‌లు, నిర్మాణాలు, వాణిజ్య వినియోగాలకు అనుమతిలేదని అందులో స్పష్టంగా పేర్కొన్నారు..

## అధికారులే అక్రమార్కులా..?

హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండిఏ) మాస్టర్ ప్లాన్2031 ప్రకారం కన్జర్వేషన్ యూజ్ జోన్‌గా స్పష్టంగా ప్రకటించిన భూమికి, దుండిగల్ గండిమైసమ్మ తహశీల్దార్ కార్యాలయం నాలా కన్వర్శన్ (Non`Agricultural Land Conversion) కింద మంజూరు చేయడం ఇప్పుడు తీవ్ర చర్చకు దారి తీస్తోంది.. కేవలం ఆ నాలా కన్వర్శన్ ఆధారంగానే సబ్‌రిజిస్ట్రార్ లీజ్ రిజిస్ట్రేషన్..! వెంటనే మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారి ప్రైవేటు పాఠశాలకు అనుమతులు ఇచ్చామని చెప్పడం గమనార్హం.. చట్టాలను పక్కనపెట్టి నిబంధనలకు తిలోదకాలు పలికారు.. అసలు ఈ వ్యవహారంలో అధికారులే అక్రమార్కులా..? అన్న ఆరోపణలు వెల్లువెత్తాయి..

- 3 పేజి తరువాయి
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దుండిగల్ మండలం బౌరంపేట్‌లో 2031 వరకు హెచ్ఎండిఏ మాస్టర్ ప్లాన్‌లో "కన్జర్వేషన్ జోన్"గా ఉన్న భూమికే తహశీల్దార్ నాలా కన్వర్శన్ చేయడం తీవ్ర విమర్శలకు దారితీస్తుంది..! ఆ రెవెన్యూ నాలా ఆధారంగా కుత్బుల్లాపూర్ సబ్‌రిజిస్ట్రార్ లీజ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగిసింది.. అదే డాక్యుమెంట్‌తో మేడ్చల్ జిల్లా విద్యాశాఖ స్కూల్ పర్మిషన్ మంజూరు చేయడం..!ప్రస్తుత దుండిగల్ సర్కిల్ నుండి పాఠశాల భవన నిర్మాణాలకు ఎలాంటి అనుమతులు లేకుండానే విద్యాశాఖ పర్మిషన్‌పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.. బౌరంపేట్‌లో పలుకుబడి ఉన్న కార్పొరేట్ పాఠశాలకు నాలుగు శాఖల అధికారులు చట్టాలకు తూట్లు పడేలా వ్యవహరించారని స్పష్టంగా కనిపిస్తుంది.. ఓవైపు హెచ్ఎండిఏ కన్జర్వేషన్ జోన్‌లో నిర్మాణాలే నిషేధమంటుంటే..! దుండిగల్ మండల తహశీల్దార్ ఏకంగా నాలా కన్వర్శన్ చేసి, "లీజ్ రిజిస్ట్రేషన్‌కి- స్కూల్ పర్మిషన్‌కు" కారణమయ్యారు.. భూమి వినియోగం నిర్ణయించే హక్కు హెచ్ఎండిఏది అయితే..! కన్జర్వేషన్ జోన్‌కు తహశీల్దార్ నాలా ఎలా ఇచ్చారు..? లీజ్ రిజిస్ట్రేషన్ ఎలా అయ్యింది.? స్కూల్ అనుమతులకు లీజ్ రిజిస్ట్రేషన్ ఆధారం సరిపోతుందా..? భవన నిర్మాణాలకు పర్మిషన్‌లు ఏవి..?"వ్యాసా పాఠశాల"ను గుడిసెలో నిర్వహించమని మేడ్చల్ జిల్లా విద్యాధికారి ఉద్దేశమా..? అనే ఇలాంటి పలు ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి..

---

రోడ్డుపై మురుగునీటి ప్రవాహం..



# ఓపెన్ నాలా మూసివేతతో... రోడ్లపై మురుగునీటి వరదలు

### అధికారుల నిర్లక్ష్యంతో అస్తవ్యస్తంగా తయారైన సూరారం కాలనీ బస్సురోడ్డు..

**ఓపెన్ నాలా మూసివేతతో రోడ్లపై మురుగునీరు వరద ప్రవహించి, వాహనదారులకు, పాదచారులకు ఇబ్బందిగా మారిందని.. మరోవైపు నిత్యం స్కూలు పిల్లలతో రద్దీగా ఉండే ఈ ప్రాంతం, విద్యార్థులు నడిచిపోయే క్రమంలో డ్రెస్‌లు పాడవుతున్నాయని సామాజిక వేత్త, పర్యావరణ ప్రేమికుడు కోలా రవిందర్ ముదిరాజ్ ఓ ప్రకటనలో తెలియజేశారు..
గత ఏడాది జీహెచ్ఎంసీ నిర్మించిన ఓపెన్ నాలాను స్థానికంగా కొందరు ఇంటి యజమానులు అక్రమంగా మూసివేయడంతో, వర్షపు నీరుడ్రైనేజీ నీరు రోడ్లపైకి వచ్చి వరదలా పారుతోందని ఆరోపించారు.. పాదచారులు, వాహనదారులతో పాటు స్కూల్ పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనో స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..**
**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, జనవరి 27:**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గత ఏడాది నిర్మించిన ఈ ఓపెన్ నాలా ద్వారా వర్షపు నీరు, డ్రైనేజీ నీరు డ్రైనేజీకి సజావుగా వెళ్లేది. అయితే ఇటీవల స్థానికంగా ఉన్న కొన్ని ఇళ్ల యజమానులు ఆ ఓపెన్ నాలాపై అనధికారికంగా పైకప్పులు వేసి పూర్తిగా మూసివేయడంతో పరిస్థితి ఇలా తయారైందని రవిందర్ ముదిరాజ్ ఆరోపించారు.. నాలా మూసివేయడంతో వర్షం పడిన ప్రతిసారి నీరు రోడ్లపైకి పొంగి ప్రవహిస్తూ చిన్నపాటి వరదలను తలపిస్తోంది. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో స్కూల్‌కు వెళ్లే పిల్లలు ఈ నీటిలో నడవలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాహనాలు వెళ్లే సమయంలో చిమ్ముతున్న మురికి నీరు పిల్లల డ్రెస్‌లపై పడటంతో, పాఠశాల యూనిఫార్మ్‌లు పాడైన సంఘటనలు కూడా చోటుచేసుకున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఈ పరిస్థితి వల్ల మహిళలు, వృద్ధులు, పాదచారులు ప్రమాదకర పరిస్థితులను ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. మరుగు నీటి వరదలతో ప్రజారోగ్యానికి కూడా ముప్పు ఏర్పడుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా జీహెచ్ఎంసీ అధికారులు స్పందించి, తామే నిర్మించిన ఓపెన్ నాలాపై అక్రమంగా వేసిన కప్పులను వెంటనే తొలగించి, వర్షపు నీరుడ్రైనేజీ నీరు తిరిగి నాలా ద్వారానే వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.. ఈ విషయమై సామాజిక, పర్యావరణ ప్రేమికుడు కోలా రవీందర్ ముదిరాజ్తో పాటు స్థానిక ప్రజలు జీహెచ్ఎంసీని తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరుతున్నారు. సమస్యను నిర్లక్ష్యం చేస్తే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరిస్తున్నారు

- గత ఏడాది జీహెచ్ఎంసి నిర్మించిన ఓపెన్ నాలాను అక్రమంగా మూసేసిన స్థానికులు..
- వర్షపు నీరు, డ్రైనేజీ నీరు రోడ్లపైకి వచ్చి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు..
- స్కూల్ పిల్లలపై మురికి నీరు చిమ్మి డ్రెస్‌లు పాడైన ఘటనలు..
- పాదచారులు, మహిళలు, వృద్ధులకు పెరుగుతున్న ప్రమాదాలు..
- నాలా కప్పులు తొలగించి నీటి ప్రవాహం పునరుద్ధరించాలంటూ స్థానికుల డిమాండ్..



సూరారం కాలనీలో రోడ్లపై పారుతున్న మురుగునీటిని పరిశీలిస్తున్న రవిందర్ ముదిరాజ్..

# ఒక తల్లి చెప్పే మాటే కుటుంబ ప్రాణాలకు కవచం

**వనపర్తి: పెన్ పవర్:** అలైవ్అరైవ్' కార్యక్రమంలో భాగంగా 10వ రోజు అవగాహన కార్యక్రమంస్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు రోడ్డు భద్రతపై అవగాహన65 హెల్మెట్లు పంపిణీ చేసిన అయ్యప్ప రెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ పాత్రికేయులు, పోలీసులకు, మహిళలకు హెల్మెట్లు పంపిణీరోడ్డు ప్రమాదాల నివారణలో మహిళల భాగస్వామ్యం అత్యంత కీలకమని వనపర్తి జిల్లా సునిత రెడ్డి,, అన్నారు.పెద్దమందడి జనవరి -27 రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న “అలైవ్ అరైవ్” కార్యక్రమంలో భాగంగా 10వ రోజు మంగళవారం ఉదయం పెద్దమందడి మండల కేంద్రంలోని రైతువేదికలో, అయ్యప్ప రెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మహిళలు, పాత్రికేయులు, పోలీసులకు హెల్మెట్ ప్రాముఖ్యత మరియు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు.

అనంతరం అయ్యప్ప రెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ వారి సహకారంతో 65 హెల్మెట్లను పాత్రికేయులు, పోలీస్ సిబ్బంది, మహిళలకు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. కుటుంబంలో పిల్లలు, భర్తలు, అన్నదమ్ములు సురక్షితంగా ఇంటికి చేరాలంటే మహిళలు వారికి హెల్మెట్ వినియోగంపై నిరంతరం గుర్తుచేయాలన్నారు.హెల్మెట్ ధరించడం చట్టబద్ధమైన నిబంధన మాత్రమే కాకుండా, కుటుంబ ఆనందాన్ని కాపాడే భద్రతా కవచమని మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా గ్రామస్థాయిలో రోడ్డు భద్రత సందేశాన్ని విస్తరించాలని, తమ కుటుంబాలతో పాటు సమాజాన్ని కూడా ప్రమాదాల నుంచి రక్షించాలన్నారు.

అమ్మ మాటలోనే భద్రత ఉంది భార్య సూచనలోనే భర్త జీవితం ఉంది పిల్లల చిరునవ్వుల కోసం హెల్మెట్ తప్పనిసరని హెల్మెట్ ధరించమని అడగడం హెల్మెంట్ ధరించకుండా వెళ్లనివ్వడం ప్రమాదమని. రెండు చక్రాల వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, అది చట్టపరమైన నిబంధన మాత్రమే కాకుండా కుటుంబ ప్రాణాలను కాపాడే భద్రతా కవచమని అన్నారు.మహిళలు తమ భర్తలు, పిల్లలు హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపకుండా కచ్చితంగా గుర్తుచేయాలని, అదే నిజమైన కుటుంబ బాధ్యతని భర్త బయటకు వెళ్లేటప్పుడు హెల్మెట్ ఉందా అని అడగడం భార్య ప్రేమడపిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించడం తల్లి బాధ్యతని హెల్మెట్ ధరించమని చెప్పడం ఒక మాట కాదు కుటుంబాన్ని ప్రమాదాల నుంచి కాపాడే భద్రతని ఎస్పీ అన్నారు.




02

ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## విషాద వదనాలతో అంతిమ వీడ్కోలు

**కల్వకుర్తి, జనవరి 27పెన్ పవర్:** నీటి కుంటలో పడి మృతి చెందిన చిన్నారులకు కుటుంబ సభ్యులు, బంధువులు సోమవారం కన్నీటితోవీడ్కోలు పలికారు. ఊర్కొండ మండలం ముచ్చర్లపల్లిలో ఆదివారం పొలంలో సరదాగా ఈతకొడుతూ నీట మునిగి మృతి చెందిన స్నేహ, సిరి, శ్రీమాన్షులకు పోస్ట్‌మార్టం అనంతరం మృతదేహాలను స్వగ్రామానికి తీసుకువచ్చి కడసారిగా చూస్తూ కన్నీటితో వీడ్కోలు పలికారు. ఈ సంఘటన ఇరువురి కుటుంబాలు, గ్రామంలో విషాదాన్ని నింపింది.

## తాటిచెట్టుపై నుండి పడి గీత కార్మికుడు మృతి

**భువనగిరి, జనవరి 27పెన్ పవర్:** సుద్దాలలో మంగళవారం ఉదయం జరిగిన ఘోర ప్రమాదంలో గీత కార్మికుడు యమగాని బక్కయ్య మృతి చెందారు. కల్లు గీయడానికి తాటిచెట్టు ఎక్కిన బక్కయ్య ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడి తీవ్ర గాయాలపాలయ్యారు. 108 వాహనంలో జనగామ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే ఆయన తుదిశ్వాస విడిచారు. బక్కయ్య మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు.

## జిల్లా ఇంచార్జి మంత్రిని కలిసిన డిసిసి అధ్యక్షులు గుడిపాటి

**తుంగతుర్తి, జనవరి 27 పెన్ పవర్:** హైదరాబాదులోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను సూర్యాపేట డిసిసి అధ్యక్షులు గుడిపాటి నరసయ్య, ఎమ్మెల్యే విప్ యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీర్ల ఐలయ్య, సూర్యాపేట తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలోని రాజకీయ పరిస్థితులపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తో వారు చర్చించారు.

## ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ లో చేరికలు



**ఆలేరు, జనవరి 27 పెన్ పవర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరుకు చెందిన కుంచం ఆంజనేయులుతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు మంగళవారం యాదగిరిగుట్టలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి దిశగా సాగుతున్న పాలనపై విశ్వాసంతోనే తాము పార్టీలో చేరినట్లు తెలిపారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికలలో మొదటి వార్డు కాంగ్రెస్ అభ్యర్థి చింతలఫణి సునీత శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుటకు అంకితభావంతో కృషి చేస్తామని హా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ద్వారపు శంకర్, దోనకొండ కృష్ణ, ఎం. డి. పాషా, పూల సిద్దు, బొట్ల రాజేష్, కుంచెం అజయ్, యాదగిరి, పాకాల రాకేష్, చింటూ, శివ, మధు, భాను, కొంగ రాకేష్, బొడ్డు తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ప్రతిభావంతులకి ఎలక్ట్రికల్ వాహనాల పంపిణీ

**మిర్యాలగూడ, జనవరి 27 పెన్ పవర్:** తెలంగాణ దివ్యాంగుల సహకార సంఘం ఆధ్వర్యంలో మిర్యాలగూడ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఎలక్ట్రికల్ వాహనాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ పాల్గొని వాహనాలు, హెల్మె?ట్‌లను వారికి అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా పాలనలో అన్నివర్గాల వారికి సంక్షేమపథకాలను రాష్ట్రప్రభుత్వం అందిస్తుందన్నారు. నియోజకవర్గంలో ఉన్న ప్రత్యేక ప్రతిభావంతులకి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హా ఇచ్చారు.

## బంగారు గొలుసుపై కన్నేసి.. వృద్ధురాలి దారుణ హత్య

**నల్లగొండ, జనవరి 27 పెన్ పవర్:**తమ అప్పులు తీర్చుకునేందుకు వృద్ధురాలి మెడలోని బంగారు గొలుసుపై కన్నేసి.. దానిని సొంతం చేసుకునే క్రమంలో ఆమెను దారుణంగా హత్యచేసిన ఘటన నల్గొండ జిల్లాలో సోమవారం వెలుగు చూసింది. హాలియా సీఐ సతీష్‌రెడ్డి, ఎస్సై సాయిప్రశాంత్ కథనం మేరకు... హాలియా పట్టణంలోని రెడ్డికాలనీకి చెందిన సుంకిరెడ్డి అనసూయమ్మ(67) వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ ఒంటరిగా జీవనం సాగిస్తోంది. ఈనెల 24న రోజువారీ కూలీపనికి వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. ఈ విషయమై ఆమె బంధువులు స్థానిక పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. దేవరకొండ రోడ్డువద్ద తోటి కూలీల కోసం నిలబడే స్థలంలో సీసీ కెమెరాలను పరీక్షించారు. దీని ఆధారంగా అదే ప్రాంతంలో ఉన్న ధనలక్ష్మి ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లోకి వెళ్లి తిరిగి రాలేదని నిర్ధారించుకున్నారు. నిర్వాహకులు చినపాక రాములు, ధనలక్ష్మి, గౌరీలను తమదైన శైలిలో విచారించగా అసలు విషయం వెలుగుచూసింది.

# కవితను కంట్రోల్ చేయడం ఎలా

**అదిలాబాద్, జనవరి 27, పెన్ పవర్:**

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బీఆర్ఎస్ కు పంటి కింద రాయిలా మారారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ చేసే విమర్శలకు కవిత కౌంటర్ ఇస్తున్నట్లు కనపడుతుంది. ముందుగా బీఆర్ఎస్ లో జరిగిన అవినీతిని బయటపెడుతూ కారు పార్టీని ఇరుకునపెట్టేలా ప్రయత్నిస్తున్నారు. ఏ విషయంలోనైనా సరే కవిత తన తండ్రి స్థాపించిన బీఆర్ఎస్ పార్టీ అని ఏ మాత్రం మొహమాటానికి పోవడం లేదు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అనేక అవినీతి పనులు జరిగాయని సాక్షాత్తూ కవిత చేస్తున్న ఆరోపణలకు బీఆర్ఎస్ నుంచి సరైన సమాధానమే రావడం లేదు. కవితను ఎంతగా పట్టించుకోకుండా వదిలేయాలని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నప్పటికీ ఆమె చేసే ఆరోపణలు మాత్రం పార్టీని డ్యామేజీ చేస్తున్నాయని చెప్పక తప్పదు.తాజాగా సింగరేణి కాంట్రాక్టులపై కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు కూడా బీఆర్ఎస్ ను ఇరుకునపెట్టాయి. మేఘా అనే తిమింగలాన్ని రక్షించేందుకు బీఆర్ఎస్ చిన్న చేప చుట్టూ టెండర్ల వ్యవహారాన్ని తిప్పుతోందనితెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. కార్మికులకు కష్టం వస్తే కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు పట్టించుకోవటం లేదని, పెద్ద కాంట్రాక్టర్ ను కాపాడేందుకు గుంటనక్క ప్రయత్నం చేస్తోందన్నారు. సింగరేణి విషయంలో బీఆర్ఎస్ తప్పులే చేయనట్లు మాట్లాడటం విచిత్రంగా ఉందని కల్వకుంట్ల కవిత అన్నారు. . గతబీఆర్ఎస్ ప్రభుత్వం లోనే సృజన్ రెడ్డికి సింగరేణి కాంట్రాక్ట్ లు ఇచ్చారని, అప్పుడు రేవంత్ రెడ్డి బావమరది అని గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు. దీంతో బీఆర్ఎస్ చేసిన విమర్శలకు విలువ లేకుండా పోతుంది.కవిత లక్ష్యం హరీశ్ రావు, సంతోష్ రావులు కావచ్చు. తన తండ్రి కేసీఆర్ కు రాసిన బహిరంగ లేఖ బయటకు రావడానికి వారే కారణమని భావించడంతో పాటు తనను పార్టీ నుంచి సస్పెండ్ చేయడంలో వీరి ప్రమేయం ఉందనిగట్టిగా నమ్ముతున్న కవిత వారిని వదిలిపెట్టేలా కనిపించడం లేదు. కవిత విమర్శలు ఏ మాత్రం ప్రభావం చూపవని అనుకోవడం తప్పే అవుతుంది. కేసీఆర్ కుమార్తెగా ఆమె బీఆర్ఎస్ చేసే ఆరోపణలపై చాలా ప్రభావంఉంటుందని నేతలు ఇప్పటికే భయపడిపోతున్నారు. కవితను కంట్రోల్ చేయడానికి కేసీఆర్ ఇప్పటి వరకూ ప్రయత్నం చేయకపోవడంతో ఇక రానున్న మున్సిపల్ ఎన్నికల్లో సయితం బీఆర్ఎస్ కు నష్టంచేకూరుతుందన్న ఆందోళన వ్యక్తమవుతుంది.



# అంత పెద్ద శిక్షా.. ఆవేదనలో ఖమ్మం టీచర్

**ఖమ్మం, జనవరి 27, పెన్ పవర్:** :ఖమ్మం జిల్లా మామిళ్ళగూడెం ప్రభుత్వ పాఠశాల ఇంగ్లీష్ టీచర్ గౌతమి ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ వ్యవహారం వివాదాస్పదమైంది. పాఠశాల పనివేళల్లో పాఠాలు చెప్పకుండా.. ప్రైవేటు సంస్థల బ్రాండ్లను ప్రమోట్ చేస్తూ వీడియోలు తీసినందుకు అధికారులు ఆమెను సస్పెండ్ చేశారు. ఈ చర్యపై గౌతమి తీవ్ర భావోద్వేగానికి లోనవుతూ మరో వీడియో విడుదల చేశారు. 'నేనేమీ గంజాయి అమ్మలేదు, ఎవరినీ చంపలేదు.. తెలియక చేసిన తప్పుకు ఇంతలా ట్రోలింగ్ చేస్తారా?“ అంటూ కన్నీరుమున్నీరయ్యారు. ఆత్మహత్య చేసుకోవాలన్నంత బాధగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే వారిపై కఠినంగా ఉంటామని అధికారులు హెచ్చరించగా.. బాధ్యతాయుతమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉండి సోషల్ మీడియా మోజులో పడటం సరికాదని నెటిజన్లుఅభిప్రాయపడుతున్నారు. విద్యాబుద్ధులు నేర్పాల్సిన పాఠశాల గదిని సోషల్ మీడియా వేదికగా మార్చుకున్నారనే ఆరోపణలతో సస్పెన్షన్‌కు గురైన ఉపాధ్యాయురాలు గౌతమి వ్యవహారం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

ఖమ్మం జిల్లా మామిళ్ళగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న ఆమె.. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించారనే కారణంతో విద్యాశాఖ అధికారుల నుంచి కఠిన చర్యలు ఎదుర్కొన్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్నవారు ఎలాంటి ప్రైవేటు వ్యాపార ప్రకటనల్లో నటించకూడదు. కానీ.. గౌతమి తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా పలు ప్రైవేటు విద్యాసంస్థలు, వ్యాపార సంస్థల బ్రాండ్లను ప్రమోట్ చేస్తూ రీల్స్ చేశారనే ఫిర్యాదులు అందాయి. ముఖ్యంగా పాఠశాల పని వేళల్లో విద్యార్థులకు పాఠాలు చెప్పకుండా సోషల్ మీడియా పనుల్లో నిమగ్నమవ్వడంపై ఉన్నతాధికారులు గతంలోనే ఆమెను హెచ్చరించారు. అయినప్పటికీ ఆమె తీరులో మార్పు రాకపోవడంతో.. విధి నిర్వహణలో క్రమశిక్షణారాహిత్యం కింద ఆమెను సస్పెండ్ చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.సస్పెన్షన్ వార్త బయటకు వచ్చిన తర్వాత సోషల్ మీడియాలో తనపై జరుగుతున్న విపరీతమైన ట్రోలింగ్‌పై గౌతమి తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. తాజాగా ఆమె మరో వీడియో విడుదల చేస్తూ తన గోడు వెళ్లబోసుకున్నారు. 'నేనేమైనా గంజాయి విక్రయించానా..? లేక ఎవరినైనా హత్య చేశానా..? కేవలం తెలియక చేసిన

చిన్న తప్పుకే నన్ను ఇంతలా అవమానిస్తారా..? అంటూ ఆమె కన్నీటి పర్యంతమయ్యారు.తనపై వస్తున్న విమర్శలను తట్టుకోలేకపోతున్నానని.. ఆత్మహత్య చేసుకోవాలన్న ఆలోచనలు వస్తున్నాయని

ఆవేదన వ్యక్తం చేశారు. జరిగిన తప్పును క్షమించి తనకు మరో అవకాశం ఇవ్వాలని ఆమె అధికారులను వేడుకున్నారు. ఈ ఘటనపై నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. ప్రభుత్వ జీతం తీసుకుంటూ విధులను గాలికి వదిలేయడం తప్పని కొందరు అంటుంటే.. ఆమె ఆవేదనను గమనించి మానవతా దృక్పథంతో క్షమించాలని మరికొందరు కోరుతున్నారు. ఏదేమైనా.. విద్యావ్యవస్థలో బాధ్యతాయుతమైన పదవిలో ఉన్నవారు సామాజిక మాధ్యమాల వినియోగంలో ఎంత జాగ్రత్తగా ఉండాలో ఈ ఘటన ఒక పాఠంగా నిలిచింది.

# గుంపు మేస్త్రీకీ ప్రధాన గూఢచారియే సంతోష్ రావు

# ఎక్సైజ్, ఫారెస్ట్ సిబ్బందికి వెపన్స్ ఇవ్వాలి



**హైదరాబాద్: పెన్ పవర్:** నిజామాబాద్ లో గంజాయి ముఠా దాడిలో తీవ్రంగా గాయపడిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యను, ఆమె కుటుంబ సభ్యులను హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పరామర్శించారు. సౌమ్య కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

కవిత మాట్లాడుతూ గుంపు మేస్త్రీకీ ప్రధాన గూఢచారియే సంతోష్ రావు. కేసీఆర్ తినే ఇడ్లి సమాచారాన్ని కూడా రేవంత్ రెడ్డికి చేరవేసే వ్యక్తే ఆయన. తన గూఢచారికి శిక్షపడకుండా రేవంత్ రెడ్డి కాపాడుకునే పరిస్థితి ఉందని అన్నారు. కేసీఆర్ కు ఉద్యమకారులను, అమరవీరుల కుటుంబాలను దూరం చేసిన దుర్మార్గుడు. పోలీసులు నిజాయితీగా పనిచేస్తే సంతోష్ రావు కు కచ్చితంగా శిక్ష పడుతుంది. నేను చెప్పిన దయ్యాల్లో మొదటి దెయ్యం సంతోష్ రావే. ఆయనకు హరీష్ రావు, కేటీఆర్ లు ఎందుకు వత్తాసు పలుకుతున్నారో అర్థం కావటం లేదు. గంజాయి, డ్రగ్స్ ముఠాలకు తగిన గుణపాఠం చెప్పాలి. సౌమ్య కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇస్తున్నా. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఉద్యమకారులకు, అమరవీరుల కుటుంబాలకు దూరం కావటానికి కారణం సంతోష్ రావు. గద్దర్ లాంటి నాయకులు గంటలు గంటలు గేట్ బయట వేచి చూడటం, ఈటల లాంటి వారు బయటకు రావటానికి కూడా ఈ సంతోష్ రావే కారణమని ఆరోపించారు.

సంతోష్ రావు ను సిట్ పిలవటం మంచిదే. కానీ ఆయనకు శిక్ష పడటం అనుమానమే. రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా పోలీసులు తమ పని తాము చేయాలని నేను విజ్ఞప్తి చేస్తున్నా. ఒక్కోసారి మన నీడ కూడా మన కళ్లను కప్పే పరిస్థితి వస్తుంది. ఉద్యమకారులను కేసీఆర్ కి దూరం చేసిన పాపం కచ్చితంగా ఈ దుర్మార్గుడికి తగులుతుందని అన్నారు.

నిజామాబాద్ కు చెందిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య పరిస్థితి కొంచెం క్రిటికల్ గా ఉన్నప్పటికీ కాస్త ఇంప్రూమెంట్ ఉంది. ఒక ఎక్సైజ్ కానిస్టేబుల్ ను చంపే ధైర్యం గంజాయి బ్యాచ్ చేసిందంటే ప్రభుత్వం అంటే వారికి ఏ మాత్రం భయం లేదని స్పష్టమవుతోంది. డ్రగ్స్, గంజాయి ఫ్రీ చేస్తామని ఈ ప్రభుత్వం హామీ ఇచ్చింది. కానీ దురదుష్టమేమిటంటే గ్రామాల్లో కూడా ఫ్రీ గా గంజాయి, డ్రగ్స్ దొరికే పరిస్థితి వచ్చింది. స్కూల్ లోకి కూడా గంజాయి, డ్రగ్స్ తీసుకొచ్చి పిల్లలను పాడు చేస్తున్నారు. దీని కారణంగా మా ఆడవాళ్లే బాధితులుగా మారే పరిస్థితి ఉంటుంది. గృహహింస ఘటనలు జరగటానికి డ్రగ్స్, గంజాయి కారణమవుతోంది. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం మత్తు వదిలి డ్రగ్స్, గంజాయి మాఫియా పై వారి ప్రతాపం చూపాలి. అదే విధంగా ఎక్సైజ్, ఫారెస్ట్ సిబ్బందికి వెపన్స్ ఇవ్వాలి. వాళ్లకు ట్రైనింగ్ లో గన్ ఫైరింగ్ ఉంటుంది. కానీ వెపన్స్ ఇవ్వటం లేదని అన్నారు.

# జీవన్ రెడ్డిని లైట్ తీసుకుంటున్న కాంగ్రెస్

**కరీంనగర్ జనవరి 27, పెన్ పవర్:** తెలంగాణ కాంగ్రెస్ లో కొత్త, పాత నేతల మధ్య వార్ ఊపందుకున్నట్లు కనిపిస్తుంది. అయితే మిగిలిన చోట్ల కొంత నేతలు కామ్ గా ఉన్నప్పటికీ సీనియర్ నేత జీవన్ రెడ్డి మాత్రం కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి పెత్తనం చేసే వారిని ఉపేక్షించడానికి ఇష్టపడటం లేదు. ముఖ్యంగా జగిత్యాల ఎమ్మెల్యేగా గత ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలిచిన సంజీవ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఆయన అప్పటి నుంచి తన అసంతృప్తిని వెళ్లగక్కుతూనేఉన్నారు. అయినా రాష్ట్ర నాయకత్వం కానీ, కేంద్ర నాయకత్వం కానీ పట్టించుకోవడం లేదు. దీంతో ఇక సమయం వచ్చినప్పుడల్లా జీవన్ రెడ్డి తన అసహనాన్ని బహిరంగంగానే వెళ్లగక్కుతున్నారు. తాను రాజీ పడేది లేదని జీవన్ రెడ్డి కాంగ్రెస్ నేతలకు హెచ్చరికలు పంపుతున్నారు.కాంగ్రెస్ పార్టీలో అత్యంత అనుభవజ్ఞుడైన నాయకుడు జీవన్ రెడ్డి ప్రస్తుతం పార్టీ అధిష్టానం తీరుపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. గాంధీ భవన్ వేదికగాఆయన చేస్తున్న వ్యాఖ్యలు కాంగ్రెస్ నాయకత్వ అహంపై దెబ్బకొడుతున్నాయి. ఒకప్పుడు రేవంత్ రెడ్డికి గట్టి మద్దతుదారుగా నిలిచిన జీవన్ రెడ్డి, నేడు అదే నాయకత్వం తనను విస్మరించడంపై భగ్గుమంటున్నారు. పార్టీ కోసం దశాబ్దాలుగా పనిచేసిన తన వంటి సీనియర్లను గౌరవించడంలో రాష్ట్ర నాయకత్వం విఫలమైందనే భావన ఆయన మాటల్లో స్పష్టంగా కనిపిస్తోంది. ఇది కేవలం ఒక వ్యక్తి అసంతృప్తి మాత్రమే కాదు, పార్టీఅంతర్గత క్రమశిక్షణకు జరుగుతున్న పెద్ద డ్యామేజ్.జీవన్ రెడ్డి ఆగ్రహానికి ప్రధాన కారణం ఆయన సొంత నియోజకవర్గంలో చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలు. జగిత్యాలలో ఆయన ఎవరిపైన దశాబ్దాలుగా పోరాటంచేశారో, అటువంటి నేతలను ఆయనకు కనీసం సమాచారం ఇవ్వకుండా పార్టీలో చేర్చుకోవడం జీవన్ రెడ్డి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసింది. ఫిరాయింపులను ప్రోత్సహించడమే కాకుండా, నియోజకవర్గంలో పాత శత్రువులకేపెత్తనం అప్పగించడం ఆయన రాజకీయ ఉనికిని ప్రశ్నార్థకం చేసింది. తన రాజకీయ ఆసక్తులను కాపాడాల్సిన బాధ్యత ఉన్న రాష్ట్ర నాయకత్వం, ఆయనను పక్కన పెట్టేయడం సీనియర్ నేతకు మింగుడుపడటంలేదు.త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల బాధ్యతలను కూడా తనకు ఇబ్బందికరంగా ఉన్న నేతలకే అప్పగించడం జీవన్ రెడ్డికి అగ్నికి ఆజ్యం పోసినట్లయింది. పార్టీలో తనను ఒంటరిని చేస్తున్నారనే ఉద్దేశంతో,ఆయన ఇప్పుడు పార్టీకి ఎంత నష్టం చేయాలో అంతా బహిరంగంగానే చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో కేడర్ అయోమయంలో పడటం, సీనియర్ నేతలే రోడ్డెక్కడం ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చుతోంది.జీవన్ రెడ్డి వంటి కీలకనేతను బుజ్జగించడంలో, తగిన ప్రాధాన్యత ఇవ్వడంలో కాంగ్రెస్ విఫలమవుతోంది. సీనియర్ల అనుభవాన్ని ఉపయోగించుకోకపోగా, వారిని కించపరిచేలా వ్యవహరించడం వల్ల పార్టీకి దీర్ఘకాలికంగా నష్టం జరిగే అవకాశంఉంది. జీజీవన్ రెడ్డి అసంతృప్తిని తగ్గించకపోతే జగిత్యాలకే పరిమితం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా పార్టీపై ప్రభావం చూపే ప్రమాదం ఉందని కొంత మంది సీనియర్లు అంటున్నారు. జీవన్ రెడ్డి తరచూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకత్వంపైన కూడా విరుచుకుపడుతున్నారు. నిజమైన కాంగ్రెస్ నేతలను పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత దూరం పెట్టారని, ఇది భవిష్యత్ లో పార్టీ ఎదుగుదలకు మంచిది కాదని చెబుతున్నారు. తాజాగా ఆయనమున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని కూడా బహిష్కరించి వెళ్లిపోయారు. ఆ సమావేశానికి ఎమ్మెల్యే సంజీవ్ కుమార్ ను ఆహ్వానించడమే పెద్దాయన కోపానికి కారణం. దీంతో జీవన్ రెడ్డి తాను అనుకున్నదిమీడియా ముందు కక్కేసి బయటకు వెళ్లిపోయారు. నిజానికి జీవన్ రెడ్డికి సీనియర్ నేతగా పార్టీ అన్యాయం చేసిందనే చెప్పాలి. పార్టీ కష్టకాలంలో జెండా వదలకుండా అట్టిపెట్టుకుని బీఆర్ఎస్ పై పోరాటం చేసిన జీవన్

రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ పదవిలేకుండానే ఇప్పటి వరకూ గడిపారు.ఇక వేచి చూసి లాభం లేదని భావించిన పెద్దాయన వాయిస్ పెంచినట్లు కనపడుతుంది. దీర్ఘకాలంగా, పార్టీ అధికారంలో లేనప్పుడు కూడాకాంగ్రెస్ జెండాను వదలకుండా పోరాడిన జీవన్ రెడ్డిని పక్కన పెట్టడంపై ఆయన వర్గం సీరియస్ గా ఉంది. కొన్ని దశాబ్దాలుగా ఆయన కాంగ్రెస్ లో కీలక నేతగా కొనసాగుతున్నారు. దాదాపు నలభై ఏళ్ల నుంచి ఆయనరాజకీయాల్లో ఉన్నారు. తొలుత టీడీపీ నుంచి ఆయన రాజకీయ ప్రస్థానం ప్రారంభమయినా తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరి ఆయన కొనసాగుతున్నారు. జీవన్ రెడ్డి ఇక తాడో పేడో తేల్చుకోవడానికే సిద్ధమయినట్లుకనిపిస్తుంది. ఆయన ఇక కీలక నిర్ణయం తీసుకునే అవకాశముందని పర్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం. మరి జీవన్ రెడ్డిని బుజ్జగించే వారు కూడా ప్రస్తుతం రాష్ట్ర నాయకత్వంలో లేకపోవడంతో ఆయనకు ఢిల్లీ హైకమాండ్ పిలిచి హామీ ఇస్తేనే కాస్త శాంతించే అవకాశముంది. లేకుంటే మాత్రం కాంగ్రెస్ కు నష్టమే.

# కేబినెట్ లో కోల్డ్ వార్,, భట్టి వర్సెస్ కోమటిరెడ్డి

**హైదరాబాద్, జనవరి 27, పెన్ పవర్:**
తెలంగాణలో సింగరేణి నైనీ బ్లాక్ టెండర్ల వ్యవహారం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆత్మరక్షణలో పడేసింది. ఈ వ్యవహారం కేవలం ఒక టెండర్ రద్దుకు పరిమితం కాకుండా, ప్రభుత్వంలోని అంతర్గత కుమ్ములాటలను, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఫల్యాలను ఎత్తిచూపుతోంది. ఒక మీడియా సంస్థ బయటపెట్టిన ఈ డొల్లతనం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది.ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్ తవ్వకాలకు సంబంధించి పిలిచిన టెండర్లలో సైట్ విజిట్ అనే నిబంధనను చేర్చడం వెనుక పెద్ద వ్యూహమే ఉందనేది తాజా ఆరోపణల సారాంశం. సాధారణంగా ఇలాంటి టెండర్లలో పారదర్శకత కోసం పోటీని ప్రోత్సహిస్తారు. కానీ, ఈ నిబంధన వల్లఒక ప్రముఖ మీడియా సంస్థ అధిపతికి చెందిన కంపెనీకి మాత్రమే లబ్ధి చేకూర్చేలా నిబంధనలు రూపొందించారనే వార్తలు గుప్పుమన్నాయి.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలోని ఇంధన శాఖ పరిధిలో జరిగిన ఈ ప్రక్రియపై విమర్శలు రావడంతో ప్రభుత్వం వెనక్కి తగ్గింది. టెండర్లు రద్దు చేస్తూ భట్టి విక్రమార్క ప్రకటన చేసినప్పటికీ, అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ప్రభుత్వ పారదర్శకతపై మచ్చ పడింది. వాస్తవానికిసహచర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సోదరుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కంపెనీకి టెండర్ దక్కకుండా చేసేందుకే భట్టి విక్రమార్క ఈ నిబంధన తెరపైకి తెచ్చారనేది ఆరోపణ. అంటే రేవంత్ కేబినెట్ లోని ఇద్దరుమంత్రుల మధ్య ఆధిపత్యపోరుకు ఇది నిదర్శనం.ఈ వ్యవహారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుసరించిన తీరు రాజకీయ విశ్లేషకులను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. తన కేబినెట్ మంత్రుల మధ్య తలెత్తిన వివాదాన్నిపరిష్కరించాల్సింది పోయి,



రేవంత్ రెడ్డి దీనిని రెండు మీడియా సంస్థల వార్ గా అభివర్ణించి చేతులు దులుపుకునే ప్రయత్నం చేశారు. రెండు మీడియా హౌజ్‌ల గొడవలోకి మమ్మల్ని లాగొద్దు అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తికి తగవనే విమర్శలు వస్తున్నాయి.వాస్తవానికి, ఇది మీడియా సంస్థల మధ్య గొడవ కాదు. తన కేబినెట్ లోని నెంబర్ 2 స్థానంలో ఉన్న మంత్రి తీసుకున్న నిర్ణయం తప్పు అని తెలిసినప్పుడు ముఖ్యమంత్రిగా జోక్యం చేసుకుని సరిదిద్దాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డిపైన ఉంటుంది. కేబినెట్ లో ఇద్దరి మధ్య వివాదం రేగినప్పుడు, ఇద్దరినీ కూర్చోబెట్టి సమస్యను పరిష్కరించాలి. కానీ ఆ పనిచేయడంలో రేవంత్ రెడ్డి విఫలమయ్యారని స్పష్టమవుతోంది.నైనీ బ్లాక్ ఇష్యూలో ప్రభుత్వం ఇరకాటంలో పడడంతో, ప్రజల దృష్టిని మళ్లించడానికి పాత కేసులను తెరపైకి తెస్తున్నారనే ఊహాగానాలు గట్టిగావినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఫోన్ ట్యాపింగ్ ఇష్యూను మళ్ళీ చర్చల్లోకి తీసుకురావడం ద్వారా నైనీ బ్లాక్ వివాదాన్ని అణచివేసే ప్రయత్నం రేవంత్ రెడ్డి చేస్తున్నారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇదిసమస్యను పరిష్కరించడం కాకుండా, కేవలం డ్యామేజ్ కంట్రోల్ కోసం చేస్తున్న రాజకీయ విన్యాసంగా కనిపిస్తోంది.నైనీ బ్లాక్ వ్యవహారం రేవంత్ రెడ్డి టీమ్‌లోని గందరగోళాన్ని బహిర్గతం చేసింది. కేబినెట్ లోని ఆధిపత్య పోరును సకాలంలో సర్దుబాటు చేయకపోవడం వల్లే ఇది ఇంతటి వివాదానికి దారితీసింది. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి మీడియా చాటున దాక్కోకుండా, పాలనలో పారదర్శకతను, మంత్రుల మధ్య ఐక్యతనునిరూపించుకోవాల్సిన అవసరం ఉంది. లేదంటే డొల్లతనం అనే ముద్ర ప్రభుత్వానికి శాశ్వతంగా పడిపోయే ప్రమాదం ఉంది.

# మేడారంలో బస్ స్టాండ్

**వరంగల్, జనవరి 27, పెన్ పవర్:**
మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర భక్తుల కోసం రవాణా శాఖ భారీ ఏర్పాట్లు చేస్తోంది. ములుగు జిల్లా మేడారంలో శాశ్వత బస్టాండ్ నిర్మిస్తామని మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క ప్రకటించారు. జాతర కోసం ప్రస్తుతంతాత్కాలికంగా ఏర్పాటు చేసిన బస్టాండ్‌లో 50 ప్రత్యేక క్యూలైన్లను సిద్ధం చేశారు. భక్తుల రద్దీని తట్టుకునేందుకు 4 వేల ఆర్టీసీ బస్సులను అందుబాటులోకి తెచ్చారు, ఇవి ప్రయాణికులను నేరుగా గద్దెల సమీపం వరకు తీసుకెళ్తాయి. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత ప్రయాణం మేడారం బస్సులకు కూడా వర్తిస్తుంది. అదనంగా.. ములుగులో రూ.5 కోట్లతో బస్టాండ్, ఏటూరునాగారంలో రూ.7 కోట్లతో బస్ డిపో నిర్మిస్తున్నట్లుప్రభుత్వం వెల్లడించింది.తెలంగాణ కుంభమేళాగా పిలవబడే మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు వచ్చే భక్తుల కోసం రవాణా శాఖ భారీ ఏర్పాట్లు చేస్తోంది. ములుగు జిల్లా మేడారంలో పర్యటించిన రాష్ట్ర రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ , పంచాయతీరాజ్ మంత్రి సీతక్క వనదేవతలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తుల రవాణా సౌకర్యాల కోసం ఆర్టీసీ ఏర్పాటు చేసిన తాత్కాలిక బస్టాండ్‌ను వారు ప్రారంభించారు. మేడారం జాతరసమయంలో భక్తుల రద్దీని తట్టుకునేందుకు ఆర్టీసీ ప్రతి ఏటా తాత్కాలిక బస్టాండ్లను ఏర్పాటు చేస్తోంది. అయితే.. భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు మేడారంలో శాశ్వత బస్టాండ్ నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం జాతర కోసం ఏర్పాటు చేసిన తాత్కాలిక బస్టాండ్‌లో భక్తుల సౌకర్యార్థం 50 ప్రత్యేక క్యూలైన్లను సిద్ధం చేశారు.దీనివల్ల ప్రయాణికులు తోపులాట లేకుండా క్రమపద్ధతిలో బస్సుల కోసంవేచి ఉండవచ్చు. ఈనెల 28 నుంచి 31 వరకు జరిగే జాతర కోసం ప్రాథమికంగా 4 వేల బస్సులను కేటాయించారు. భక్తుల రద్దీ పెరిగితే ఈ సంఖ్యను మరింత పెంచుతామని మంత్రి తెలిపారు. సాధారణంగా జాతరసమయంలో వాహనాలను దూరంగా నిలిపివేస్తారు.. కానీ ఆర్టీసీ బస్సులను



మాత్రం భక్తుల సౌకర్యార్థం గద్దెల సమీపం వరకు అనుమతిస్తారు.మేడారం పరిసర ప్రాంతాల్లో రవాణా వ్యవస్థను బలోపేతం చేయడానికిములుగులో రూ. 5 కోట్లతో అత్యాధునిక బస్టాండ్‌ను, ఏటూరునాగారంలో రూ. 7 కోట్లతో కొత్త బస్‌డిపోను నిర్మిస్తున్నట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం మేడారం జాతరకు వచ్చే మహిళా భక్తులకు కూడా వర్తిస్తుంది. అంటే మహిళలు ఉచితంగా బస్సుల్లో మేడారం చేరుకోవచ్చు. మరోవైపు.. మేడారంలో భక్తులు అమ్మవార్లకు సమర్పించే బెల్లం (బంగారం) విషయంలో కొన్ని ఆంక్షలు అమలులో ఉన్నాయి.గుడుంబా తయారీకి బెల్లం తరలిపోకుండా ఉండాలని ఎక్సైజ్ అధికారులు ఆధార్ కార్డు వివరాలు అడుగుతున్నారు. దీనివల్ల కొన్ని చోట్ల భక్తులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గత శనివారం ఒక్కరోజే సుమారు 2 లక్షల మంది భక్తులు వనదేవతలను దర్శించుకోవడం జాతర విశిష్టతను చాటుతోంది. ములుగులోని గిరిజన విశ్వవిద్యాలయం ఈ జాతరపై సమగ్ర పరిశోధన చేయాలని నిర్ణయించింది.

## మధిర: రిటర్నింగ్ వాల్ నిర్మాణానికి డిప్యూటీ సీఎం శంకుస్థాపన

**కొత్తగూడెం, జనవరి 27 పెన్ పవర్:** మంగళవారం, మధిర మున్సిపాలిటీ పరిధిలోని శివాలయం వద్ద సుమారు రూ. 4.65 కోట్ల వ్యయంతో నిర్మించనున్న రిటర్నింగ్ వాల్ నిర్మాణ పనులకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. ఈ రిటర్నింగ్ వాల్ వైరా నది వరద ముంపు నుంచి మధిరకు శాశ్వత విముక్తి కల్పిస్తుందని ఆయన తెలిపారు. మధిర మున్సిపాలిటీని రాష్ట్రంలోనే మోడల్‌గా తీర్చిదిద్దేందుకు చేపడుతున్న పనులు వేగంగా జరిగేలా యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేశారు.

## రజక భవన్ నిర్మాణానికి మంత్రి తుమ్మల శంకుస్థాపన

**అశ్వారావుపేట, జనవరి 27 పెన్ పవర్:** ఖమ్మం గాంధీ చౌక్ లోని మహిళా డిగ్రీ కళాశాల వద్ద రజక భవన్ నిర్మాణ పనులకు మంగళవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పించి, బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. భవనాన్ని త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య పాల్గొన్నారు.

## కనిపించని వ్యక్తి మృతదేహం లభ్యం

**డోర్నకల్, జనవరి 27 పెన్ పవర్:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుర్రపు తండాలో మంగళవారం విషాదం నెలకొంది. మూడు రోజుల క్రితం కనిపించకుండా పోయిన మాలోత్ సురేష్ (30) అనే వ్యక్తి మృతదేహం సప ఎడ్జర్ల గ్రామ చెరువులో అనుమానాస్పద స్థితిలో లభ్యమైంది. అతని బైక్ చెరువు సపంలోని చెట్ల పొదల్లో దొరికింది. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఈ ఘటనపై విచారణ చేపట్టారు.

## ఉపాధి హా పనులను ప్రారంభించిన సర్పంచ్ జ్యోతి ప్రకాష్



**మహబూబాబాద్, జనవరి 27పెన్ పవర్:** ఉమ్మడి వరంగల్ జిల్లా, నర్సంపేటలోని నల్లబెల్లి మండల కేంద్రంలోని పెద్ద చెరువు వద్ద మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హా పథకం (ఓఉఔఖీఇఉ) పనులను గ్రామ సర్పంచ్ నాగలి జ్యోతి ప్రకాష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధితో పాటు స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, పెద్ద చెరువు అభివృద్ధి పనుల ద్వారా నీటి నిల్వ సామర్థ్యం పెరగడంతో పాటు భూగర్భ జలాలు కూడా మెరుగుపడతాయని తెలిపారు. ఈ పనులు జనవరి 27, 2026న ప్రారంభమయ్యాయి.

## జాతీయ స్థాయి పోటీలకు బానోతు అన్విత

**పాలకుర్తి, జనవరి 27పెన్ పవర్:** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ లో జరిగిన రాష్ట్రస్థాయి రగ్బీ పోటీల్లో వరంగల్ జిల్లా నల్లబెల్లి కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన బానోతు అన్విత ప్రతిభ కనబరిచి రెండవ స్థానంలో నిలిచి రజత పతకం సాధించింది. ఈ విజయం పాఠశాలకు, జిల్లాకు గర్వకారణమైంది. అన్విత తన అత్యుత్తమ ప్రదర్శనతో ఢిల్లీలో ఈనెల 30 నుంచి ఫిబ్రవరి 3 వరకు జరగనున్న జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొనేందుకు ఎంపికైంది.

## ఉత్తమ డ్రగ్స్ ఇన్స్పెక్టర్ గా అవార్డు అందుకున్న కిరణ్ కుమార్

**జనగామ, జనవరి 27పెన్ పవర్:** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్, హనుమకొండ డ్రగ్స్ ఇన్స్పెక్టర్ జన్ను కిరణ్ కుమార్ ఉత్తమ డ్రగ్స్ ఇన్స్పెక్టర్ అవార్డు అందుకున్నారు. సోమవారం హైదరాబాద్లో జరిగిన ఈ వేడుకలో డైరెక్టర్ జనరల్ షానవాజ్ కాసిం, ఐపీఎస్ అవార్డును ప్రదానం చేశారు. కిరణ్ కుమార్ తన కఠినమైన, నిబ్బరమైన, సమర్థవంతమైన పనితీరుతో గుర్తింపు పొందారు. గతంలో 2024కు కూడా ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఆయన ఇప్పటివరకు 9 నాన్-స్టాండర్డ్ క్వాలిటీ డ్రగ్స్ను గుర్తించి, వివిధ నకిలీ డ్రగ్స్ రాకెట్లను పట్టుకున్నారు. అవార్డు రావడం సంతోషంగా ఉందని, ఇంకా బాధ్యత పెరిగిందని ఆయన అన్నారు.

## రూ. 35 లక్షలతో అంతర్గత రోడ్ల నిర్మాణం పనులకు శ్రీకారం

**పరకాల, జనవరి 27పెన్ పవర్:** వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, గడిచిన పదేళ్లలో జరగని అభివృద్ధి పనులు కేవలం రెండేళ్లలో పూర్తి చేస్తున్నామని, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. హంటర్ రోడ్డు నంది హిల్స్ కాలనీలో సుమారు రూ. 35 లక్షలతో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా స్థానిక డివిజన్ నాయకులు, కాలనీ వాసులతో కలిసి కొబ్బరికాయ కొట్టి, రోడ్డు డ్రైనేజీ పరిస్థితులను పరిశీలించారు.

## జాతీయస్థాయి క్రీడలకు విద్యార్థులు ఎంపిక




**సంగారెడ్డి, జనవరి 27పెన్ పవర్:** తమిళనాడులో ఈనెల 28 నుంచి ఫిబ్రవరి 1 వరకు జరగనున్న జాతీయ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ లో ఉమ్మడి మెదక్ జిల్లా క్రీడాకారులు తెలంగాణ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. బాలికల జట్టు నుంచి నిహారిక, రాధిక, గాయత్రి, బాలుర జట్టు నుంచి భరత్ ఎంపికయ్యారు. జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో రాణించాలని క్రీడాకారులకు వర్కింగ్ ప్రెసిడెంట్ గొట్టం భైరయ్య సూచించారు.

# గంగారం గ్రామంలో సమ్మక్క సారాలమ్మ జాతర 28 నుంచి ప్రారంభం

**మంచిర్యాల, జనవరి 27 పెన్ పవర్:** నెన్నెల మండలం గంగారం గ్రామంలో ఈ నెల 28వ తేదీ నుంచి మూడు రోజుల పాటు సమ్మక్క సారాలమ్మ మహా జాతర జరగనుంది. ఆలయ కమిటీ సభ్యులు రమాటేంకి సమ్మయ్య, ఉప సర్పంచ్ గుమస అనసూయ, సర్పంచ్ రాజ్ కుమార్ ఈ విషయాన్ని తెలిపారు. ఈ జాతరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. భక్తుల కోసం అన్ని సౌకర్యాలు కల్పించామని, ఉండేందుకు స్థలాన్ని చదును చేయించామని వారు వెల్లడించారు.

# సింగరేణి శ్రీరాంపూర్ డివిజన్ ఉత్తమ అధికారిగా జక్కా రెడ్డి ఎంపిక

**బెల్లంపల్లి, జనవరి 27 పెన్ పవర్:** సింగరేణి శ్రీరాంపూర్ డివిజన్ ఉత్తమ అధికారిగా ఎంపికైన సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీ జక్కా రెడ్డి ని ఎఐటిలఅ ప్రైవేట్ సెక్యూరిటీ పిట్ కమిటీ సభ్యులు కలిసి మంగళవారం సన్మానించారు. ఈ సన్మానం శ్రీ జక్కా రెడ్డి సేవలను, నిబద్ధతను గుర్తించి జరిగింది. ఈ కార్యక్రమంలో సిరిపురం రాజేశం, పెద్ది ఓదెలు, ఆవుల రమేష్, పున్నం కుమార్, భాస్కర్, నరేష్ తో పాటు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# రక్తదానం ఒక కుటుంబానికి వెలుగులు నింపుతుంది

**సిర్పూర్, జనవరి 27 పెన్ పవర్:** కాగజ్‌నగర్ పట్టణంలోని సర్‌సిల్క్ ప్రాంతంలో న్యూట్రిషన్ ప్లస్ వెల్నెస్ సెంటర్, మార్వాడి యువమంచ్, జీవన్ ధార బ్లడ్ బ్యాంక్ సంయుక్తంగా సుమిత్ గుప్తా ఆధ్వర్యంలో రక్తదాన, షుగర్–బీపీ పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా సీనియర్ నాయకులు డా. కొత్తపల్లి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై, రక్తదానం ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. రక్తదానం వల్ల ఆరోగ్యానికి హాని కలుగుతుందనేది అపోహ అని, ప్రతి ఆరోగ్యవంతుడు ముందుకు వచ్చి ప్రాణాలను కాపాడాలని ఆయన పిలుపునిచ్చారు.

# నీటి సమస్య పరిష్కరించాలని కోనప్పను కలిసిన శాండగామ్ వాసులు

**ఆసిఫాబాద్, జనవరి 27 పెన్ పవర్:** సాండ్గాం గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ గ్రామస్తులు మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్పను కలిశారు. మంగళవారం గ్రామ మహిళలు ఆయన నివాసానికి చేరుకుని తమ సమస్యలను వివరించారు. ఇంత తెల్లవారుజామునే మహిళలు సమస్య తెలియజేయడంతో కోనప్ప గారు చలించిపోయారు. గ్రామంలో తాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను శ్రద్ధగా విన్న కోనప్ప గారు సంబంధిత అధికారులతో మాట్లాడి పది రోజుల్లోగా నీటి సమస్యను పరిష్కరిస్తానని హా ఇచ్చారు. అవసరమైతే స్వయంగా గ్రామానికి వచ్చి సమస్య తీరుస్తానని భరోసా ఇచ్చారు. ఆయన హాతో గ్రామస్తులు సంతృప్తి వ్యక్తం చేశారు.

# రంజాన్ మాసంలో పటిష్ట బందోబస్తు

**చెన్నూరు, జనవరి 27 పెన్ పవర్:** రంజాన్ మాసంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తుందని ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడతామని, యువత రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల భాగంగా దేవాలయాలు, మసీదులు, చర్చిలలో 'అరైవ్ అలైవ్' అంశంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, రాత్రి 11:30 గంటల తర్వాత అనవసరంగా రోడ్లపై తిరగవద్దని, నాయకులు, పెద్దలు యువతకు సూచించాలని కోరారు.

# కొండగట్టు అంజన్న క్షేత్రంలో భక్తుల తాకిడి

**జగిత్యాల, జనవరి 27 పెన్ పవర్:** మంగళవారం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో భక్తుల తాకిడి అధికంగా ఉంది. రేపటి నుంచి సమ్మక్క, సారక్క జాతర ప్రారంభం కానున్న నేపథ్యంలో, సుదూర ప్రాంతాల నుంచి భక్తులు ఆలయానికి చేరుకొని కోనేరులో పుణ్యస్నానాలు ఆచరించి, స్వామి వారి సేవలో పాల్గొంటున్నారు. మహిళా భక్తులు ఆలయం ముందు దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకుంటున్నారు. వై జంక్షన్ వద్ద ట్రాఫిక్ ను నియంత్రించడానికి పోలీసులు బందోబస్త్ ఏర్పాటు చేశారు.

# నాగరాజు కుటుంబానికి రూ. 5 లక్షల నగదుఅందజేత

**కోరుట్ల, జనవరి 27 పెన్ పవర్:** మల్లాపూర్ మండలం గోరేపెల్లి గ్రామానికి చెందిన మదం నాగరాజు కరెంట్ షాక్ తో మరణించగా, అతని కుటుంబానికి కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు రూ. 4.5 లక్షల చెక్కు, రూ. 50 వేల నగదుతో సహా మొత్తం రూ. 5 లక్షల పరిహారాన్ని మంగళవారం అందించారు. ఈ కార్యక్రమంలో



గొర్రెపెల్లి గ్రామ సర్పంచ్ వెంకటరెడ్డి, ఉపసర్పంచ్ రాజు, శ్రావణ్, కోటగిరి ఆనంద్ గౌడ్ పాల్గొన్నారు.
జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలుపెద్దపల్లి, జనవరి 27(ఎ.ఎం.ఎస్): జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మున్సిపల్ అవినీతిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో జరిగిన అవినీతిలో తనకు సంబంధం ఉంటే ఏసీబీ అధికారులు తనను అరెస్ట్ చేసేవారని, తాను లేనందువల్లే అధికారులు సస్పెండ్ అయ్యారని, జైలుకెళ్లారని ఆయన అన్నారు. తన భాగస్వామ్యం ఉంటే ఉద్యోగాలు పోకుండా చూసేవాడినని, పోయినా రీఇన్స్టియేట్ చేయించేవాడినని ఆయన పేర్కొన్నారు. ఏసీబీ అయినా, విజిలెన్స్ అయినా మనకు తెల్వనోళ్లా..? అధికారులతో కుమ్మక్కైతే వారు జైలుకెళ్లలేరని ఆయన వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి.

# ఇద్దరు యువకుల మృతదేహాలు లభ్యం

**ధర్మపురి, జనవరి 27 పెన్ పవర్:** సైదాపూర్ : కాకతీయ కాలువలో ఇద్దరు యువకుల మృతదేహాలు లభ్యమయ్యాయి. ఈ ఘటన కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం వెన్నంపల్లి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. చిగురుమాడి మండలం నవాబ్‌పేట గ్రామానికి చెందిన వివేక్(20), ఈ నెల 24న హాల్‌టికెట్ కోసమని ఇంట్లో నుంచి వెళ్లాడు. అప్పటినుంచి అతను కనిపించకపోవడంతో అతని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా, మంగళవారం వివేక్ మృతదేహం కాకతీయ కాలువలో లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. శంకరపట్నం మండలం కరీంపేట గ్రామానికి చెందిన సాధుల అనిల్(25) ఈనెల 25న మొహం కడుక్కుందామని కాకతీయ కాలువలోకి దిగాడు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో అతను కూడా గల్లంతయ్యాడు. మంగళవారం కాకతీయ కెనాల్‌లో తేలియాడుతూ రెండు మృతదేహాలు కనిపించాయి. స్థానికుల సహాయంతో మృతదేహాలను బయటికి తీసి మృతుల కుటుంబ సభ్యులకు అప్పగించారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# జాతరకు వెళ్లే ప్రజలు జాగ్రత్త వహించాలి

**పినపాక, జనవరి 27 పెన్ పవర్:** మేడారం సమ్మక్క, సారక్క జాతరకు అశ్వాపురం మండలం నుంచి ప్రజలు వెళ్లే సమయంలో దొంగతనాలు జరిగే అవకాశం ఉంటుందని అశోక్ రెడ్డి మంగళవారం సూచించారు. మేడారం వెళ్లే భక్తులు తమ ఇంట్లో ఎలాంటి విలువైన వస్తువులను ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. విలువైన వస్తువులను బ్యాంకులో లేదా లాకర్లలో భద్రపరుచుకోవాలని సూచించారు. అనుమానస్పద వ్యక్తులు సమాచారం ఇవ్వాలని అన్నారు.

# ముత్తంగి రూపంలో రామయ్య దర్శనం


**భద్రాచలం, జనవరి 27 పెన్ పవర్:** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం సోమవారం భక్తులతో కిటకిటలాడింది. ప్రసాదాల కౌంటర్లతో పాటు క్యూలైన్లలో సందడి నెలకొంది. దేవదేవుడు ముత్తంగి రూపంలో దర్శనం ఇచ్చి మురిపించాడు. అర్చకులు భక్తిశ్రద్ధలతో సుప్రభాతం పలికి ఆరాధించారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన రామయ్య ఇక్కడ దర్శనం ఇవ్వడం భక్తులు చేసుకున్న అదృష్టమని వైదిక పెద్దలు చేసిన ప్రవచనం ఆధ్యాత్మిక సాగరంలో ముంచెత్తింది. వైష్ణవ సంప్రదాయం మేరకు విష్వక్సేన పూజ పుణ్యాహ వాచనం నిర్వహించారు. నిత్య కల్యాణంలో భాగంగా మాంగళ్యధారణ, తలంబ్రాల వేడుక నిర్వహించారు. దర్బారు సేవలో సీతారామలక్ష్మణుల వైభవం మరింత పెరిగింది. రామ నామమే పరమ పావనమంటూ భక్తులు భజనలు చేస్తు ఆలయ ప్రదక్షిణలు నిర్వహించి మొక్కులు చెల్లించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# కాంగ్రెస్ ట్రాప్ లో గులాబీ దళం

**హైదరాబాద్, జనవరి 27 , పెన్ పవర్:**
తెలంగాణ రాజకీయాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఊహించని వ్యూహంతో ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌ను ఊపిరాడనీయ కుండా చేస్తోంది. ఒకవైపు వరుస కేసులు, విచారణలు, నోటీసులతో బీఆర్ఎస్ అగ్రనేతలను ఉక్కిరిబిక్కిరిచేస్తూనే, మరోవైపు మున్సిపల్ ఎన్నికల కోసం కాంగ్రెస్ తన శ్రేణులను సిద్ధం చేసేసింది. గులాబీ దళం ఆత్మరక్షణలో పడి ఉన్న సమయంలోనే, హస్తం పార్టీ అగ్రనేతలు గ్రౌండ్ లెవల్‌లో అభ్యర్థుల ఎంపికను,వ్యూహరచనను సైలెంటుగా పూర్తి చేసుకుంటున్నారు.బీఆర్ఎస్‌ను కాంగ్రెస్ ఒక పక్కా ట్రాప్ లోకి లాగేసినట్లు కనిపిస్తోంది. అగ్రనేతలంతా న్యాయపరమైన చిక్కులు, విచారణల నుంచి ఎలా బయటపడాలనే దానిపైనే దృష్టిపెట్టడంతో, పార్టీ క్షేత్రస్థాయి యంత్రాంగాన్ని గాలికొదిలేశారు. దీనివల్ల కిందిస్థాయి నాయకులకు సరైన దిశానిర్దేశం కరువైంది. ముఖ్యంగా ఎన్నికల సమయంలో అత్యవసరమైన ఆర్థిక సాయం విషయంలో కూడా పార్టీ
అగ్రనేతల నుంచి ఎలాంటి హామీ అందకపోవడం, కేడర్‌లో నైరాశ్యాన్ని నింపుతోంది. అంతా మీరే చూసుకోండి అని కిందిస్థాయి నేతలకు వదిలేయడం, పరోక్షంగా వారిని నిస్సహాయులను చేయడమేనన్న అభిప్రాయం
వినిపిస్తోంది.మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ ఏ క్షణమైనా వెలువడనుంది. ఫిబ్రవరి రెండో వారం నాటికే ఎన్నికల ప్రక్రియ అంతా పూర్తయ్యేలా ప్రభుత్వం పావులు కదుపుతోంది. తీరా షెడ్యూల్ వచ్చిన తర్వాత బీఆర్ఎస్‌మేల్కొన్నా, అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోతుంది. కాంగ్రెస్ అప్పటికే అభ్యర్థుల ఖరారు, ప్రచార పర్వంలో ముందుండగా, బీఆర్ఎస్ మాత్రం





ఆఖరి నిమిషంలో అభ్యర్థుల కోసం వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడనుంది.కేడర్‌ను సమన్వయం చేసుకునే సమయం కూడా వారికి చిక్కనివ్వకుండా కాంగ్రెస్ తన వ్యూహాన్ని అమలు చేస్తోంది.ఈ ఎన్నికల యుద్ధంలో కాంగ్రెస్ అగ్రనేతలు వార్డులు, కౌన్సిలర్ అభ్యర్థుల ఎంపికలో కూడా వ్యక్తిగతఆసక్తి చూపిస్తూ బాధ్యతలు పంచుకున్నారు. కానీ, బీఆర్ఎస్ అగ్రనేతలు మాత్రం కోర్టులు, నోటీసుల చుట్టూ తిరుగుతుండటంతో పార్టీ క్యాడర్ కు దిశానిర్దేశం లేకుండా పోయింది. తాము రాజకీయం కంటే కేసులకే ఎక్కువ సమయం కేటాయించాల్సి వచ్చిందని, కాంగ్రెస్ తమను తెలివిగా బుక్ చేసిందని బీఆర్ఎస్ గ్రహించే లోపే ఎన్నికలు ముగిసిపోతాయి. శత్రువును యుద్ధరంగంలో కాకుండా, ఆలోచనల్లోనే ఓడించాలి అన్నట్లుగా కాంగ్రెస్
వేసిన ఈ ఎత్తుగడ బీఆర్ఎస్‌ను కోలుకోలేని దెబ్బ తీసేలా ఉంది. ఒక పక్కా ప్లాన్ ప్రకారం జరుగుతున్న ఈ పరిణామాలు తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకపక్ష ఫలితాలకు దారితీసినా ఆశ్చర్యపోనక్కర్లేదన్న
అభిప్రాయం రాజకీయవర్గాల్లో వినిపిస్తోంది.

# ఎవరీ సృజన్ రెడ్డి

**హైదరాబాద్, జనవరి 27 , పెన్ పవర్:**
తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు వినిపిస్తున్న అత్యంత వివాదాస్పదమైన, ఆసక్తికరమైన పేరు సూదిని సృజన్ రెడ్డి. ప్రతీ దానికి సృజన్ రెడ్డి పేరును తెరపైకి తెస్తున్న బీఆర్ఎస్.. రేవంత్ పై ఆరోపణలు చేస్తోంది. కానీ ఈ సృజన్ రెడ్డి బీఆర్ఎస్ హయాంలోనే ఎక్కువ కాంట్రాక్టులు పొందారని డీటైల్స్ వెలుగులోకి వచ్చాయి.సూదిని సృజన్ రెడ్డికి కేవలం ఒక వ్యాపారవేత్తగానే కాకుండా, అధికార పార్టీ ఏదైనా తన హవాను కొనసాగించగల వ్యక్తిగా ఆయనకు గుర్తింపు ఉంది. సృజన్ రెడ్డికి ఉన్న రాజకీయ సంబంధాల చార్ట్ చూస్తే ఎవరైనా ఆశ్చర్యపోవాల్సిందే. ఆయన మాజీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డికి అల్లుడు కాగా, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భార్య వైపు నుంచి ఆయనకు కాస్త దూరం బంధుత్వం ఉంది. ఇలా అటు ప్రతిపక్షం, ఇటు అధికార పక్షం రెండింటితోనూ ఆయనకు అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయి.సృజన్ రెడ్డి పేరు మొదట ఢిల్లీలిక్కర్ స్కామ్ లో ప్రాచరంలోకి వచ్చింది. ఈ కేసులో ఈడీ, సిబిఐ సోదాలు జరిగినప్పుడు ఆయన పేరు ప్రముఖంగా వినిపించింది. అప్పట్లో బీఆర్ఎస్ అగ్రనేతలకు అత్యంత సన్నిహితుడిగా, ఆ పార్టీ ఆర్థిక మూలాల్లో కీలకవ్యక్తిగా ఆయనపై ఆరోపణలు వచ్చాయి. రాజకీయ వర్గాల్లో కొందరు ఆయన్ని ఒక చిన్న చేపగా అభివర్ణిస్తే, మరికొందరు మాత్రం తెరవెనుక చక్రం తిప్పే "కింగ్‌పిన్" అని విశ్లేషిస్తుంటారకాంట్రాక్టుల విషయానికి వస్తే,సృజన్ రెడ్డికి చెందిన సంస్థలు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భారీ ప్రాజెక్టులను దక్కించుకున్నాయి. ముఖ్యంగా మిషన్ భగీరథ, సాగునీటి ప్రాజెక్టుల్లో ఆయన సంస్థలు కీలక పాత్ర పోషించాయి. అప్పట్లో కేసీఆర్
ప్రభుత్వంతో ఉన్న సాన్నిహిత్యం వల్ల వేల కోట్ల విలువైన పనులు ఆయనకు దక్కాయని విపక్షాలు ఆరోపించేవి. అయితే, ప్రభుత్వం మారిన తర్వాత కూడా సృజన్ రెడ్డి హవా తగ్గకపోవడం గమనార్హం. రేవంత్ రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా ఆయనకు సంబంధించిన కంపెనీలు కొన్ని కాంట్రాక్టుల్లో పాలుపంచుకుంటున్నట్లు వార్తలు వస్తున్నాయి.ఏ పార్టీ అధికారంలో ఉన్నా, తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకోవడంలోఆయన చూపుతున్న నేర్పు రాజకీయ విశ్లేషకులను సైతం విస్మయానికి గురిచేస్తోంది. నిజానికి సృజన్ రెడ్డి వంటి వ్యక్తులు రాజకీయాలకు, వ్యాపారాలకు మధ్య ఉండే వంతెన లాంటి వారు. ఏ ప్రభుత్వం ఉన్నా తమపనులు జరుపుకోగల సామర్థ్యం ఉండటం వల్లే వీరికి అన్ని పార్టీల్లోనూ స్నేహితులు ఉంటారు. కానీ బీఆర్ఎస్ ఇప్పుడు రేవంత్ ను టార్గెట్ చేయడానికి సృజన్ రెడ్డిని అస్త్రంగా వాడుకోవడమే సంచలనంగా మారింది.

# ధరణి.. కధ ఇంతింత కాదయా..

**హైదరాబాద్, జనవరి 27 , పెన్ పవర్:**
బీఆర్ఎస్ హయాంలో తీసుకు వచ్చిన ధరణి పోర్టల్ భూకబ్జాలకు కేంద్రంగా మారిందని తెలంగాణ ప్రభుత్వం నియమించిన ఉన్నతస్థాయి కమిటీ నివేదిక సమర్పించినట్లుగా తెలుస్తోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోభూ రికార్డుల ప్రక్షాళన పేరుతో ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ ద్వారా భారీ స్థాయిలో అక్రమాలు జరిగినట్లు తాజాగా ప్రభుత్వం నిర్వహించిన ఫోరెన్సిక్ ఆడిట్‌లో తేలినట్లుగా తెలుస్తోంది. సిద్దిపేట, సిరిసిల్ల వంటి జిల్లాల్లో పైలట్‌ప్రాజెక్ట్‌గా చేపట్టిన ఈ విచారణలో దిగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయని చెబుతున్నారు.రికార్డులు సరిగ్గా లేని భూములు, వివాదాస్పదమైన ఖరీదైన ఆస్తులను ఒక మాఫియాగా ఏర్పడి నిబంధనలకువిరుద్ధంగా తమ పేర్ల మీదకు మార్చుకున్నట్లు ప్రాథమిక నివేదిక స్పష్టం చేస్తోంది. అత్యంత ఖరీదైన ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు మరియు నిషిద్ధ జాబితా లో ఉన్న భూములను అత్యంత రహస్యంగా ధరణిరికార్డుల నుంచి తొలగించి, ప్రైవేటు వ్యక్తుల పేర్లపైకి మార్చినట్లుగా బయటపడిందని చెబుతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ శివారు జిల్లాలైన రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి పరిధిలో సుమారు 15,000 ఎకరాల పైచిలుకుప్రీమియం భూములు అక్రమాలకు గురైనట్లు లెక్కలు తేలాయని నివేదికలో ఉన్నట్లుగా తెలుస్తోంది.వీటి విలువ అక్షరాలా లక్ష కోట్ల రూపాయలకు పైగా ఉంటుందని అంచనా. అర్ధరాత్రి వేళల్లో పోర్టల్ ఓపెన్ చేసి డేటానుమార్చడం, విదేశాల నుంచి సర్వర్లను ఆపరేట్ చేయడం వంటి తీవ్రమైన అంశాలను విచారణాధికారులు గుర్తించారు. ఇటీవల మీడియాలో వస్తున్న సత్యం స్కాం భూముల వ్యవహారం కూడా ఈ నివేదికలో కీలకంగామారినట్లు తెలుస్తోంది. గతంలో వివాదాల్లో ఉండి, రిజిస్ట్రేషన్లకు వీలులేని భూములను ధరణిలోని మోడ్యూల్స్ మార్పుల ద్వారా బీఆర్ఎస్ పెద్దలకు అనుకూలంగా మార్చినట్లు ఆరోపణలున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు
4,848 ట్రాన్సాక్షన్లలో తీవ్రమైన వ్యత్యాసాలు ఉన్నాయని నివేదికలో ప్రస్తావించినట్లుగా తెలుస్తోంది.ఈ నివేదికను ప్రభుత్వం పూర్తిస్థాయిలో బహిర్గతం చేస్తే, బీఆర్ఎస్ హయాంలో జరిగిన అతిపెద్ద కుంభకోణాల్లో ఒకటిగాఇది నిలుస్తుందని కాంగ్రెస్ వర్గాలు అంటున్నాయి. ఫోన్ ట్యాపింగ్ పేరుతో సీరియల్ ను నడుపుతున్నారని బీఆర్ఎస్ నేతలు విమర్శిస్తున్నారు..తర్వాత ధరణి స్కాంలపై సీరియల్ నడిచే అవకాశాలు ఉన్నాయి. ఈపరిణామాలు రాబోయే రోజుల్లో తెలంగాణలో పెద్ద ఎత్తున రాజకీయ దుమారాన్ని రేపడం ఖాయంగా కనిపిస్తోంది.ఆడిట్ కు రెడీ అవుతున్న ప్రభుత్వం
ధరణి వ్యవస్థలో జరిగిన అవకతవకలపై రాష్ట్రవ్యాప్తంగా మిగతా 31 జిల్లాల్లో ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించనున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. కేరళ కేంద్రంగా పనిచేసే సంస్థతో ఇప్పటికే..సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టుగా ఫోరెన్సిక్ ఆడిట్ చేపట్టింది తెలంగాణ ప్రభుత్వం. అయితే ఆ ఆడిట్ పూర్తైందని.. ఆ నివేదికను ప్రస్తుతం ప్రభుత్వం పరిశీలిస్తోందని మంత్రి చెప్పారు.కాగా, పేదలకు చెందినఇంచు భూమి కూడా అక్రమార్కులకు దక్కకుండా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన సుమారు 5,500 మంది లైసెన్స్ పొందిన సర్వేయర్లునిష్పక్షపాతంగా భూ సర్వేలు నిర్వహిస్తారని ఆయన చెప్పారు. కాగా, భూ భారతి స్కీమ్ కింద, రోవర్ టెక్నాలజీని ఉపయోగించి భూమి కొలతలు, సరిహద్దుల గుర్తింపు ప్రక్రియను ప్రభుత్వం నిర్వహిస్తుందని చెప్పారు.అందుకోసం సర్వేయర్లకు ఆధునికమైన రోవర్స్ సామగ్రి పంపిణీ చేస్తున్నామని మంత్రి చెప్పారు.నక్షా లేని 5 గ్రామాల్లో పైలట్ ఇప్పటికే సర్వే నిర్వహించామని, ఇందులో ఖమ్మం జిల్లాలోని ములుగుమాడు కూడా ఉందనిమంత్రి వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా నక్షాలులేని 413 గ్రామాల్లో మొదటి విడత సర్వే చేస్తామన్నారు. ఈ భూ సర్వేను విడతలవారీగా పూర్తిచేస్తామని..
భూముల మ్యాప్‌తో పాటు భూధార్ నంబర్లను అందించడంలోలైసెన్స్ సర్వేయర్లు ఉపయోగపడతారని మంత్రి పొంగులేటి తెలిపారు.భూ సమస్యలను పరిష్కరించే అధికారం కలెక్టర్‌కు మాత్రమే పరిమితం చేయకుండా డీసెంట్రలైజ్డ్ చేశామన్నారు మంత్రి. ఇలా చేయడం వల్ల చాలావరకు సమస్యలు వేగంగా పరిష్కారం అవుతున్నాయని మంత్రి చెప్పారు. అయితే భూభారతి రిజిస్ట్రేషన్లలో భారీ కుంభకోణం జరిగిందనే ఆరోపణలను మంత్రి ఖండించారు. రూ. 1000 – రూ. 15000 కోట్ల స్కామ్‌ఆరోపణలు అసత్యం అని చెప్పారు.ధరణి వ్యవస్థలో అవకతవకల కారణంగా రిజిస్ట్రేషన్ లో రూ. 3.90 కోట్ల వరకు అక్రమాలు జరిగినట్లు గుర్తించామని మంత్రి పొంగులేటి చెప్పుకొచ్చారు. అక్రమాలకు పాల్పడిన వారిపై
కేసులు నమోదు చేసి.. సొమ్ము రికవరీకి చర్యలు చేపట్టామని తెలిపారు.

# వెనిజులాపై అమెరికా పెత్తనం సాగేనా!

**హైదరాబాద్ పెన్ పవర్:** ఒక సర్వసత్తాక దేశం మీద దాడి చేసి ఆ దేశపు అధ్యక్షుడిని కిడ్నాప్ చేసి అన్ని అంతర్జాతీయ న్యాయ సూత్రాలనూ కాలరాసిన ట్రంప్ తాను వెనిజులాలో ప్రజాస్వామ్యాన్ని, స్వేచ్ఛను కాపాడానని చెప్పుకుంటున్నాడు ! మదురో ఒక మాదకద్రవ్య ముఠాకు నాయకుడిగా ఉన్నట్టు, ఆ ముఠాను అరికట్టకపోతే అమెరికా భద్రతకే ముప్పు వాటిల్లనున్నట్టు ప్రచారం చేస్తున్నాడు. కానీ వాస్తవానికి ప్రపంచంలో జరుగుతున్న కొకైన్ వ్యాపారంలో ఉన్న అంతర్జాతీయ ముఠా నెట్‌వర్క్‌లో ప్రధాన పాత్ర పోషిస్తున్నది మెక్సికో, కొలంబియా, హొండురాస్, అర్జెంటినా, ఈక్వెడార్ వంటి దేశాల్లోనుండి పని చేస్తున్న మితవాద శక్తులు. ఈ శక్తులకు అమెరికా అండదండలు పుష్కలంగా లభిస్తున్నాయి. అందులో వెనిజులా దేశంలోని డ్రగ్ మాఫియా వాటా నామమాత్రమే. ఐనా, తక్కిన దేశాలను వదిలిపెట్టి వెనిజులా మీదనే పడ్డాడు ట్రంప్. ఈ దాడికి ప్రధాన కారణం వెనిజులాలో ఉన్న చమురు నిల్వల మీద పెత్తనాన్ని పొందాలని అమెరికా భావించడమే. వెనిజులాతో ప్రారంభించి మొత్తం లాటిన్ అమెరికా దేశాలన్నింటిపైనా తన పెత్తనాన్ని చెలాయించాలని అమెరికా భావిస్తోంది. 1817-1825 మధ్య అమెరికా అధ్యక్షుడిగా వ్యవహరించిన జేమ్స్ మన్రో ఆ కాలంలో ఒక సిద్ధాంతాన్ని ప్రకటించాడు. దానినే మన్రో సిద్ధాంతం అని పిలుస్తారు. దాని ప్రకారం తన దేశ భద్రత, రక్షణ అవసరాల కోసం ఎప్పుడైనా, ఏ దేశం మీదనైనా సైనిక చర్యలతో సహా ఎటువంటి చర్యలకైనా పూనుకునే హక్కు అమెరికాకు ఉంది. చాలా దుర్మార్గమైన ఈ సిద్ధాంతానికి తర్వాత కాలం చెల్లింది. కాని ట్రంప్ శతాబ్దాలక్రితమే తిరస్కరించబడిన ఆ సిద్ధాంతాన్ని మళ్లీ ముందుకు తెచ్చాడు. ఇప్పుడు మన్రో సిద్ధాంతం కాస్తా 'డాన్రో' సిద్ధాంతంగా పేరు మార్చుకుంది. (ట్రంప్ పేరులోని మొదటి భాగం డొనాల్డ్‌లోని డాన్ ను, మన్రో పేరులోని ఒక భాగాన్ని కలిపి డాన్రో చేశారు) అమెరికాకనుకూలంగా తొత్తు మాదిరిగా వ్యవహరించే ప్రభుత్వాన్ని తొలగించి ఆ స్థానంలో చావెజ్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక వెనిజులాలోని చమురు కంపెనీలను జాతీయం చేశాడు. వాటి ద్వారా లభించే ఆదాయాన్ని ప్రజా సంక్షేమ కార్యక్రమాల కోసం ఖర్చు చేయసాగాడు. దానికి ప్రతీకారంగా అమెరికా వెనిజులా మీద ఆంక్షలు ప్రకటించింది. విదేశాల్లో ఉన్న వెనిజులా పెట్టుబడులను స్తంభింపజేసింది. దాంతో వెనిజులా తీవ్ర ఆర్థిక వత్తిడికి లోనైంది. ఆ పరిస్థితుల్లో వెనిజులా చైనా, రష్యా, ఇరాన్ దేశాలతో ఆర్థిక, సైనిక సంబంధాలను బలపరుచుకుంది. తక్కిన లాటిన్ అమెరికా దేశాలకు దగ్గరైంది. ఐనప్పటికీ అమెరికా ఆంక్షలు వెనిజులాను కుంగదీశాయి. గతంలో రోజుకు 3.5 లక్షల బ్యారెల్ల చమురును ఉత్పత్తి చేసిన పరిస్థితి నుండి ఆంక్షల తర్వాత అందులో మూడో వంతు కూడా ఉత్పత్తి చేయలేని స్థితి వచ్చింది. ఇదే అదనుగా భావించిన ట్రంప్ మదురో దంపతుల కిడ్నాప్‌కూ పూనుకున్నాడు. వారిని అడ్డం పెట్టుకుని వెనిజులాలోని చమురు కంపెనీల మీద మళ్లీ పెత్తనాన్ని పొందాలని భావిస్తున్నాడు. అందుకు వీలుగా వెనిజులాలో తన తొత్తుగా వ్యవహరించే మారియా కొరినా మచాడోను గద్దె మీద కూర్చోబెట్టదలిచాడు. కానీ వెనిజులాలోని ప్రజాభిప్రాయం అందుకు బాగా వ్యతిరేకంగా ఉంది. మదురోతోబాటు ఉపాధ్యక్షురాలిగా పని చేసిన డెల్సీ రోడ్రిగజ్ తాత్కాలిక అధ్యక్ష బాధ్యతలు ఇప్పుడు నిర్వహిస్తున్నారు, తామంతా మదురోతోనే ఉన్నామని స్పష్టం చేశారు. ఇప్పుడు అమెరికా ఎలా వ్యవహరించబోతోంది అన్నది చూడాలి. వెనిజులాలో చమురు నిల్వల మీద పట్టు ఒకవేళ అమెరికా సంపాదించినా, మళ్లీ అక్కడ చమురు ఉత్పత్తిని పాత స్థాయికి తీసుకురావాలంటే 18000 నుండి 20000 కోట్ల అమెరికన్ డాలర్ల పెట్టుబడులు వెంటనే అవసరం. కాని అమెరికన్ చమురు కంపెనీల మొత్తం పెట్టుబడులే 41,300 కోట్ల డాలర్లు. అదీ గాక, ఒకసారి జాతీయం అయిన చమురు కంపెనీల నుండి తాము పొందుతున్న ప్రయోజనాలను చవిచూసిన వెనిజులా ప్రజలు తమ చమురు కంపెనీలను అమెరికాకు కట్టబెట్టడానికి అంగీకరించే పరిస్థితిలో లేరు. ఇంకో పక్క చైనా కూడా వెనిజులాలో భారీగానే పెట్టుబడులు పెట్టింది. మదురోను కిడ్నాప్ చేసిన వెంటనే చైనా, రష్యా వెనిజులాకు, మదురోకు తమ మద్దతు ప్రకటించాయి. అందుచేత వెనిజులా విషయంలో అమెరికాదే ఇష్టారాజ్యంగా చెలామణీ అవుతుందని భావించలేం. కేవలం చమురు నిల్వల మీద పట్టు కోసమే అమెరికా ఇదంతా చేస్తోందని అనుకోలేం. దాని ప్రధాన లక్ష్యం తన ప్రపంచాధిపత్యాన్ని సవాలు చేస్తున్న చైనాను నిలువరించడం. చాలా లాటిన్ అమెరికా దేశాలకు చైనా ఇప్పుడు ప్రధాన వాణిజ్య భాగస్వామిగా ఉంది. లాటిన్ అమెరికాలోని 22 దేశాలు చైనా బెల్ట్ అండ్ రోడ్ ఇనీషియేటివ్‌లో చేరాయి. చైనా వెనిజులా నుంచి చమురు దిగుమతులను డాలర్లలో కాకుండా యువాన్లలో చేసుకుంటోంది. చాలా లాటిన్ అమెరికా దేశాల్లో మౌలిక వసతుల రంగంలో పెట్టుబడులు పెట్టింది. అంతర్జాతీయ వాణిజ్యంలో డాలర్‌తో పని లేకుండా వుండే విధంగా క్రాస్ బోర్డర్ ఇంటర్ బ్యాంక్ పేమెంట్ సిస్టం పేరుతో ఆర్థిక లావాదేవీల వ్యవస్థను చైనా ప్రవేశపెట్టింది. ఈ ప్రయత్నాలన్నీ అంతిమంగా తన డాలర్ ఆధిపత్యానికి సవాలుగా మారుతాయని అమెరికా ఆందోళన చెందుతోంది. తన మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ నినాదం ఆచరణలో ముందుకు అడుగు వేయలేకపోతోందని ట్రంప్ గ్రహిస్తున్నాడు. మూడవ ప్రపంచ దేశాలనుండి

సరుకుల ఉత్పత్తి రంగాలు అమెరికాకు తరలిరావడానికి సిద్ధంగా లేవు. అమెరికాలో ఉత్పత్తి ఖర్చులు చాలా ఎక్కువగా ఉండడమే ఇందుకు కారణం. ఏకధృవ ప్రపంచం అనే వాతావరణం ఇప్పుడు లేదు. డాలర్ ఆధిపత్యం ప్రశ్నార్థకంగా మారుతోంది. ప్రపంచీకరణ క్రమం పెట్టుబడిదారీ వ్యవస్థను మొత్తంగానే తీవ్ర సంక్షోభంలోకి నెట్టింది. సామ్రాజ్యవాద ఆధిపత్యం, దానికి మొనగాడి స్థానంలో ఉన్న అమెరికా పరిస్థితి పెను సవాళ్లనెదుర్కొంటున్నాయి. చేజారిపోతున్న తన ఆధిపత్యాన్ని ఎలాగైనా నిలబెట్టుకోవాలని అమెరికా ప్రయత్నిస్తున్నప్పటికీ, అందుకు ప్రతికూల దిశలో పనిచేస్తున్న శక్తులూ బలంగానే ఉన్నాయి. అమెరికా, సామ్రాజ్యవాద శక్తుల ఆధిపత్యంతో గత 35 సంవత్సరాలుగా కొనసాగుతున్న ప్రపంచీకరణ క్రమం మూడవ ప్రపంచ దేశాల సార్వభౌమత్వాన్ని దెబ్బ తీసింది. సామ్రాజ్యవాద ఆధిపత్యాన్ని బలంగా సవాలు చేస్తున్న శక్తులున్న ఈ తరుణంలో మూడవ ప్రపంచ దేశాలు, ముఖ్యంగా భారతదేశం తమ సార్వభౌమాధికారాన్ని తిరిగి బలంగా నిలబెట్టడానికి ఇదే మంచి తరుణం. కాని, మోడీ ప్రభుత్వం దురహంకారపూరిత సంకుచిత జాతీయవాదంతో వ్యవహరిస్తూ మరోపక్క అమెరికా అడుగులకు మడుగులొత్తుతోంది. దేశ విశాల ప్రయోజనాలు దీనివలన దెబ్బ తిన్నా తనకేమీ పట్టనట్టు వ్యవహరిస్తోంది. అందుచేత ప్రగతిశీల శక్తులమీద బాధ్యత ఎక్కువగా ఉంది. సామ్రాజ్యవాద వ్యతిరేకత బలంగా ప్రజానీకంలో నెలకొల్పడానికి దేశభక్తియుత శక్తులన్నీ ఐక్యంగా పాటుపడాల్సిన సమయం ఇది.

# వైసీపీకి ఆల్ ఈజ్ వెల్ కాదా

**విజయవాడ, జనవరి 27, పెన్ పవర్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంక్లిష్ట పరిస్థితుల్లో ఉంది. ఆ పార్టీ కోలుకునే పరిస్థితి కనిపించడం లేదు. పైకి ఆల్ ఈజ్ వెల్ అన్నట్టు ఉంది. 40% ఓటు బ్యాంకు ఉంది కాబట్టి తామే అధికారంలోకి వచ్చేస్తాం అంటూ ఆ పార్టీ కలలు కంటోంది. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం ఆ పరిస్థితి లేదు. కూటమి ప్రభుత్వం ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమ పథకాలతో దూసుకుపోతోంది. కేవలం సహజమైన ప్రభుత్వ వ్యతిరేకత తప్ప.. పతాక స్థాయిలో మాత్రం కనిపించడం లేదు. పాలన రెండేళ్ల పాటు సజావుగా నడిచిపోయింది. ఇటువంటి తరుణంలో తమను గట్టెక్కించేది నేషనల్ మీడియా అని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. గత ఎన్నికలకు ముందు నేషనల్ మీడియా సర్వేల పేరిట వైసీపీకి అనుకూల ఫలితాలు కూడా ఇచ్చింది. కానీ క్షేత్రస్థాయిలో ప్రజలు విరుద్ధ తీర్పు ఇచ్చారు. అయినా సరే నేషనల్ మీడియా జపం వదలడం లేదు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ.తెలుగు రాష్ట్రాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి బలమైన మీడియా మద్దతు ఉంది. సొంత మీడియా సాక్షి అనుకూల ప్రచారం చేస్తోంది. కానీ ఆశించిన మైలేజ్ రావడం లేదు. మరోవైపు తెలుగులో ప్రముఖ న్యూస్ ఛానల్ గా ఉన్న రెండు మీడియాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్నాయి. ఆపై సోషల్ మీడియా సైన్యం కూడా ఉంది. కానీ ఎందుకో పార్టీకి తగిన మైలేజ్ రావడం లేదు. అందుకే ఆ పార్టీ పునరాలోచనలో పడింది. నేషనల్ మీడియా సేవలను వినియోగించుకోవాలని చూస్తోంది. గతంలో ఇండిగో సంక్షోభ సమయంలో ఓ టిడిపి నేత మాట్లాడిన మాటలను పట్టుకొని.. లోకేష్ కు వ్యతిరేకంగా సదరు మీడియా ఛానల్ ప్రచారం చేసింది. తరువాత కూడా తెలుగుదేశం పార్టీకి వ్యతిరేకంగా హడావిడి చేసింది.తాజాగా దావోస్ పర్యటనలో సీఎం చంద్రబాబు ఓ నేషనల్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఉద్యోగాల కల్పన విషయంలో మాట్లాడే క్రమంలో చిన్నపాటి తప్పిదం దొర్లింది. దానిని వెంటనే సవరించుకున్నారు. తప్పును సరిదిద్దుకున్నారు. కానీ సదరు మీడియా ఉద్దేశపూర్వకంగా ఎడిట్ చేసిన చంద్రబాబు వ్యాఖ్యలను తన యూట్యూబ్ ఛానల్ ద్వారా విడుదల చేసింది. దానిని పట్టుకుని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రెచ్చిపోయింది. చంద్రబాబుకు వ్యతిరేకంగా ప్రచారం చేసింది. ఈ పరిస్థితులన్నింటినీ గమనిస్తే నేషనల్ మీడియాతో వైసిపి ఒప్పందం చేసుకుందాం అనే అనుమానాలు కూడా కలుగుతున్నాయి. గతంలో వైసిపి అధికారంలో ఉన్నప్పుడు ఓ మీడియాకు ప్రకటనలతో పాటు ప్యాకేజీ రూపంలో భారీగా ముట్ట చెప్పారన్న ఆరోపణలు వచ్చాయి. అప్పట్లో సర్వేల రూపంలో సదరు మీడియా వైసిపికి అనుకూల ఫలితాలు ఇచ్చేది. ఇప్పుడు కూడా అటువంటి ప్రయత్నాలు ఏవైనా మొదలయ్యాయా అన్న అనుమానాలు కూడా కలుగుతున్నాయి. కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత పెంచే ప్లాన్ చేస్తున్నారా? అనే అనుమానాలు కూడా పెరుగుతున్నాయి. అయితే 2024 ఎన్నికల్లో ఆ ప్రయత్నం వర్కౌట్ కాలేదు. మరి ఇప్పుడు ఎంతవరకు వర్కౌట్ అవుతుందో చూడాలి. అసలు అందులో ఎంత వాస్తవం ఉందో కూడా తెలియాలి.

# అమరావతికి చట్టబద్ధత..



**అమరావతి, జనవరి 27, పెన్ పవర్:** అమరావతి రాజధాని కి చట్టబద్ధతపై పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ చట్టం చేయనున్నట్లు ప్రచారం నడుస్తోంది. ఏపీ సీఎం చంద్రబాబు వరుసగా కేంద్ర మంత్రులతో సమావేశాలు కావడం.. టిడిపి తో పాటు కూటమి ఎంపీలకు కీలక సూచనలు చేయడం చూస్తుంటే మాత్రం బిల్లు పార్లమెంట్ లోకి వస్తుందని అర్థమవుతోంది. అయితే ఇప్పుడు ఆ 29 గ్రామాలను మాత్రమే కలిపి అమరావతిగా గుర్తిస్తారా? లేకుంటే పక్కన ఉన్న విజయవాడ, గుంటూరు నగరాలను కలుపుతూ గుర్తిస్తారా? అన్నది హాట్ టాపిక్ అవుతోంది. ఇప్పటికే అమరావతి అంటే మున్సిపాలిటీ కాదు అని.. అదో మహానగరం గా తీర్చిదిద్దుతామని చంద్రబాబు హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు కేంద్రం చట్టబద్ధత కల్పిస్తున్న దృష్ట్యా అమరావతిని మరింత విస్తృతపరచి గుర్తించాల్సిన అవసరం ఉంది. విజయవాడ తో పాటు గుంటూరు నగరాలను కలిపితేనే.. అమరావతి అనేది ఒక అద్భుతమైన నగరంగా ఆవిష్కృతం అయ్యే అవకాశాలు ఉన్నాయి.2014లో రాష్ట్ర విభజన జరిగింది. అందరి అభిప్రాయంతో అమరావతి రాజధానిని ఎంపిక చేశారు చంద్రబాబు. దాదాపు 50 వేల ఎకరాల వరకు సమీకరించి అమరావతి రాజధాని పనులను మొదలుపెట్టారు. ఇంతలోనే అధికార మార్పిడి జరిగింది. వైయస్సార్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. మూడు రాజధానుల అంశాన్ని తెరపైకి తెచ్చింది. దీంతో అమరావతి నిర్వీర్యం అయింది. గత ఐదేళ్లపాటు అమరావతి రైతులు పడరాని పాట్లు పడ్డారు. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం వారికి చుక్కలు చూపించింది. ఇప్పుడు కూటమి అధికారంలోకి రావడంతో అమరావతికి పునరుజ్జీవం వచ్చింది. అమరావతి రాజధాని నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి కూడా. అయితే ఇప్పటికీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అమరావతి రాజధానిపై విషం కక్కుతూనే ఉంది. దీంతో అమరావతికి చట్టబద్ధత తెస్తే కానీ తమకు శాంతి ఉండదని అమరావతి రైతులు కోరుతూ వచ్చారు. అందుకే ఏపీ విషయంలో ప్రత్యేక పరిగణలోకి తీసుకొని అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయానికి వచ్చింది.అయితే కేవలం 29 పంచాయితీలను మాత్రమే అమరావతిగా గుర్తిస్తే ఎటువంటి ప్రయోజనం ఉండదు. ఇప్పటికే అదనపు భూసేకరణ చేపడుతున్నారు. చెంతనే విజయవాడ ఉంది. ఆపై గుంటూరు నగరం కూడా ఉంది. కృష్ణా,గుంటూరు, ఎన్టీఆర్ తో పాటు పరిసర జిల్లాల్లో కొన్ని ప్రాంతాలను అమరావతిలో చేర్చితే ఇదో మహానగరంగా, ప్రపంచ స్థాయి నగరంగా గుర్తించబడుతుంది. ఇప్పటికే అమరావతిలో నవ నగరాలు నిర్మించాలన్నది ప్రణాళిక. అందుకు తగ్గట్టు చంద్రబాబు నిర్మాణాలు చేపడుతున్నారు. ఇటువంటి తరుణంలో ఆ 29 పంచాయితీలకే అమరావతిని పరిమితం చేయడం ఎంత మాత్రం సుముఖత కాదు. అయితే అందుకే సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రులతో పాటు ఎంపీలతో సమన్వయం చేసుకుంటున్నారు. అమరావతి రాజధానికి చట్టబద్ధత విషయంలో సానుకూలతలకు ప్రయత్నిస్తున్నారు. విస్తృత సంప్రదింపులు జరపాలని పార్టీ ఎంపీలకు సూచిస్తున్నారు. మొత్తానికైతే అమరావతి చట్టబద్ధత విషయంలో ఏం జరుగుతుంది అనే దానిపై అంతటా చర్చ నడుస్తోంది.

# త్వరలో లోకేష్ కు పట్టాభిషేకం

**విజయవాడ, జనవరి 27, పెన్ పవర్:**
టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పట్టాభిషేకానికి ముహూర్తం రెడీ అయిందని పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. ముఖ్యమంత్రి గా నారా లోకేశ్ ను వచ్చే ఏడాది చేయాలని అంతా సిద్ధం చేస్తున్నట్లు పార్టీలోనూ జోరుగా చర్చ జరుగుతుంది. ఇప్పటికే ఢిల్లీలోనూ ఈ మేరకు బీజేపీ కేంద్ర పెద్దలతో ఈ విషయం చర్చించినట్లు సోషల్ మీడియాలో పోస్టులు కనపడుతున్నాయి. ఇప్పటికే తెలుగుదేశం పార్టీ భావినేతగా నారా లోకేశ్ ఇటు క్యాడర్ లోనూ, అటు నేతల్లోనూ ఫిక్సయిపోయారు. అయితే ముఖ్యమంత్రి పదవి చేపట్టే దెప్పుడు అన్న దానిపైనే జరుగుతున్న చర్చలు ఒక కొలిక్కి వచ్చినట్లు చెబుతున్నారు. ముందుగా ఉప ముఖ్యమంత్రి పదవి అన్న ప్రచారం జరిగినా దానిని కొట్టిపారేస్తూ ముఖ్యమంత్రి పదవి ఇవ్వడమే మంచిదన్న అభిప్రాయంలో నారా కుటుంబం ఉందని తెలిసింది.నారా లోకేశ్ పార్టీపైనా, ప్రభుత్వంపైన ఇప్పటికే పట్టు సంపాదించుకున్నారు. ఆయన విద్య, ఐటీ శాఖల మంత్రిగా ఉన్నప్పటికీ అన్ని శాఖల బాధ్యతను నారా లోకేశ్ పర్యవేక్షిస్తున్నారు. ఇక ఢిల్లీ స్థాయిలో చంద్రబాబు తో సమానంగా పర్యటిస్తూ కేంద్రమంత్రులను, బీజేపీ పెద్దలను తరచూ కలసి వస్తున్నారు. నారా లోకేశ్ ఎప్పటికైనా ఈ పదవి ఇవ్వడం తప్పదు. టీడీపీ క్యాడర్ అభిప్రాయం కూడా అదే. అయితే చంద్రబాబు నాయుడు ఈ టర్మ్ ముఖ్యమంత్రిగా చేసిన తర్వాత వచ్చే ఎన్నికల్లో కూటమి అధికారంలోకి వస్తే అప్పుడు నారా లోకేశ్ ను ముఖ్యమంత్రిని చేద్దామని భావించినప్పటికీ కొన్ని కారణాలతో వచ్చే ఏడాది.. అంటే సార్వత్రిక ఎన్నికలకు రెండేళ్లకు ముందుగానే ముఖ్యమంత్రిగా నారా లోకేశ్ ను చేయాలని నారా కుటుంబం ఫిక్సయినట్లు వార్తలొస్తున్నాయి .తెలంగాణలో బీఆర్ఎస్ పదేళ్ల పాటు అధికారంలో ఉన్నప్పటికీ కేటీఆర్ ముఖ్యమంత్రి కాలేదు. 2023 ఎన్నికల్లో పార్టీ ఓటమి పాలయింది. అందుకే ఈసారి నారా లోకేశ్ ను ముందుగానే ముఖ్యమంత్రిని చేసి ఎన్నికలకు వెళ్లాలన్న యోచనలో చంద్రబాబు కూడా ఉన్నారని తెలిసింది. చంద్రబాబు జాతీయ రాజకీయాల్లోకి వెళతారన్న ప్రచారం కూడా గత కొద్ది రోజులుగా జరుగుతుంది. అందుకే మంత్రి వర్గ సమావేశానికి ముందు టీడీపీకి చెందిన మంత్రులతోనూ, పార్లమెంటు సమావేశాలకు ముందు పార్లమెంటు సభ్యులతో నారా లోకేశ్ సమావేశమయి వారికి దిశానిర్దేశం చేయడం కూడా ఆ ఆలోచనల్లో భాగమేనని అంటున్నారు. ముందుగా మంత్రివర్గ విస్తరణ చేయడంతో పాటు జగన్ పాదయాత్ర ప్రారంభం కాకముందే నారా లోకేశ్ ను ముఖ్యమంత్రి పదవి పై కూర్చోబెట్టాలన్న నిర్ణయానికి వచ్చినట్లు బలంగా అమరావతిలోనూ టాక్ వినిపిస్తుంది. మరి ఇది



ప్రచారమా? లేక నిజంగా జరుగుతుందా? అన్నది చూడాలంటే మరికొన్ని నెలలు వేచి చూడక తప్పదు.

**గుంభనంగా క్యాడర్**

చంద్రబాబు నాయుడు పాలనలో కొన్ని లోపాలు జగన్ తనకు అనుకూలంగా మలచుకునే అవకాశాలున్నాయి. కానీ టీడీపీ నాయకత్వం లోపాలను సరిదిద్దుకునే ప్రయత్నం మాత్రం చేయడం లేదు. ఎమ్మెల్యేల అవినీతి ఆరోపణలతో పాటు పార్టీ కార్యకర్తలను పట్టించుకోకపోవడం కూడా ఈసారి టీడీపీకి అననుకూలత అని చెప్పాలి. చంద్రబాబు నాయుడు ప్రతి నియోజకవర్గంలో పర్యటనకు వెళ్లినప్పటికీ అక్కడ టీడీపీ నేతలతో సమావేశం అవుతున్నా.. తాను చెప్పదలచుకున్నది చెప్పి వచ్చేస్తున్నారు. అంతే తప్ప వారి బాధలను, కష్టాలను కూడా స్వయంగా అడిగి తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. తాను చెప్పదలచుకున్న విషయాన్ని మాత్రం చెప్పి అక్కడి నుంచి వెళ్లిపోతున్నారు.ఇక నారా లోకేశ్ కూడా క్యాడర్ ను పట్టించుకునే తీరిక.. సమయం ఆయనకు లేదు. కార్యకర్తలకు భరోసా ఉంటానని చెప్పిన లోకేశ్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి క్షణం తీరిక లేకుండా గడుపుతున్నారు. కనీసం టీడీపీ సోషల్ మీడియాలో కనిపించే నెగిటివ్ ఒపీనియన్ లను కూడా లోకేశ్ కు టీం చేర వేసే ప్రయత్నం చేయడం లేదు. దీంతో ఆల్ ఈజ్ వెల్ అన్న ఫీలింగ్ లో ఉన్నారు. కూటమిలోని మూడు పార్టీలు కలసి ఉంటే జగన్ ను సులువుగా ఓడించగలమన్న ధైర్యం మాత్రమే తండ్రీకొడుకుల్లో కనపడుతుంది తప్ప.. క్యాడర్ కష్టాలను పట్టించుకోవాలన్న ధ్యాస మాత్రం ఇసుమంతైనా పెట్టడం లేదు. అదేమంటే రాష్ట్రాభివృద్ధి కోసం అంటూ రాగాలు తీస్తున్నారు. దీంతో స్థానిక శాసనసభ్యులు కనీసం టీడీపీ శ్రేణులకు కూడా అందుబాటులో ఉండటం లేదు. స్థానిక నాయకత్వం వారి నుంచి ఏమి ఆశిస్తున్నారో తెలుసుకోవలసిన బాధ్యతను వారిద్దరిలో ఎవరో ఒకరు తీసుకోకపోతే పార్టీకి నష్టం వాటిల్లుతుంది. జగన్మోహన్ రెడ్డికి ఉన్న ఫిక్స్‌డ్ ఓటు బ్యాంక్‌ను కదిలించటం చాలా కష్టం. టీడీపీకి ఉన్న ఓటు బ్యాంక్‌ను కాపాడుకోవాలి, తటస్థ ఓటర్లను మెప్పించాలి. ప్రస్తుతం ఉన్న తీరులో టీడీపీ శ్రేణులే స్తబ్దుగా ఉన్నారు. చంద్రబాబు, లోకేశ్ లుపాలనలోనే మునిగిపోవటం టీడీపీకి నష్టం చేస్తుందేమో అన్న ఆందోళన టీడీపీని అభిమానించే వారిలో ఉన్నారు. ఏ ఏ వర్గాలు కూటమి ప్రభుత్వం పాలనపై అసంతృప్తిగా ఉన్నారన్న ప్రయత్నం చేయకపోగా.. సూపర్ సిక్స్ అమలు చేశామంటూ గొప్పలు చెప్పుకోవడం వల్ల నష్టం తప్ప లాభం ఏమీ ఉండదన్నది ఇప్పటికైనా పసుపు పార్టీ నాయకత్వం గుర్తించ గలిగితే కొంత నష్టనివారణ చేపట్టవచ్చు.

# సోషల్‌మీడియాను నిషేధించే బిల్లు ఆమోదం

**విజయవాడ, జనవరి 27, పెన్ పవర్:** 15 ఏళ్లలోపు చిన్నారుల సోషల్ మీడియా వినియోగంపై నిషేధం విధించే బిల్లును ఫ్రెంచ్ చట్టసభ సభ్యులు ఆమోదించారు. దిగువ సభలో సోమవారం రాత్రి నుండి మంగళవారం తెల్లవారుజాము వరకు సుదీర్ఘంగా జరిగిన సెషన్‌లో 130 నుండి 21 ఓట్ల తేడాతో తీర్మానం ఆమోదం పొందింది. ఫ్రాన్స్ ఎగువ సభ అయిన సెనెట్ ఆమోదం కూడా పొందితే ఈ తీర్మానం చట్టంగా మారుతుంది. అధిక స్క్రీన్ సమయం నుండి చిన్నారులను రక్షించే చర్యగా అధ్యక్షుడు మాక్రాన్ ఈ చర్యను అభివర్ణించారు. దేశంలో చిన్నారులు మరియు టీనేజర్స్‌ను రక్షించడానికి వేసిన ఈ ఓటు ప్రధాన చర్యగా ఆయన ప్రశంసించారు. 2026 విద్యా సంవత్సరం ప్రారంభం నుండి చర్యలు తీసుకోవాలని అధికారులు కోరుతున్నారు. సెప్టెంబర్ 1 నుండి నిషేధం అమల్లోకి వచ్చేలా ఫిబ్రవరి మధ్య నాటికి సెనెట్ బిల్లును ఆమోదిస్తుందని ఆశిస్తున్నట్లు దిగువ సభలో మాక్రాన్ పార్టీ రెనీయసెన్స్‌కి నాయకత్వం వహిస్తున్న మాజీ ప్రధాని గాబ్రియేల్ పేర్కొన్నారు. 16ఏళ్లలోపు చిన్నారులు సోషల్‌మీడియా వినియోగించడంపై ఆస్ట్రేలియా ప్రభుత్వం గతేడాది డిసెంబర్‌లో నిషేధం విధించిన సంగతి తెలిసిందే. చిన్నారుల సోషల్‌మీడియా వినియోగంపై నిషేధం విధించిన రెండవ దేశంగా ఫ్రాన్స్ నిలవనుంది.

## కెనడా సూపర్ పవర్ కావాలనుకుంటే..

## భారత్‌తో వ్యాపారం చేయాలి

**విజయవాడ, జనవరి 27, పెన్ పవర్:** మంగళవారం గోవాలో జరుగుతున్న భారత ఇంధన వారోత్సవాలకు కెనడా ఇంధన శాఖా మంత్రి టిమ్ హోడ్గ్సన్ హాజరయ్యారు. ఈ వారోత్సవాల్లో పాల్గొన్న టిమ్ మా ట్లాడుతూ.. భారతదేశం ప్రపంచంలోని అత్యంత కీలకమైన ఇంధన మార్కెట్లలో ఒకటిగా అభివృద్ధి చెందుతోంది. ప్రపంచ డిమాండ్ పెరుగుతున్న కొద్దీ కెనడా భారత్‌తో వాణి జ్యాన్ని పెంచుకుంటుంది అని ఆయన అన్నారు. ఇరు దేశాలు ఇంధన సహకార మద్దతు కు ఈ వారోత్సవం మంచి అవకాశమని ఆయన అన్నారు. కాగా, ఇండియాలో ఎనర్జీ వీక్‌లో తాను పాల్గొంటున్నాని, ఈ సందర్భంగా తాను తొలిసారిగా భారత్‌లో పర్యటిస్తున్నట్లు.. టిమ్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. గత ఎనిమిది సంవత్సరాల్లో కెనడా- భారత్‌లు ఇంధనంపై చర్చలు జరపలేదు. ఈ ఇంధన వారోత్సవాల ద్వారా మొదటి సారిగా ఇరుదేశాలు ఇంధనంపై చర్చలకు ఉపయోగపడనుందని ఆయన అన్నారు. కెనడా ఎనర్జీ సూపర్ పవర్ కావాలనుకుంటే.. మా ఇంధనం, సహజ వనరులతో ప్రపంచంలోని అతిపెద్ద ఇంధన మార్కెట్లలో ఒకటైన భారతదేశంతో వ్యాపారం చేయాలి' అని టిమ్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

## యుజిసి ప్రధాన కార్యాలయం ఎదుట విద్యార్థుల ఆందోళన

**విజయవాడ, జనవరి 27, పెన్ పవర్:** దేశరాజధాని ఢిల్లీలోని యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) ప్రధాన కార్యాలయం ఎదుట విద్యార్థులు మంగళవారం నిరసన చేపట్టారు. కమిషన్ జారీ చేసిన కొత్త నిబంధనల ముసాయిదా క్యాంపస్‌లో వివాదానికి దారితీస్తాయని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జనవరి 13న యుజిని నోటిఫై చేసిన కొత్త నిబంధనల ప్రకారం.. యూనివర్శిటీ నిబంధనల్లో ఈక్విటీ ప్రమోషన్స్ రెగ్యులేషన్స్,2026ని దేశవ్యాప్తంగా విద్యార్థులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. కొత్త నిబంధనలు కళాశాలలో పూర్తి గందరగోళాన్ని సృష్టిస్తాయని, తప్పుడు ఆరోపణలు ఎదుర్కొంటున్న విద్యార్థులకు ఎటువంటి రక్షణ ఉండదని ఢిల్లీ యూనివర్శిటీకి చెందిన పిహెచ్‌డి విద్యార్థి అలోకిత్ త్రిపాఠి తెలిపారు. ఈ నిబంధనలు కఠినమైవని, బాధితుల నిర్వచనం ఇప్పటికే నిర్వచించబడిందని, క్యాంపస్‌లో బాధితుడు ఎవరైనా కావచ్చని అన్నారు. ప్రతిపాదిత ఈక్విటీ స్క్వాడ్ .. క్యాంపస్‌లో విద్యార్థులు నిరంతరం నిఘా కింద జీవించడంతో సమానంగా ఉంటుందని అన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001
and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

## చైనా అణురహస్యాలు అమెరికాకు లీక్.. టాప్ జనరల్‌పై విచారణకు ఆదేశం



**హైదరాబాద్ పెన్ పవర్:** చైనా రాజకీయ, సైనిక వర్గాల్లో ఊహించని పరిణామం చోటుచేసుకుంది. ఆ దేశ అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌కు అత్యంత నమ్మకస్తుడిగా, సైన్యంలో అత్యున్నత హోదాలో ఉన్న జనరల్ జాంగ్ యూక్సియా (75)పై చైనా ప్రభుత్వం విచారణకు ఆదేశించింది.ఆయనపై అవినీతి ఆరోపణలే కాకుండా అత్యంత సున్నితమైన అణ్వాయుధ రహస్యాలను అమెరికాకు చేరవేరారన్న సంచలన ఆరోపణలు రావడం ఇప్పుడు అంతర్జాతీయంగా హాట్ టాపిక్ అయింది. వాల్ స్ట్రీట్ జర్నల్ కథనం ప్రకారం.. చైనా సెంట్రల్ మిలిటరీ కమిషన్ వైస్ ఛైర్మన్ హోదాలో ఉన్న జాంగ్ యూక్సియాపై అణ్వాయుధ కార్యక్రమానికి సంబంధించిన 'కోర్ టెక్నికల్ డేటా'ను అమెరికాకు లీక్ చేశారన్న ప్రధాన ఆరోపణ ఉంది. దీంతో పాటు సైనిక పదవుల కేటాయింపులో భారీగా లంచాలు తీసుకోవడం, సొంత వర్గాలను ఏర్పాటు చేయడం, సైనిక కొనుగోళ్లలో అవినీతికి పాల్పడటం వంటి తీవ్రమైన ఉల్లంఘనలపై ప్రభుత్వం అంతర్గత విచారణ జరుపుతోంది. ఈ పరిణామాల నేపథ్యంలో చైనాలో సైనిక తిరుగుబాటు జరిగిందంటూ సోషల్ మీడియాలో వార్తలు గుప్పుమన్నాయి. అధ్యక్షుడి భద్రతా దళాలకు, సైన్యానికి మధ్య ఘర్షణలు జరిగాయని.. వేలాది మంది సైనికులను అదుపులోకి తీసుకున్నారన్న వార్తలు వెలువడినా చైనా ప్రభుత్వం కానీ, పాశ్చాత్య నిఘా సంస్థలు కానీ వీటిని ధృవీకరించలేదు. అయితే షీ జిన్‌పింగ్ చేపట్టిన సైనిక ప్రక్షాళనలో భాగంగానే 2023 నుంచి ఇప్పటి వరకు 50 మందికి పైగా ఉన్నతాధికారులు పదవులు కోల్పోవడం గమనార్హం.

## భారత్‌లో అధ్యక్షుడి ఆకస్మిక పర్యటన.. పాకిస్థాన్‌కు షాకిచ్చిన యూఏఈ

**హైదరాబాద్ పెన్ పవర్:** గతవారం భారత్‌లో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ ఆకస్మిక పర్యటన దక్షిణాసియా భౌగోళిక రాజకీయ సమీకరణాలను మలుపుతిప్పింది.ముఖ్యంగా పాకిస్థాన్‌కు పరోక్షంగా ఎదురుదెబ్బ తగిలేలా చేసింది. షేక్ నహ్యాన్ మూడు గంటల పర్యటన తర్వాత.. ఇస్లామాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని నిర్వహించే ప్రణాళికను యూఏఈ రద్దు చేసుకుంది. ఈ ఒప్పందం ఆగస్టు 2025 నుంచి చర్చల్లో ఉంది. దీనిని పాక్ పత్రిక 'ది ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్' ధ్రువీకరించింది. ఈ ప్రాజెక్టుపై అబుదాబి ఆసక్తి కోల్పోవడం, కార్యకలాపాలను ఔట్‌సోర్స్ చేయడానికి స్థానిక భాగస్వామిని పేర్కొనడంలో విఫలం కావడంతో ఈ ప్రణాళికను నిలిపివేసినట్లు నివేదించింది. పాక్ మీడియా నివేదిక ఈ ఒప్పందం రద్దును రాజకీయ కారణాలతో ముడిపెట్టలేదు. అయితే, ఇది యూఏఈ, సౌదీ అరేబియా మధ్య పెరుగుతున్న విభేదాల నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. ఒకప్పుడు గల్ఫ్ దేశాల్లో అత్యంత సన్నిహిత మిత్రులుగా ఉన్న రియాద్, అబుదాబి.. యెమెన్‌లో ప్రత్యర్థి వర్గాలకు మద్దతు విషయంలో బహిరంగంగా విభేదిస్తున్నాయి. పాకిస్థాన్‌తో సౌదీ అరేబియా రక్షణ ఒప్పందం కుదుర్చుకుంది. అలాగే, టర్కీతో కలిసి 'ఇస్లామిక్ ఔయీ'ను ఏర్పాటు చేయాలని సౌదీ కోరుకుంటోంది. మరోవైపు, పాక్ సైనిక నైపుణ్యంపై సౌదీ ఆధారపడుతుండగా.. భారత్‌తో యూఏఈ కొత్త రక్షణ ఒప్పందాలు చేసుకుంది. దాదాపు నాలుగు దశాబ్దాల కిందట వరకు పాకిస్థాన్ అతిపెద్ద వాణిజ్య భాగస్వాములలో ఒకటిగా యూఏఈ ఉండేది. వివిధ రంగాల్లో వేలాది మంది పాకిస్థానీయులు పనిచేయడంతో విదేశీ మారక ద్రవ్యంకు కీలక వనరుగా ఉండేది. ఇరు దేశాలు రక్షణ, ఇంధనం, పెట్టుబడి ప్రాజెక్టులలో పరస్పరం సహకరించుకున్నాయి. కానీ, ఏళ్లు గడిచేకొద్దీ, పాకిస్థాన్‌లోని భద్రతా సమస్యలు, లైసెన్సింగ్ వివాదాలు, పాడుబడిన మౌలిక సదుపాయాల కారణంగా సంబంధాలు దెబ్బతిన్నాయి.

## మదురోపై దాడికి రహస్య ఆయుధం వినియోగం..

**హైదరాబాద్ పెన్ పవర్:** జనవరి 3న వెనుజులాపై మెరుపు దాడిచేసి, ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురోను అదుపులోకి తీసుకోడానికి 'ది డిస్కంబులేటర్ ' అనే రహస్య ఆయుధం ఉపయోగించామని, దాని సాయంతో ఆ దేశ సైనిక పరికరాలను స్తంభింపజేశామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. ఈ ఆయుధం గురించి తాను మాట్లాడటానికి అనుమతి లేదని, కానీ, ఇది వెనుజులా పరికరాలను 'పనిచేయకుండా చేసింది' అని ఆయన చెప్పారు. అంతేకాదు, రష్యా, చైనాలు రాకెట్లు ప్రయోగించడానికి ప్రయత్నించినా, అవి పనిచేయలేదని ట్రంప్ పేర్కొన్నారు. న్యూయార్క్ పోస్ట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. మదురో దంపతులు అరెస్ట్‌కు ముందు తనకు ఫోన్ చేసి, 15 నిమిషాలే టైమ్ ఇచ్చారని వెనుజులా తాత్కాలిక అధ్యక్షురాలు డెస్సీ రోడ్రిగ్జ్ మాట్లాడిన వీడియో బయటకు వచ్చిన కొద్ది గంటల్లోనే ట్రంప్ వ్యాఖ్యలు చోటుచేసుకోవడం గమనార్హం. డ్రగ్స్ మాఫియాలపై సైనిక దాడులు కొనసాగిస్తామని, మెక్సికోతో సహా ఉత్తర అమెరికా వరకు విస్తరిస్తామని కూడా ఆయన మరోసారి హెచ్చరించారు. 'వారి మార్గాలు మాకు తెలుసు. వారి ఇళ్లు తెలుసు. మేము వారిని కొడతాం' అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉద్ఘాటించారు. ఈ దాడులు ఎక్కడైనా జరగవచ్చని ఆయన సూచించారు. వెనుజులా అధ్యక్షుడు మదురోను డ్రగ్స్ అక్రమ వ్యాపార సామ్రాజ్యానికి అధినేతగా ట్రంప్ ఆరోపించిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉండగా, శుక్రవారం తూర్పు పసిఫిక్ మహాసముద్రంలో ఒక డ్రగ్స్ రవాణా పడవపై అమెరికా దాడి చేసింది. సెప్టెంబర్ నుంచి ఇలాంటివి కనీసం 36 దాడులు జరిగాయి, వీటిలో 117 మందికి పైగా మరణించారు.

## దక్షిణ కొరియా దిగుమతులపై సుంకాలు 25శాతానికి పెంపు

**హైదరాబాద్ పెన్ పవర్:** ఆటోలు, కలప మరియు ఫార్మాస్యూటికల్స్ సహా దక్షిణ కొరియా వస్తువులపై సుంకాలు పెంచనున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సోమవారం ప్రకటించారు. అమెరికాతో కుదుర్చుకున్న గత వాణిజ్య ఒప్పందానికి అనుగుణంగా దక్షిణ కొరియా వ్యవహరించడం లేదని ఆరోపించారు. తాజా పెంపుతో ఆ దేశంపై సుంకాలు 15శాతం నుండి 25శాతానికి చేరనున్నాయి. వారి ప్రత్యేక హక్కు అయిన మా చారిత్రక వాణిజ్య ఒప్పందాన్ని దక్షిణ కొరియా శాసనసభ అమలు చేయడం లేదని తన సోషల్ మీడియా ట్రూత్‌లో పేర్కొన్నారు. టారిఫ్‌ల పెంపు గురించి ముందస్తుగా తమకు తెలియదని దక్షిణ కొరియా అధ్యక్ష కార్యాలయం వెల్లడించింది. ప్రస్తుతం కెనడాలో ఉన్న వాణిజ్య మంత్రి కిమ్ జంగ్-క్వాన్, అమెరికా వాణిజ్య కార్యదర్శి హోవార్డ్ లుట్నిక్‌తో ఈ అంశంపై చర్చలు జరిపేందుకు వాషింగ్టన్ వెళ్లనున్నారని ఒక ప్రకటనలో పేర్కొంది. అమెరికా మరియు దక్షిణ కొరియా వాణిజ్యం మరియు భద్రతా ఒప్పందాన్ని కుదుర్చుకున్న కొన్ని నెలల తర్వాత, ఉద్రిక్త చర్చలు ముగిసిన అనంతరం ట్రంప్ నుండి ఈ ప్రకటన వెలువడటం గమనార్హం. గతేడాది అక్టోబర్‌లో ట్రంప్ దక్షిణ కొరియా అధ్యక్షుడు లీజే మ్యూంగ్‌తో సమావేశమైన తర్వాత ఈ ఒప్పందం ఖరారైంది. అమెరికా సుంకాల తగ్గింపులతో పాటు దక్షిణకొరియా పెట్టుబడి వాగ్దానాలను కూడా చేర్చింది. అయితే ఈ ఒప్పందానికి దక్షిణకొరియాలో చట్టపరమైన అవరోధం ఎదురవుతోంది. అమెరికాకు దక్షిణకొరియా ఎగుమతుల్లో ఆటో పరిశ్రమ 27శాతం వాటాను కలిగి ఉంది. ఇది దేశం యొక్క కార్ల ఎగుమతుల్లో సుమారు సగం ఉంటుంది.

# సమ్మక్క సారలమ్మలకు సబ్బినాటితో అనుబంధం

**హైదరాబాద్ పెన్ పవర్:** దేశ మాతృ గౌరవాన్ని కాపాడేందుకు ప్రాణాలను సైతం తృణ ప్రాయంగా విడిచి పెట్టిన అమర వీరులను ఆరాధించే సత్సంప్రదాయం హైందవ సంస్కృతిలో ఉంది. సమున్నత ఆశయ సాధనకోసం జీవితాలను త్యాగం చేసిన సమ్మక్క, సారలమ్మలను దైవాంశ సంభూతులుగా ఉత్తర తెలంగాణ జానపదులు ఆరాధ్య దైవాలుగా కొలవడం సదాచారంగా మారింది. దాదాపు 900 సంవత్సరాల చారిత్రక నేపథ్యం కలిగిన వన దేవతల జాతర పూర్తిగా గిరిజన సాంప్రదాయంలోనే సాగుతుంది. అయితే గిరిజనులే కాక, గిరిజనే తరులు సైతం గద్దెలెక్కిన దేవతల ను కొలవడం వంశపారం పర్య ఆచరణగా కొనసాగుతున్నది. కాకతీయులు మొదట సబ్బినాడు (కరీంనగర్) లోనే రాజ్యము చేసి, చాళుక్యుల దయచే అనుమ కొండను సంపాదించారనే భావనకు, ప్రస్తుత జగిత్యాల జిల్లాలోని పొలవాసలో ఏకశిలాదేవి కాకతీ యుల కులదైవం మందిరం ఆనాడు ఉండడం ఊతమిస్తున్నది. కాకతీయులలో మూడవ రాజైన రెండవ బేతరాజు, మహా మండలేశ్వర మేడరాజుకు సామంతుడని శాసనాధారులున్నాయి. జగిత్యాల జిల్లాలో ఆర్వెల్లి (ఆరువేల గ్రామం)లో నేటికీ ఎత్తైన ఆర్వెల్లి నాయకమ్మ విగ్రహం కలిగి, ఏటా జాతర జరుగు తున్నది. బేతరాజు సబ్బి సహస్రం (ఆరువేల నాడు)ను పాలించాడని చరిత్రకారుల భావన. బేతరాజు తర్వాత రెండవ ప్రోల రాజు రాజై, జగిత్యాల సమీప పొల వాస రాజ్యాన్ని ఏలే మేడరాజును గెల్చి, సామంతునిగా నిలిపాడని, అలాగే మంత్రకూటపు (మంథెన) రాజైన గుండె రాజును గుండారం వద్ద ఓడించి, అవమాన పరిచాడని, గుండెరాజు, మేడరాజు అన్నదమ్ము లని పరిశోధనలు జరిగాయి. ప్రోలుని తర్వాత రాజైన కాకతీయ రుద్రుడు నగునూరుపై దండెత్తి దొమ్మ రాజును ఓడించాక, పొలవాసపై దండెత్తగా, మేడరాజు పారిపోగా, హుస్నాబాద్ సమీప ఆకునూరుకు చేరుకుని, మూల సైనిక బలంతో మైళగి దేవుని కళ్యాణి వరకు తరిమిన క్రమంలో, రుద్రరాజు స్వతంత్రుడైన సందర్భం లో, యావదాంధ్రదేశం రుద్రుని పాలన కిందకు 1162లో వచ్చినట్లు చరిత్రకారులు తెలుగు ప్రజలందరిని ఒక్కటిగా చేసిన సంవత్సరం గా గుర్తించారు. మేడరాజు తమ్ముడగు ఏడెరాజు వేయించిన శాసనం రామగుండం వద్ద లభించుటచే ఏడెరాజు ఆప్రాంత సామంతుడుగా ఉండినట్లు అభిప్రాయాలున్నాయి. గణపతి దేవుని కాలాన కరీంనగర్ జిల్లా మొత్తం సామంత పల్లవుల పాలనలో ఉండెనని తెలుస్తున్నది. గణపతి దేవుని తర్వాత రుద్రమ సింహాస నమెక్కింది. కాకతీయు లలో చివరివాడు ప్రతాప రుద్రుడు. స్థానిక కథనాల ప్రకారం పొలవాస ను పాలించిన మేడరాజు ఏకైక పుత్రిక సమ్మక్కను తన మేనల్లుడైన మేడారం పాలకుడగు పగిడిద్దరాజు తో వివాహం జరిపించాడు. వారికి సారలమ్మ నాగులమ్మ, జంపన్న అనే సంతానం కలిగారు. ప్రతాప రుద్రుడు పొలవాసపై దండెత్తగా, మేడరాజు పోరిపోయి, పగిడిద్ద రాజుకు ఆశ్రయుడైనట్లు, పడిగిద్ద రాజుపై ఆగ్రహించిన ప్రతాప రుద్రుడు మాఘ పౌర్ణమినాడు మేడారం పై దండెత్తినట్లు, మేడ రాజు, పగిడిద్ద రాజు, సారలమ్మ, నాగులమ్మ, గోవిందరాజు యుద్ధంలో వీరస్వర్గం పొందినట్లు, సమ్మక్క సైతం కాకతీయలతో వీరోచితంగా పోరుసల్పి, గిరిజన యుద్ధ తంత్రా న్ని ప్రదర్శించినట్లు ప్రచారంలో ఉంది. సమ్మక్క యుద్ధ భూమిలో కాకలు తీరిన కాకతీయుల సైన్యాన్ని ముప్పు తిప్పలు పెడుతుంది, వీరోచితంగా పోరాటం సాగించింది. గిరిజన మహిళ యుద్ధ నైపుణ్యానికి ప్రతాప రుద్రుడు ఆశ్చర్య చకితుడయ్యాడు. చివరికి శత్రువుల చేతిలో దెబ్బతిన్న సమ్మక్క రక్తపు ధారలతోనే యుద్ధ భూమి నుంచి నిష్క్రమించి చిలుక గుట్ట వైపు వెళుతూ మార్గ మధ్యంలోనే అదృశ్యమైంది. సమ్మక్కను వెదుక్కుంటూ వెళ్లిన అనుచరులకు ఆమె జాడ కనిపించలేదు, కానీ ఆ ప్రాంతములో ఒక పుట్ట దగ్గర పసుపు, కుంకుమలు గల భరిణె లభించింది. దాన్ని సమ్మక్కగా భావించి అప్పటి నుంచి రెండేళ్లకు ఒకసారి పెద్ద జాతర, అలాగే మినీ జాతర మాఘ శుద్ధ పౌర్ణమి రోజున అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. అవిభక్త కరీంనగర్ జిల్లాతో విడదీయరాని అనుబంధం, సంబంధం కలిగిన సమ్మక్క - సారలమ్మలకు అత్యధికంగా వనదేవతల గద్దెలున్నాయి. దేవాదాయ శాఖలో రిజిస్ట్రేషన్ అయినవి కరీంనగర్ జిల్లాలో 41 కాగా, వరంగల్ జిల్లాలో 12 ఉన్నాయి. ఆదిలాబాద్ లో వేళ్ళపై లెక్కించేవి కాగా, ఇతర జిల్లాలలో బహుస్వల్పం. మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను జనవరి 28 నుండి 31 వరకు నిర్వహించేందుకు కోసం అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క - సారలమ్మ జాతర ఘనంగా జరుగనుంది. జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన సమ్మక్క-సారలమ్మ మేడారం జాతరలో భాగంగా నాలుగు రోజులపాటు వివిధ కార్యక్రమాలను అర్చకులు నిర్వహించ నున్నారు. నాలుగు రోజులలో ఏరోజు ప్రత్యేకత ఆ రోజుకు ఉంది. ఉత్తర తెలంగాణ నుండి అధిక సంఖ్యాకులైన భక్తులు ఈ జాతరకు సనాతన సంప్రదాయ వారసత్వ ఆచారంలో భాగంగా క్రమం తప్పకుండా వెళ్లడం పరిపాటి. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేవిధంగా ప్రత్యేక ఏర్పాట్లను చేస్తున్నారు. జనవరి 28 నుంచి 31 వరకు జాతర నాలుగు రోజుల పాటు జరుగుతుంది. తొలి రోజు జనవరి 28న సాయంత్రం 6 గంటలకు కన్నెపల్లి నుంచి సారలమ్మను, గోవింద రాజు, పగిడిద్ద రాజులను గద్దెపైకి తీసుకు రావడంతో జాతర ప్రారంభం అవుతుంది. రెండో రోజు 29న సాయంత్రం 6 గంటలకు చిలకల గుట్ట నుంచి సమ్మక్క దేవతను గద్దె మీదకు తీసుకొస్తారు. 30న వన దేవతలకు భక్తులు తమ తమ మొక్కులను చెల్లించే కార్యక్రమం ఉంటుంది. 31న సాయంత్రం 6 గంటల సమయంలో సమ్మక్క, సారలమ్మ దేవతలు, గోవింద రాజు, పగిడిద్ద రాజు దేవుళ్ల వన ప్రవేశంతో జాతర ముగుస్తుంది.

# దేశం గర్వించదగ్గ అణు భౌతిక శాస్త్రవేత్త

**హైదరాబాద్ పెన్ పవర్:** రాజారామన్న, (జనవరి 28, 1925)–సెప్టెంబర్ 24, 2004) భారత అణు శాస్త్రవేత్త. భారతదేశం శాస్త్ర, సాంకేతిక రంగాలలో సంచలన విజయాలు సాధించడంలో, అద్భుతమైన ప్రగతిని సాధించడంలో కీలకపాత్ర వహించిన వారిలో డాక్టర్ రాజారామన్న ఒకరు. భారత దేశం అణుబాంబును తయారు చేయడంలో ఆయన కీలకపాత్ర పోషించారు. అణుశాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంలో అభివృద్ధి చెందిన దేశంగా మన దేశానికి గుర్తింపు తేవడంలో రామన్న పాత్ర అద్వితీయం. కర్ణాటకలోని మైసూర్లో 1925 జనవరి 28నాడు జన్మించిన రాజా రామన్న ప్రాథమిక విద్యాభ్యాసం మైసూర్ లోనే చేశారు. తరువాత బెంగళూర్, మద్రాసు నగరాలలో ఉన్నత విద్యాభ్యాసం చేసి లండన్లోని కింగ్స్ కాలేజి నుండి మాలిక్యులర్ ఫిజిక్స్ లో పిహెచ్.డి. చేశారు. 1949లో టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ లో ప్రొఫెసర్ గా రామన్న తన ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. అక్కడ సుప్రసిద్ధ శాస్త్రజ్ఞుడు, డా.హోమీ జహంగీర్ భాభా సహచర్యం రాజారామన్నను ఎంతగానో ప్రభావితం చేసింది. తారాపూర్ అణు విద్యుత్ కేంద్రం నిర్మాణ బాధ్యతలను డా. హోమీ భాభా డా.రాజా రామన్నకు అప్పగించారు. వాటిని రామన్న సమర్ధవంతంగా నిర్వహించారు. భారత ప్రభుత్వం హోమీ భాభా మరణం తరువాత అటామిక్ ఎనర్జీ కమిషన్ ఛైర్మన్ గా, అటామిక్ ఎనర్జీ డిపార్ట్ మెంట్ సెక్రటరీగా డా.రాజారామన్నను నియమించింది. 1972 నుండి 1978 వరకు, మళ్ళీ 1981 నుండి 1983 వరకు బాబా ఆటమిక్ రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్‌గా పనిచేశారు. 1978 నుండి 1981 వరకు, రక్షణ మంత్రికి శాస్త్రీయ సలహాదారు పదవిలో ఉన్నారు. ఇందిరా గాంధీ హయాంలో భారత దేశం 1974 మే 18 తేదీన జరిపిన అణు పరీక్ష అప్పట్లో ఒక సంచలనం. దాని వెనక రామన్న కృషి అసమానం. ఇందిరా గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు భారతదేశపు మొట్టమొదటి భూగర్భ అణు పేలుడులో రాజా రామన్న కీలక పాత్ర పోషించారు. అణు పేలుడు పరికరం తయారీకి వెళ్ళే వివిధ విభాగాలలో నైపుణ్యం ఉన్న అనేక బృందాలను ఆయన కలిసి తీసుకు వచ్చారు. రాజస్థాన్ ఎడారిలో పోఖ్రాన్ వద్ద జరిపిన ఈ అణు పరీక్ష ఫలితంగా అమెరికా, యూరోపియన్ దేశాలు ఇండియాపై ఆంక్షలు విధించాయి. ఇండియా పట్ల అణు అంటరాని తనాన్ని పాటించాయి. తాము ఒక పక్క అణ్వస్త్రాలను గుట్టలుగా పేర్చుకుంటూనే ఇండియాలాంటి మూడో ప్రపంచ దేశాలు అణ్వస్త్రాలు సమకూర్చు కోవడానికి వీలు లేదని శాసించాయి. భారత దేశ మొట్ట మొదటి అణు బాంబు నిర్మాణం దేశంలో కూడా రహస్యంగానే సాగింది. బాంబు రూపకల్పన, నిర్మాణం, పరీక్షలలో పాల్గొన్న 75 మంది శాస్త్రవేత్తలకు (బార్క్ అధిపతి రాజా రామన్న నాయకుడు) తప్ప భారత మంత్రులకు ఎవరికీ బాంబు నిర్మాణం అవుతున్న సంగతి తెలియదు. శాస్త్రవేత్తలు కాకుండా భారత ప్రధాని ఇందిరాగాంధి, ఆమె సలహాదారు మరియు అప్పటి మాజీ ప్రిన్సిపల్ కార్యదర్శి పి.ఎన్.హక్సర్, అప్పటి ప్రిన్సిపల్ కార్యదర్శి డి.పి.ధర్ లకు తప్ప రక్షణ మంత్రికి కూడా బాంబు సంగతి తెలియదు. 1972 సెప్టెంబరులో బార్క్ సందర్శించిన ఇందిర నోటిమాటతో బాంబు నిర్మాణానికి, పరీక్షకు ఆదేశాలు ఇచ్చారని భావించ బడింది. 1997లో డాక్టర్ రాజా రామన్న స్వయంగా పోఖ్రాన్ లో పేల్చింది అణు బాంబే అని చెప్పేవరకూ అధికారికంగా దాని గురించి తెలియక పోవడం గమనార్హం. 1989 టాటాల ప్రోత్సాహం, ఫ్రాన్స్ నుండి ఆర్థిక సహకారం అందడం వలన డా. రాజారామన్న బెంగుళూర్ లో పరిశోధన సంస్థను స్థాపించారు. రామన్న చేసిన అసమాన కృషికి గుర్తింపుగా పద్మశ్రీ (1968), పద్మభూషణ్ (1973), పద్మ విభూషణ్ (1975) అవార్డులు రామన్నను వరించాయి. 2004, సెప్టెంబర్ 24 న మరణించారు.

# బ్రిటిష్ పాలకుల సింహస్వప్నం

**హైదరాబాద్ పెన్ పవర్:** లాలా లజపతిరాయ్ జీవితం భారత స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో ఒక మైలు రాయి. ఆనాటి భారతీయులను ఎందరినో ఆయన భావాలు, త్యాగాలు ప్రభావితం చేశాయి. ఆయన పిలుపు దేశ ప్రజల గుండెలలో మారుమోగి, లక్షలాది మంది భారతీయులు స్వాతంత్ర్య ఉద్యమంలోకి దిగి, ఆ మహా యజ్ఞంలో సమిధలు కావడానికి ప్రేరణ కలిగించింది. కోట్లాది ప్రజలకు ఆరాధ్య దేవునిగా లాలాజీ పూజలు అందుకున్నారనడంలో అతిశయోక్తి లేదు. 'నేను మరణించవచ్చు, కాని నానుండి వెలువడే ప్రతి నెత్తురు చుక్క నుండి లక్షలాది స్వాతంత్ర్య సమరయోధులు ఉద్భవిస్తారు' అని ప్రకటించారు. లాలా మాట నిజం అయింది. అయన మరణానంతరం స్వాతంత్ర్యోద్యమం మరింతగా విస్తృతం అవుతుందని తెలిసిన భవిష్యత్ దర్శకుని జీవితం భారతీయులకు స్ఫూర్తిదాయకం. స్వదేశీ ఉద్యమం, ఆర్య సమాజాన్ని, అతివాద రాజకీయాలను సమన్వయ పరచిన భారత జాతీయ అగ్ర నాయకులలో లాలా లజపతిరాయ్ ఒకరు. ఒకే భావాలు కలిగిన స్వాతంత్ర్య సమర యోధులైన లాలా లజపత్ రాయ్, బాలగంగాధర తిలక్, బిపిన్ చంద్రపాల్ లను "లాల్ బాల్ పాల్" అని పిలిచేవారు. లాలా లజపత్ రాయ్ (జనవరి 28, 1865 – నవంబరు17, 1928) పంజాబ్ రాష్ట్రం మోఘా జిల్లా ధుడీకె గ్రామంలో జన్మించారు. భారత స్వతంత్ర సంగ్రామంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ధీరులలో ఒకరిగా చిరస్థాయిగా నిలిచి పోయారు. ఆయన "పంజాబ్ కేసరి" బిరుదాంచితులు అయినారు. అయన పంజాబ్ నేషనల్ బ్యాంకు, లక్ష్మి ఇన్సూరెన్స్ కంపెనీల స్థాపకుడు. లాహోర్‌లో న్యాయవిద్య అభ్యసిస్తున్నప్పుడు స్వాతంత్ర్యోద్యమం వైపు దృష్టి సారించారు. అదే సమయంలో స్వామి దయానంద సరస్వతి భావాలవైపు మొగ్గు చూపారు. 1877లో లాగోర్ ఆర్యసమాజ్ సభ్యుడిగా ఉంటూనే ఆర్య గెజిట్‌కు సంపాదకత్వం వహించారు. 1888, 1889 లలో జరిగిన జాతీయ కాంగ్రెస్ వార్షిక సమావేశాలలో ఆయన ప్రతినిధిగా పాల్గొన్నారు. ఆ తర్వాత 1892లో హైకోర్టులో న్యాయవాదిగా లాహోర్ కు వెళ్లారు. 1885వ సంవత్సరంలో ఒక ప్రభుత్వ కళాశాల నుండి రెండవ తరగతి న్యాయవాద పరీక్షలో ఉత్తీర్ణులై హిస్సార్ లో న్యాయవాద వృత్తి ప్రారంభించారు. ఆ తర్వాత 1892లో లాహోర్ కు మకాం మార్చారు. భారత జాతీయ కాంగ్రెస్ లోని ప్రముఖ నాయకులలో లాలా లజపతిరాయ్ ఒకరిగా గుర్తింపు పొందారు. 'స్వేచ్ఛ అనేది అభ్యర్థించడం నుంచి రాదు, కానీ అది పోరాడాలి' అనే బాల గంగాధర్ తిలక్, బిపిన్ చంద్ర పాల్ ల అభిప్రాయాలతో ఆయన ఏకీభవించారు. అలా భారత జాతీయ కాంగ్రెస్‌లో ప్రవేశించి 1920లో కలకత్తాలో జరిగిన ప్రత్యేక సమావేశానికి అధ్యక్షులుగా ఎన్నికైనారు. 1921లో "సర్వెంట్స్ ఆఫ్ పీపుల్స్ సొసైటి" పేరుతో స్వచ్ఛంద సంస్థను నెలకొల్పారు. జాతీయోద్యమంలో "పంజాబ్ కేసరి"గా పేరు పొందారు. "ఆర్య సమాజం నా తల్లి, వైదిక ధర్మం నా తండ్రి" అంటుండే వారు ఆయన. బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో లాలా కూడా పాల్గొన్నారని, ఆయనతో పాటు సురేంద్ర నాథ్ బెనర్జీ, బిపిన్ చంద్ర పాల్, అరవింద్ ఘోష్ లతో కలిసి బెంగాల్ తదితర ప్రాంతాల్లో ప్రజలను ఏకం చేసి స్వదేశీ ఉద్యమాన్ని ఉధృతం చేశారని చరిత్ర చేపుతున్నది. భారత దేశానికి స్వాతంత్ర్యం రావడానికి ఆయన తన పూర్తి శక్తిని వినియోగించారు. చివరికి న్యాయవాద వృత్తిని కూడా వదులుకున్నారు. సైమన్ కమిషన్ లో భారతీయ ప్రతినిధి ఎవరూ లేని అంశం భారతీయుల ఆగ్రహానికి ఆజ్యం పోయగా, ఆ తర్వాత దేశ వ్యాప్తంగా నిరసనలు మొదలైన నేపథ్యంలో లాలా లజపతిరాయ్ నిరసనలో ముందున్నారు. పోలీసు సూపరింటిండెంట్ జేమ్స్ ఎ. స్కాట్ కవాతును ఆపడానికి లాఠీచార్జి చేయాలని ఆదేశించారు. జేమ్స్ స్కాట్ బ్రిటిష్ పోలీసు ఉన్నతాధికారి విచక్షణ రహితంగా కసిగా, ఆవేశంగా లాఠీ దెబ్బలతో ఛాతీపై కొట్టాడు. 'ఇవాళ నా గుండెల మీద పడిన లాఠీ దెబ్బలు బ్రిటిష్ సామ్రాజ్య శవపేటికకి చివరిగా కొట్టిన మేకులవుతాయి.' అని ఆ సందర్భంగా లజపతి రాయ్ అన్న మాటలు. "అమాయక పౌరుల మీద దాడులకు దిగే ప్రభుత్వానికి నాగరిక ప్రభుత్వమని చెప్పుకునే హక్కు లేదు. అలాంటి ప్రభుత్వాలు ఎక్కువ కాలం కొనసాగలేవు!' అంటూ గర్జింపుతో స్వాతంత్ర్య పోరాట చరిత్రలో పంజాబ్ సింహమంటూ కీర్తి పొందిన లాలా లజపతిరాయ్ ఒక సందర్భంలో అన్నమాటలివి. ఆ మాటలు ఆయన కన్నుమూసిన రెండు దశాబ్దాలకు నిజమైనాయి. ఈ సంఘటనలో లజపతి రాయ్ తీవ్రంగా గాయపడి 1928 నవంబర్ 17న గుండె పోటుతో మరణించారు.

# ఐసిఇ దాడులు క్రూరం, అమానవీయం



**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికా ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఐసిఇ) ఏజెంట్లు చేస్తున్న దాడులు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని న్యూయార్క్ మేయర్ జోహ్రాన్ మమ్దానీ విమర్శించారు. ఐసిఇ కార్యకలాపాలను క్రూరమైనవి, అమానవీయమైనవిగా ఖండించారు. ఇలాంటి కార్యకలాపాలు జరగకుండా చూడాలని మమ్దానీ పిలుపునిచ్చారు. ఎబిసి న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మమ్దానీ ఈ విషయాలను తెలిపారు. ఐసిఇను పూర్తిగా రద్దు చేయాలని మమ్దానీ తన పిలుపును పునరుద్ఘాటించిన ఒక రోజు తరువాత, అంటే ఆదివారం ఇంటర్వ్యూ ప్రసారమయింది. కొన్ని రోజుల క్రితం నర్సు, 37 ఏళ్ల అలెక్స్ ప్రెట్టిను ఐసిఇ ఏజెంట్లు కాల్చిచంపిన తరువాత అమెరికా వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో మమ్దానీ ఈ వ్యాఖ్యలు చేశారు. దీనికి ముందు కొన్ని వారాల క్రితం కూడా 37 ఏళ్ల రెనీ నికోల్ గుడ్‌ను ఐసిఇ అధికారి జోనాథన్ రాస్ కాల్చి చంపాడు.

ఈ ఘటననపై కూడా విస్తృత నిరసనలు జరిగాయి. ఐసిఇ, అమెరికా కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ (సిబిపి) అనేవి డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ కింద ప్రత్యేక ఏజెన్సీలుగా పనిచేస్తాయి. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వాల కన్నా అమెరికా అధ్యక్షుడి కన్నుసనల్లో తమ విధులను నిర్వహిస్తాయి.

## భారత మార్కెట్లోకి కొత్త రెనాల్ట్ డస్టర్ రీ-ఎంట్రీ



**హైదరాబాద్ పెన్ పవర్:** దేశీయ కార్ల ప్రియులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఎస్‌యూవీ డస్టం మోడల్ తిరిగి భారత మార్కెట్లోకి రీ-ఎంట్రీ ఇచ్చింది. ప్రముఖ కార్ల తయారీ సంస్థ రెనాల్ట్ సోమవారం ఈ కారును విడుదల చేసింది. భారత వాహన మార్కెలో ఎస్‌యూవీ మోడళ్లకు క్రేజ్ తీసుకొచ్చిన ఈ కారు తయారీ 2022లో ఆగిపోయింది. అయితే, అప్పటి నుంచి కార్ల ప్రియులు ఈ కారు కోసం వేచి చూస్తున్నారు. కొంత విరామం తర్వాత ఎట్టకేలకు లాంచ్ అయిన డస్టర్ మోడల్ కోసం రూ. 21,000 ప్రీ-బుకింగ్ చెల్లించి సొంతం చేసుకోవచ్చని కంపెనీ వెల్లడించింది. మార్చి నాటికి దీని అధికారిక ధరలను ప్రకటిస్తామని, ఏప్రిల్ రెండో వారం తర్వాత నుంచి డెలివరీ ప్రారంభమయ్యే అవకాశం ఉందని తెలిపింది. భారత్‌లో తొలిసారిగా డస్టర్ స్ట్రాంగ్ హైబ్రిడ్ ఆప్షన్‌ను పరిచయం చేస్తోంది. కనెక్టివిటీ కోసం ఇన్-బిల్ట్ గూగుల్ అసిస్టెంట్ ఉంటుందని రెనాల్ట్ గ్రూప్ ఇండియా సీఈఓ స్టీఫెన్ డెబ్లైస్ అన్నారు. ఈ కారు ఏడేళ్ల వారెంటీతో వస్తుందని, టర్బో రిమ్‌ల డెలివరీ ఏప్రిల్ నుంచి మొదలవుతాయని, హైబ్రిడ్ వేరియంట్లు దీపావళి నాటికి అందిస్తామని ఆయన వివరించారు. డస్టర్ రీ-ఎంట్రీ ద్వారా దేశీయ మార్కెట్లో ఇప్పటికే ఉన్న హ్యూండాయ్ క్రెటా, మారుతీ సుజుకి విక్టోరిస్, టయోటా హైరైడర్, టాటా సియెరా లాంటి మోడళ్లకు గట్టి పోటీ ఉండనుంది.

## పీఎం ఈ-డ్రైవ్ సబ్సిడీ పొడిగించాలని కోరుతున్న ఈవీ టూ-వీలర్ కంపెనీల



**హైదరాబాద్ పెన్ పవర్:** దేశీయ ఎలక్ట్రిక్ టూవీలర్ తయారీ కంపెనీలు కేంద్ర ప్రభుత్వం ముందు కీలక ప్రతిపాదన చేశాయి. ఈవీ విక్రయాలను ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన పీఎం ఈ-డ్రైవ్ పథకం కింద అందించే సబ్సిడీలను పొడిగించాలని కోరాయి. ఈ పథకం మార్చితో ముగియనున్న నేపథ్యంలో కంపెనీ ఈ మేరకు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశాయి. ఈవీ విభాగంలో సబ్సిడీలను కొనసాగించడం వల్ల కొనుగోలుదారులు, ముఖ్యంగా తక్కువ ధరలో కొనాలని భావించే వారికి సహాయపడుతుందని కంపెనీ చెబుతున్నాయి. దేశవ్యాప్తంగా ఈవీలకు అధిక గిరాకీ ఉన్నప్పటికీ, సబ్సిడీ ఆగిపోవడం వల్ల అమ్మకాలపై ప్రభావం ఉండొచ్చని భావిస్తున్నాయి. ఫలితంగా భవిష్యత్తులో పెట్టుబడులపై ఒత్తిడి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.సబ్సిడీల కారణంగా మొదటిసారి వాహన కొనే చాలామంది పెట్రోల్ వాహనాల కంటే ఎలక్ట్రిక్‌కే ఎక్కువగా ఎంచుకున్నారని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. సబ్సిడీలు తొలగిస్తే, ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల ఆన్-రోడ్ ధర రూ. 6,000 నుంచి రూ. 12,000 వరకు పెరుగుతాయి. ఈ పెరుగుదల వల్ల కొందరు కస్టమర్లు పెట్రోల్ వాహనాలను కొనేందుకు ఇష్టపడతారని కంపెనీలు వివరించాయి. బ్యాటరీలు, నియంత్రణ ఖర్చులు ఇప్పటికే ఎక్కువగా ఉన్నందున తాము ఈ ఖర్చును భరించలేమని చెబుతున్నాయి. ఫ్యాక్టరీలు, డీలర్‌షిప్‌లు, స్థానిక తయారీకి తగినట్టు ఈ ఏడాది పాలసీ పరంగా మద్దతుండాలని కంపెనీ వెల్లడించాయి.

## భారత్‌లో డ్రీమ్‌లైనర్‌లకు మంచి భవిష్యత్తు




**హైదరాబాద్ పెన్ పవర్:** ఒకేసారి 200-300 మంది ప్రయాణికులను, నాన్‌స్టాప్‌గా 15,000 కిలోమీటర్ల దూరంలోని ప్రాంతాలకు చేరవేయగలిగే పెద్ద విమానం డ్రీమ్‌లైనర్ (బోయింగ్ 787) లకు భారత్‌లో మంచి భవిష్యత్ ఉందని, రాబోయే రోజుల్లో మరిన్ని ఆర్డర్లు వచ్చే అవకాశం ఉందని అమెరికా విమాన తయారీ సంస్థ బోయింగ్ అంచనా వేసింది. సమీప భవిష్యత్తులో కంపెనీ మంచి వృద్ధి సాధించనుందని బోయింగ్ ఇండియా, దక్షిణాసియా అధ్యక్షుడు సలీల్ గుప్తే తెలిపారు. భారత్- అమెరికా మధ్య టారిఫ్ ఉద్రిక్తతలు కొనసాగుతున్నా.. భారత ఏరోస్పేస్ రంగ పారిశ్రామికీకరణ లక్ష్యంగా ఇరు దేశాలు ముందుకు వెళ్తున్నాయని అన్నారు. స్వల్పకాలిక సవాళ్లలో కొన్నింటిని అధిగమిస్తామనే ధీమాను సలీల్ వ్యక్తం చేశారు. గత ఏడాది జూన్‌లో అహ్మదాబాద్ నుంచి లండన్‌కు వెళ్తున్న ఎయిరిండియా డ్రీమ్‌లైనర్ విమానం ప్రమాదానికి గురై, వందల మంది మరణించిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) దర్యాప్తు జరుపుతోందని, త్వరలోనే నివేదిక వెలువడచ్చని పేర్కొన్నారు. బోయింగ్ 787 విమానాలను మనదేశంలో ఎయిరిండియా సొంతంగా నిర్వహిస్తోంది. ఎయిరిండియా చేతిలో మొత్తం 33 డ్రీమ్‌లైనర్‌లు ఉన్నాయి. ఇందులో 26 సంస్థకు చెందిన బీ787-8 మోడళ్లు కాగా, విస్తారా నుంచి ఆరు బీ787-9 విమానాలు, ఒక కొత్త విమానం ఉన్నాయి. 2022 జనవరిలో ఎయిరిండియా ప్రైవేటీకరణ జరిగిన తర్వాత, వచ్చేనెల 1న సరికొత్త డ్రీమ్‌లైనర్ వాణిజ్య కార్యకలాపాలను ఎయిరిండియా ప్రారంభించనుంది. నార్స్ అట్లాంటిక్ ఎయిర్‌వేస్ నుంచి లీజుకు తీసుకున్న కొన్ని డ్రీమ్‌లైనర్‌లను ఇండిగో నిర్వహిస్తోంది.

## వాట్సప్ సంభాషణలను మెటా చదవగలదు..!




**హైదరాబాద్ పెన్ పవర్:** మెరుగైన సేవలు అందించడంలో భాగంగా ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సప్ ఎప్పటికప్పుడు కొత్త ఫీచర్లు తీసుకొస్తుంటుంది. యూజర్ల డేటా ఎక్కడా లీక్ కాకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకుంటూ ఉంటుంది. వాట్సప్‌లో గోప్యత విషయంలో అంతర్జాతీయ వాట్సప్ వినియోగదారుల బృందం యూఎస్ కోర్టును ఆశ్రయించింది. వాట్సప్ మాతృ సంస్థ మెటా వినియోగదారుల ఎండ్-టు-ఎండ్ ఎన్‌క్రిప్షన్ సందేశాలను చదవగలదని పేర్కొంది. యాప్‌లో ఈ ఫీచర్ ఉన్నప్పటికీ మెటా ఉద్యోగులకు ప్రైవేట్ సందేశాలను యాక్సెస్ చేసే అవకాశం ఉంటుందని ఆరోపించింది. మెటా ఉద్యోగులు తమ ఇంజినీర్ బృందానికి 'టాస్క్' అనే సందేశాన్ని పంపగానే వారు వినియోగదారుల ఐడీ నుంచి సందేశాలు చూసేలా కంపెనీ యాక్సెస్ ఇస్తుందని అంతర్జాతీయ వాట్సప్ వినియోగదారుల బృందం దావాలో పేర్కొంది. వారు యూజర్ల సందేశాలను ఎందుకు చూడాలనుకుంటున్నారనే విషయాలను కూడా మెటా పరిశీలించిందని తెలిపింది. ఈ విషయంపై అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కో కోర్టులో మెటా కంపెనీపై దావా వేసింది. తమను మోసం చేసినందుకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేసింది. అయితే ఈ వాదనలకు ఎటువంటి ఆధారాలు సమర్పించలేదు. అంతర్జాతీయ వాట్సప్ వినియోగదారుల బృందం చేస్తున్న ఆరోపణలను మెటా కొట్టిపడేసింది. వాట్సప్‌లో ఎండ్-టు-ఎండ్ ఎన్‌క్రిప్షన్ మెసేజీలు పంపేవారు.. అందుకొనేవారు మాత్రమే సందేశాలను చదవగలరని పేర్కొంది. ఎన్‌క్రిప్షన్ కీలు వినియోగదారుల పరికరాల్లోనే ఉంటాయి కాబట్టి వాటిని డీక్రిప్ట్ చేయడం సాధ్యం కాదని వెల్లడించింది. యూజర్ల గోప్యతను దృష్టిలోపెట్టుకొనే ఎండ్-టు-ఎండ్ ఎన్‌క్రిప్షన్ ఫీచర్‌ను తీసుకువచ్చినట్లు తెలిపింది.

## టాక్స్ రిబేట్ అంటే ఏంటి? టాక్స్ సున్నా ఎలా చేసుకోవచ్చు




**హైదరాబాద్ పెన్ పవర్:** 2026 బడ్జెట్‌కు ముందు భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈసారి ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 87ం కింద లభించే ఆదాయపు పన్ను రిబేటుపై ఈసారి కూడా ఆశలు పెట్టుకున్నారు. ప్రస్తుతం కొత్త ఆదాయపు పన్ను విధానం కింద 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి లేదా 2026-27 అసెస్‌మెంట్ ఇయర్‌కు సంబంధించి టాక్స్ రిబేట్ రూ. 60 వేలుగా ఉంది. అంటే.. ఇక్కడ రూ. 12 లక్షల వరకు ఆదాయం ఉన్న వారికి టాక్స్ రిబేట్ కింద పన్ను చెల్లించాల్సిన అవసరం ఉండదు. ఇప్పుడు ఈ పరిమితిని మరింత పెంచాలనే డిమాండ్ వినిపిస్తోంది. లేదా నిబంధనల్ని మరింత సులభతరం చేయాలని నిపుణులు కోరుతున్నారు. అసలు టాక్స్ రిబేట్ అంటే ఏంటి.. పాత లేదా కొత్త పన్ను విధానాల్లో ఇదెలా పనిచేస్తుంది. ఇక్కడ టాక్స్ రిబేట్ అనేది ప్రభుత్వం.. పన్ను చెల్లింపుదారులకు ఇచ్చే రాయితీ అని చెప్పొచ్చు. ఇక్కడ ఈ రాయితీని.. చెల్లించాల్సిన మొత్తం పన్ను నుంచి తగ్గించుకోవచ్చు. ఇన్‌కంటాక్స్ యాక్ట్ సెక్షన్ 87ం కింద ఈ రిబేటు లభిస్తుంది. ఇక్కడ ఆదాయం ఒక పరిమితి లోపు ఉంటే.. పైసా పన్ను చెల్లించాల్సిన అవసరం ఉండదు. భారతదేశంలో నివసించే వారికి మాత్రమే ఇది వర్తిస్తుంది. ఔఖీఎ లు లేదా హిందూ అవిభాజ్య కుటుంబాలు, కంపెనీలకు ఈ రిబేటు వర్తించదు. ఇంకా క్యాపిటల్ గెయిన్స్ వంటి ప్రత్యేక రేట్లు వర్తించే ఆదాయంపై ఈ రిబేటు వర్తించదు. ఇప్పుడు పాత లేదా కొత్త పన్ను విధానాల్లో ఈ టాక్స్ రిబేట్ ఎంత ఉందో చూద్దాం. పాత పన్ను విధానంలో సెక్షన్ 87ం కింద టాక్స్ రిబేట్ రూ. 12,500 గా ఉంది. దీని ప్రకారం.. రూ. 5 లక్షల వరకు ఆదాయంపై టాక్స్ పడదన్నమాట. ఇంకా స్టాండర్డ్ డిడక్షన్ రూ. 50 వేలుగా ఉంది కాబట్టి వేతనజీవులు పాత పన్ను విధానం కింద రూ. 5.50 లక్షల వరకు టాక్స్ చెల్లించాల్సిన పని ఉండదు. ఇక్కడ టాక్స్ రిబేట్ ఇలా వర్తిస్తుందన్నమాట. ఆపైన ఆదాయం ఉంటే మాత్రం.. టాక్స్ శ్లాబుల్ని బట్టి చెల్లించాల్సి వస్తుంది. కొత్త పన్ను విధానంలో చూస్తే.. ఇప్పటివరకు టాక్స్ రిబేటు రూ. 25 వేల వరకు వర్తించేది.ం

ఇక్కడ ఈ టాక్స్ రిబేట్ ప్రకారం.. రూ. 7 లక్షల వరకు ఆదాయంపై పన్ను ఉండదు. స్టాండర్డ్ డిడక్షన్ రూ. 75 వేలుగా ఉండగా.. ఇక్కడ రూ. 7.75 లక్షల వరకు ఆదాయంపై పన్ను వర్తించదు. 2024-25 ఆర్థిక సంవత్సరం వరకు ఇది వర్తించగా.. 2025 బడ్జెట్‌లో కీలక మార్పులు చేశారు.

## అమెజాన్ ఉద్యోగులకు బిగ్ షాక్ రెండో విడతలో 16 వేల మందిపై వేటు!




**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రముఖ అంతర్జాతీయ ఈ-కామర్స్ సంస్థ అమెజాన్ మరోసారి తన ఉద్యోగుల పట్ల కఠిన నిర్ణయం తీసుకుంది. సంస్థలో కొనసాగుతున్న భారీ తొలగింపుల ప్రక్రియలో భాగంగా, రెండో విడతలో సుమారు 16,000 మంది ఉద్యోగులను తొలగించేందుకు సిద్ధమైంది. రేపటి నుంచే ఈ ప్రక్రియ ప్రారంభం కానుండటంతో టెక్కీలలో తీవ్ర ఆందోళన మొదలైంది. ఇప్పటికే గత అక్టోబర్ నెలలో 14,000 మందిని విధుల నుంచి తప్పించిన సంస్థ, తాజా నిర్ణయంతో మొత్తం 30,000 మందిని ఇంటికి పంపే ప్రణాళికను అమలు చేస్తోంది. గ్లోబల్ మార్కెట్‌లో నెలకొన్న ఆర్థిక అనిశ్చితి, నిర్వహణ వ్యయాలను తగ్గించుకోవాలనే లక్ష్యంతోనే అమెజాన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. 2023 సంవత్సరంలో కూడా ఈ సంస్థ దాదాపు 27,000 మంది ఉద్యోగులను తొలగించి ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. వరుసగా జరుగుతున్న ఈ పరిణామాలు కేవలం అమెజాన్ లోనే కాకుండా, మొత్తం ఐటీ రంగాన్నే కలవరపెడుతున్నాయి. లాభాల బాటలో పయనించేందుకు సంస్థలు మానవ వనరుల కోతను ప్రధాన మార్గంగా ఎంచుకోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

అమెజాన్ తీసుకున్న ఈ తాజా నిర్ణయం ఐటీ నిపుణుల భవిష్యత్తుపై నీలినీడలు కమ్ముకునేలా చేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా వివిధ విభాగాల్లో పనిచేస్తున్న అనుభవజ్ఞులైన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, మేనేజర్లు ఈ కోత ప్రభావానికి గురికానున్నారు. సంస్థ తన పునర్వ్యవస్థీకరణ ప్రక్రియలో భాగంగా మరింత సమర్థతను పెంచుకోవాలని చూస్తున్నప్పటికీ, ఉద్యోగుల్లో మాత్రం అభద్రతాభావం పెరిగిపోతోంది. ఒకవైపు సాంకేతిక విప్లవం కొనసాగుతున్నా, మరోవైపు ఉద్యోగాల కోత విధించడం ఐటీ ఇండస్ట్రీలోని ఒడిదుడుకులను స్పష్టం చేస్తోంది. ఈ భారీ లేఆఫ్స్ వార్త వినిపిస్తున్న తరుణంలో, అమెజాన్ భవిష్యత్తు వ్యూహాలు ఎలా ఉండబోతున్నాయనేది ఆసక్తికరంగా మారింది. ఆర్థిక సవాళ్లను ఎదుర్కోవడానికి కేవలం ఉద్యోగుల తొలగింపు మాత్రమే పరిష్కారం కాదని, కొత్త ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. ఏదేమైనా, రేపటి నుంచి ప్రారంభం కాబోయే ఈ తొలగింపుల ప్రక్రియ ఎంతో మంది కుటుంబాలలో చీకట్లు నింపనుంది. ఈ పరిణామం రాబోయే రోజుల్లో ఇతర టెక్ దిగ్గజాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందో వేచి చూడాలి.

## చైనా అణురహస్యాలు అమెరికాకు లీక్.. టాప్ జనరల్‌పై విచారణకు ఆదేశం



**హైదరాబాద్ పెన్ పవర్:** చైనా రాజకీయ, సైనిక వర్గాల్లో ఊహించని పరిణామం చోటుచేసుకుంది. ఆ దేశ అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌కు అత్యంత నమ్మకస్తుడిగా, సైన్యంలో అత్యున్నత హోదాలో ఉన్న జనరల్ జాంగ్ యూక్సియా (75)పై చైనా ప్రభుత్వం విచారణకు ఆదేశించింది.ఆయనపై అవినీతి ఆరోపణలే కాకుండా అత్యంత సున్నితమైన అణ్వాయుధ రహస్యాలను అమెరికాకు చేరవేరారన్న సంచలన ఆరోపణలు రావడం ఇప్పుడు అంతర్జాతీయంగా హాట్ టాపిక్ అయింది. వాల్ స్ట్రీట్ జర్నల్ కథనం ప్రకారం.. చైనా సెంట్రల్ మిలిటరీ కమిషన్ వైస్ ఛైర్మన్ హోదాలో ఉన్న జాంగ్ యూక్సియాపై అణ్వాయుధ కార్యక్రమానికి సంబంధించిన 'కోర్ టెక్నికల్ డేటా'ను అమెరికాకు లీక్ చేశారన్న ప్రధాన ఆరోపణ ఉంది. దీంతో పాటు సైనిక పదవుల కేటాయింపులో భారీగా లంచాలు తీసుకోవడం, సొంత వర్గాలను ఏర్పాటు చేయడం, సైనిక కొనుగోళ్లలో అవినీతికి పాల్పడటం వంటి తీవ్రమైన ఉల్లంఘనలపై ప్రభుత్వం అంతర్గత విచారణ జరుపుతోంది. ఈ పరిణామాల నేపథ్యంలో చైనాలో సైనిక తిరుగుబాటు జరిగిందంటూ సోషల్ మీడియాలో వార్తలు గుప్పుమన్నాయి. అధ్యక్షుడి భద్రతా దళాలకు, సైన్యానికి మధ్య ఘర్షణలు జరిగాయని.. వేలాది మంది సైనికులను అదుపులోకి తీసుకున్నారన్న వార్తలు వెలువడినా చైనా ప్రభుత్వం కానీ, పాశ్చాత్య నిఘా సంస్థలు కానీ వీటిని ధృవీకరించలేదు. అయితే షీ జిన్‌పింగ్ చేపట్టిన సైనిక ప్రక్షాళనలో భాగంగానే 2023 నుంచి ఇప్పటి వరకు 50 మందికి పైగా ఉన్నతాధికారులు పదవులు కోల్పోవడం గమనార్హం.

## భారత్‌లో అధ్యక్షుడి ఆకస్మిక పర్యటన.. పాకిస్థాన్‌కు షాకిచ్చిన యూఏఈ

**హైదరాబాద్ పెన్ పవర్:** గతవారం భారత్‌లో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ ఆకస్మిక పర్యటన దక్షిణాసియా భౌగోళిక రాజకీయ సమీకరణాలను మలుపుతిప్పింది.ముఖ్యంగా పాకిస్థాన్‌కు పరోక్షంగా ఎదురుదెబ్బ తగిలేలా చేసింది. షేక్ నహ్యాన్ మూడు గంటల పర్యటన తర్వాత.. ఇస్లామాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని నిర్వహించే ప్రణాళికను యూఏఈ రద్దు చేసుకుంది. ఈ ఒప్పందం ఆగస్టు 2025 నుంచి చర్చల్లో ఉంది. దీనిని పాక్ పత్రిక 'ది ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్' ధ్రువీకరించింది. ఈ ప్రాజెక్టుపై అబుదాబి ఆసక్తి కోల్పోవడం, కార్యకలాపాలను ఔట్‌సోర్స్ చేయడానికి స్థానిక భాగస్వామిని పేర్కొనడంలో విఫలం కావడంతో ఈ ప్రణాళికను నిలిపివేసినట్లు నివేదించింది. పాక్ మీడియా నివేదిక ఈ ఒప్పందం రద్దును రాజకీయ కారణాలతో ముడిపెట్టలేదు. అయితే, ఇది యూఏఈ, సౌదీ అరేబియా మధ్య పెరుగుతున్న విభేదాల నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. ఒకప్పుడు గల్ఫ్ దేశాల్లో అత్యంత సన్నిహిత మిత్రులుగా ఉన్న రియాద్, అబుదాబి.. యెమెన్‌లో ప్రత్యర్థి వర్గాలకు మద్దతు విషయంలో బహిరంగంగా విభేదిస్తున్నాయి. పాకిస్థాన్‌తో సౌదీ అరేబియా రక్షణ ఒప్పందం కుదుర్చుకుంది. అలాగే, టర్కీతో కలిసి 'ఇస్లామిక్ ఔయా'ను ఏర్పాటు చేయాలని సౌదీ కోరుకుంటోంది. మరోవైపు, పాక్ సైనిక నైపుణ్యంపై సౌదీ ఆధారపడుతుండగా.. భారత్‌తో యూఏఈ కొత్త రక్షణ ఒప్పందాలు చేసుకుంది.

దాదాపు నాలుగు దశాబ్దాల కిందట వరకు పాకిస్థాన్ అతిపెద్ద వాణిజ్య భాగస్వాములలో ఒకటిగా యూఏఈ ఉండేది. వివిధ రంగాల్లో వేలాది మంది పాకిస్థానీయులు పనిచేయడంతో విదేశీ మారక ద్రవ్యంకు కీలక వనరుగా ఉండేది. ఇరు దేశాలు రక్షణ, ఇంధనం, పెట్టుబడి ప్రాజెక్టులలో పరస్పరం సహకరించుకున్నాయి. కానీ, ఏళ్లు గడిచేకొద్దీ, పాకిస్థాన్‌లోని భద్రతా సమస్యలు, లైసెన్సింగ్ వివాదాలు, పాడుబడిన మౌలిక సదుపాయాల కారణంగా సంబంధాలు దెబ్బతిన్నాయి.

# గుడ్లు తినే సరైన పద్ధతి ఇదే

**హైదరాబాద్ పెన్ పవర్:** మనం తీసుకునే గుడ్లు శరీరానికి అనేక ప్రోటీన్లు, విటమిన్లు అందిస్తాయని చెబుతున్నారు. వాటిని తీసుకోవడంలో కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుందని అంటున్నారు. మరి నిజానికి గుడ్లు ఆరోగ్యానికి ఎంత వరకు మేలు చేస్తాయి? వాటిని తినే సరైన పద్ధతి ఏది? ఆరోగ్యంపై అవగాహన పెరుగుతున్న ఈ రోజుల్లో, గుడ్లు తినాలా వద్దా? అనే సందేహం చాలామందిలో ఉంటుంది. ఒకవైపు గుడ్లు ప్రోటీన్‌కు మంచి మూలమని చెబుతారు. మరోవైపు కొలెస్ట్రాల్ గురించి భయపడే వారు కూడా ఉన్నారు. అయితే, గుడ్లు ఆరోగ్యానికి మంచివే అయినప్పటికీ.. ఎన్ని తినాలి? ఎలా తీసుకోవాలి అనేది ముఖ్యమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మనం తీసుకునే గుడ్లు శరీరానికి అనేక ప్రోటీన్లు, విటమిన్లు అందిస్తాయని చెబుతున్నారు. వాటిని తీసుకోవడంలో కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుందని అంటున్నారు. మరి నిజానికి గుడ్లు ఆరోగ్యానికి ఎంత వరకు మేలు చేస్తాయి? వాటిని తినే సరైన పద్ధతి ఏది? గుడ్లలో ఉన్న పోషకాలు.. గుడ్లు తక్కువ ఖర్చుతో లభించే సంపూర్ణ పోషకాహారం అని పోషక నిపుణులు చెబుతున్నారు. గుడ్లలో ఉత్తమ నాణ్యత గల ప్రోటీన్, విటమిన్ ం, ఆ, ః12, ఐరన్, కాల్షియం, సెలీనియం, మెదడు ఆరోగ్యానికి అవసరమైన కోలిన్ వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందించడమే కాకుండా, కండరాల బలం, ఎముకల ఆరోగ్యం, రోగ నిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి.




గుడ్లలో కొలెస్ట్రాల్ ఉన్నప్పటికీ.. అది రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిని ఎక్కువగా పెంచదని తాజా పరిశోధనలు చెబుతున్నాయి. ఆరోగ్యంగా ఉన్న వ్యక్తులు రోజుకు ఒక గుడ్డు నుంచి మూడు గుడ్ల వరకు తినడం సాధారణంగా సురక్షితమేనని నిపుణులు సూచిస్తున్నారు. కొలెస్ట్రాల్‌పై భయం అవసరమా?.. గుడ్లలో కొలెస్ట్రాల్ ఉన్నప్పటికీ.. అది రక్తంలో చెడు కొలెస్ట్రాల్ (ఒఆఒ) స్థాయిని ఎక్కువగా పెంచదని తాజా పరిశోధనలు చెబుతున్నాయి. ఆరోగ్యంగా ఉన్న వ్యక్తులు రోజుకు ఒక గుడ్డు నుంచి మూడు గుడ్ల వరకు తినడం సాధారణంగా సురక్షితమేనని నిపుణులు సూచిస్తున్నారు. గుడ్లు తినే ఉత్తమ పద్ధతి ఏది?.. గుడ్లు ఎలా తింటామన్నదే ముఖ్యమని నిపుణులు అంటున్నారు. ఉడికించిన గుడ్లు (బాయిల్డ్ ఎగ్స్) ఆరోగ్యానికి అత్యుత్తమం అని చెబుతున్నారు. తక్కువ నూనెతో చేసిన పోచ్డ్ లేదా ఆమ్లెట్ కూడా మంచిదే. ఎక్కువ నూనె, వెన్నతో వేయించిన గుడ్లు తరచుగా తినకపోవడం మంచిదని సూచిస్తున్నారు. ఎవరికి జాగ్రత్త అవసరం?... డయాబెటిస్, గుండె సంబంధిత సమస్యలు లేదా అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారు గుడ్లను పరిమితంగా తీసుకోవాలని, అవసరమైతే వైద్యుడు లేదా పోషక నిపుణుల సలహా తీసుకోవాలని సూచిస్తున్నారు. ఎంత మోతాదులో తినాలి?... సాధారణంగా ఆరోగ్యంగా ఉన్నవారు రోజుకు 1-3 గుడ్లు లేదా వారానికి 9?12 గుడ్లు తీసుకోవచ్చు. శారీరక శ్రమ ఎక్కువగా చేసే వారు లేదా వ్యాయామం చేసే వారికి ప్రోటీన్ అవసరం ఎక్కువగా ఉండటంతో కొంచెం ఎక్కువగా తీసుకున్న ఆరోగ్యానికి వచ్చే సమస్యేం లేదని చెబుతున్నారు. అయితే, గుడ్లు ఆరోగ్యానికి మేలు చేస్తాయి కానీ అవి సమతుల్య ఆహారంలో భాగంగా ఉండాలి. కూరగాయలు, పండ్లు, ధాన్యాలతో పాటు గుడ్లను తీసుకుంటేనే పూర్తి ఆరోగ్య ప్రయోజనం పొందవచ్చు.

# తిన్న వెంటనే టీ తాగడం ప్రమాదకరమా..?

**హైదరాబాద్ పెన్ పవర్:** భోజనం పూర్తయిన వెంటనే టీ లేదా కాఫీ తాగడం ఒక అలవాటు. ముఖ్యంగా ఆఫీస్ బ్రేక్‌లలో లేదా ఇంట్లో భోజనం తర్వాత "ఒక కప్పు టీ అయితే చాలు" అనుకునేవారు ఎక్కువే. కానీ, ఆరోగ్య నిపుణులు మాత్రం ఈ అలవాటు మన ఆరోగ్యానికి చాలా హానికరం అని హెచ్చరిస్తున్నారు. టీ లేదా ఛాయ్ తాగడం అనేది సర్వ సాధారణమైన విషయం. ఉదయం, సాయంత్రం టీ తాగదనిదే కొందరికి ఏ పని ముందుకు సాగదు. ఇక కొందరైతే ఉదయం సాయంత్రంతోపాటు మధ్య మధ్యలో టీలు తాగుతూనే ఉంటారు. వీరికి టీ తాగేందుకు ఒక సమయం అంటూ ఉండదు. అయితే, ఇలా ఎడాపెడా టీలు తాగడం ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఇంకా కొందరికైతే భోజనం పూర్తయిన వెంటనే టీ లేదా కాఫీ తాగడం ఒక అలవాటు. ముఖ్యంగా ఆఫీస్ బ్రేక్‌లలో లేదా ఇంట్లో భోజనం తర్వాత "ఒక కప్పు టీ అయితే చాలు" అనుకునేవారు ఎక్కువే. కానీ, ఆరోగ్య నిపుణులు మాత్రం ఈ అలవాటు మన ఆరోగ్యానికి చాలా హానికరం అని హెచ్చరిస్తున్నారు. ఐరన్ శోషణ తగ్గిపోతుంది.. టీ లో ఉండే టానిన్స్ అనే పదార్థాలు ఆహారంలో ఉన్న ఐరన్‌ను శరీరం గ్రహించకుండా అడ్డుకుంటాయి. దీని వల్ల ఐరన్ లోపం, అలసట, రక్తహీనత (ంనివఎతిజీ) వచ్చే ప్రమాదం ఉంది.జీర్ణక్రియ మందగిస్తుంది.. భోజనం తర్వాత టీ తాగితే కడుపులో జీర్ణ రసాల పనితీరు తగ్గుతుంది. ఫలితంగా గ్యాస్,



అజీర్ణం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు వస్తాయి. ప్రోటీన్ జీర్ణం సరిగా జరగదు.. టీలోని పాలీఫెనాల్స్ ప్రోటీన్లను బలంగా కట్టిపడేస్తాయి.దీంతో శరీరానికి అవసరమైన పోషకాలు పూర్తిగా అందవు.అసిడిటీ సమస్యలు పెరుగుతాయి.. టీ లో ఉన్న క్యాఫైన్ కడుపులో ఆమ్లాన్ని పెంచుతుంది. దీర్ఘకాలంలో గ్యాస్ట్రిక్, హార్ట్‌బర్న్ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఆరోగ్య నిపుణుల సూచన ప్రకారం.. భోజనం చేసిన తర్వాత కనీసం 45 నిమిషాల నుంచి 1 గంట గ్యాప్ ఇచ్చాకే టీ లేదా కాఫీ తాగడం మంచిది. గోరువెచ్చని నీరు, సోంపు నీరు, మజ్జిగ.. జీర్ణానికి సహాయపడే హెర్బల్ డ్రింక్స్ తీసుకోవచ్చు. టీ ఆరోగ్యానికి పూర్తిగా చెడు కాదు. కానీ తినే సమయానికి దగ్గరగా తాగితే పోషకాల శోషణపై ప్రతికూల ప్రభావం పడుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. రోజువారీ చిన్న అలవాట్లే భవిష్యత్ ఆరోగ్యాన్ని నిర్ణయిస్తాయి. భోజనం వెంటనే టీ తాగడం మానేసి.. కొద్దిసేపు విరామం ఇవ్వడం ద్వారా జీర్ణక్రియ మెరుగుపడి, శరీరానికి పూర్తి పోషకాలు అందుతాయి.

# అందం కోసం.. కాస్ట్‌లీ మేకప్ కిట్స్ వద్దు

**హైదరాబాద్ పెన్ పవర్:** అందంగా కనిపించాలని చాలా మంది అనుకుంటారు. ఇందుకోసం మార్కెట్‌లో రకరకాల బ్యూటీ ప్రొడక్ట్స్ వాడడం,సర్జరీలు చేసుకోవడం చేస్తారు. కానీ వాటి నుంచి పూర్తి పరిష్కారాన్ని పొందలేరు. పైగా కొన్ని సార్లు అవి లేనిపోని సమస్యలను తెచ్చిపెడతాయి. ముఖం అందంగా, మిళ మిళ మెరవాలని జనాలు ఎన్నో ప్రయత్నాలు చేస్తారు. మార్కెట్‌లో దొరికే రకరకాల ఉత్పత్తులను ఉపయోగిస్తారు. ఇందుకోసం చాలా డబ్బులు ఖర్చు చేస్తారు. కానీ మన వంటగధిలో దొరికే పసుపు, కొబ్బరిపాలు, రోజ్‌వాటర్ వంటి సహజ పదార్థాలను ఉపయోగించి మన ముఖాన్ని సులభంగా మెరిసేలా చేసుకోవచ్చని చాలా మందికి తెలియదు. అవును ఈ మూడు పదార్థాలను సరైన మొతాదులో తీసుకొని.. వాటి మూడింటి మిశ్రమంతో క్యూబ్ తయారు చేసుకొని ముఖానికి రాసుకోవడం ద్వారా చర్మాన్ని మెరిసేలా చేసుకొచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మీరు ఇంట్లోనే ఐస్‌క్యూబ్ ఫేస్ మసాజర్‌ను తయారు చేసుకునేందుకు ముందుగా ఒక టీస్పూను పసుపు, ముల్తానీ మట్టి, ఆరెంజ్ పీల్ పౌడర్‌ను తీసుకొని ఒక కప్‌లో వేసుకోండి. తర్వాత కప్పు రోజ్‌వాటర్, టీస్పూను కొబ్బరిపాలు, ఆరు చుక్కల నిమ్మనూనెను ఆ కప్‌లో వేసి బాగా కలపండి. తర్వాత ఆ మిశ్రమాన్ని ఐస్‌క్యూబ్స్ తయారు చేసే ట్రేలోపోసి డీ ఫ్రిజ్‌లో పెట్టండి. అవి ఐస్ క్యూబ్‌లా మారుతాయి. మీరు ఇప్పుడు తయారు చేసుకున్న ఐస్ క్యూబ్స్‌ను వారం రోజుల వరకు ఫ్రిజ్‌లో నిల్వ ఉంచుకోవచ్చు. వీటిని ఎలా వాడాలంటే.. రోజు మార్నింగ్ మీరు ముఖాన్ని శుభ్రంగా కడుక్కొని ఈ ఐస్ క్యూబ్‌తో 20 నిమిషాల పాటు ఫేస్ మసాజ్ చేసుకోండి. తర్వాత మరోసారి నీటితో శుభ్రంగా కడిగి తడి లేకుండా కాటన్ క్లాత్‌తో తుడుచుకోండి. ఆ తర్వాత మాయిశ్చరైజర్ లేదా అలోవెరా జెల్‌ను రెండింటిలో ఏదో ఒకటి ఫేస్‌పై అప్లై చేయండి. ఈ చిట్కాను మీరు క్రమం తప్పకుండా పాటిస్తే మీ ఫేస్‌పై పేరుకుపోయన మొండి మరకలు, నల్లమచ్చలు, వైట్, బ్లాక్ హెడ్స్ వంటికి పోయి మీ ముఖం ప్రకాశవంతంగా, మెరుస్తూ ఎప్పుడూ తాజాగా కనిపిస్తుంది. అంతేకాదు మీ చర్మం జిడ్డుగా మారకుండా నియంత్రిస్తుంది. చాలా కాలంగా ఉన్న మొటిమలు కూడా తొలగిపోతాయి. ఎందుకంటే పసుపులో ఉండే పోషకాలు వృద్ధాప్య ఛాయలను తగ్గించి చర్మం యవ్వనంగా కనిపించేలా చేస్తాయి.



# పిల్లల పుట్టు వెంట్రుకల విసర్జన.. శాస్త్రం చెబుతున్న ముహూర్తాల విశేషాల



**హైదరాబాద్ పెన్ పవర్:** హిందూ సంప్రదాయంలో షోడశ సంస్కారాలకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. అందులో భాగంగానే చిన్నారులకు నిర్వహించే 'పుట్టు వెంట్రుకల విసర్జన' లేదా 'చౌలం' కార్యక్రమం అత్యంత కీలకమైనది. శాస్త్రం ప్రకారం, మగపిల్లలకు ఈ కార్యక్రమం నిర్వహించాలనుకుంటే బేసి నెలలైన 3, 5, 7, 9 లేదా 11వ నెలల్లో చేయడం శ్రేయస్కరం. ఒకవేళ మొదటి ఏడాది వీలు పడకపోతే, మూడవ ఏట ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని జ్యోతిష నిపుణులు సూచిస్తున్నారు. ఆడపిల్లల విషయానికి వస్తే, శాస్త్ర నియమాలు కొంచెం భిన్నంగా ఉంటాయి. వీరికి సరి నెలలైన 4, 6, 8, 10 లేదా 12వ నెలల్లో పుట్టు వెంట్రుకలు తీయడం శుభప్రదంగా పరిగణించబడుతుంది. ఒకవేళ పుట్టిన ఏడాది దాటితే, ఆపై వచ్చే సరి సంవత్సరాల్లో అనగా రెండవ లేదా నాలుగవ ఏట ఈ కార్యక్రమం జరిపించడం ఉత్తమం. ఇలా శాస్త్రోక్తంగా చేయడం వల్ల పిల్లలకు ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం సిద్ధిస్తాయని పెద్దల నమ్మకం. వారాల ఎంపిక విషయానికి వస్తే, సోమ, బుధ, గురు మరియు శుక్రవారాలను అత్యంత శుభప్రదమైనవిగా జ్యోతిష్య శాస్త్రం పేర్కొంది. ఈ రోజుల్లో ఈ శుభకార్యం నిర్వహించడం వల్ల పిల్లలకు గ్రహ దోషాలు తొలగి, సానుకూల ఫలితాలు అందుతాయి. అయితే ఆదివారం, మంగళవారం మరియు శనివారాలను క్రూర వారాలుగా పరిగణిస్తారు కాబట్టి, ఈ రోజుల్లో పుట్టు వెంట్రుకలు తీయడం ఏమాత్రం మంచిది కాదని నిపుణులు

హెచ్చరిస్తున్నారు.సమయం మరియు లగ్నం విషయంలో కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. సాధ్యమైనంత వరకు ఉదయం పూట సూర్యరశ్మి ప్రసరించే సమయంలోనే ఈ కార్యక్రమం ముగించడం మంచిది. ముఖ్యంగా 'సింహ లగ్నం' లేదా ఇతర శుభ లగ్నాల్లో ఈ విధిని నిర్వహించడం వల్ల విశేషమైన ఫలితాలు లభిస్తాయి. సరైన ముహూర్తాన్ని ఎంచుకోవడం ద్వారా చిన్నారుల మేధస్సు పెంపొందుతుందని, వారు ఆరోగ్యవంతంగా ఎదుగుతారని శాస్త్ర వచనం.

## మసాలా పాపడ్ ఇష్టంగా తింటున్నారా..?


**హైదరాబాద్ పెన్ పవర్:** మసాలా పాపడ్ చాలామందికి హెల్త్‌ఫుల్ అనే అభిప్రాయం ఉన్నప్పటికీ.. అది రక్తంలో చక్కెర స్థాయిలను వేగంగా పెంచుతుందని తేలింది. జర్నల్ ఆఫ్ న్యూట్రిషనల్ అండ్ మెటాబాలిక్ హెల్త్ సైన్సెస్‌లో ప్రచురించిన ఈ అధ్యయనంలో మసాలా పాపడ్‌లోని కార్బోహైడ్రేట్లు త్వరగా జీర్ణమై గ్లూకోజ్‌గా మారడంతో రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు కదిలి చక్కెర పెరుగుతుందని తేల్చింది. సాధారణంగా భోజనం చేస్తున్న సమయంలో పాపడ్ తినడం చాలా ఇష్టం. పాపడ్ అనేక రకాలుగా దొరుకుతుంది. వివిధ రకాలు చాలా భిన్నమైన రుచిని కలిగి ఉంటాయి. కొన్ని ఆరోగ్యానికి మంచిదైతే.. మరికొన్ని మాత్రం సమస్యలకు దారితీయవచ్చు. ఒక తాజా అధ్యయనం ప్రకారం.. మనకు ఇష్టమైన క్రిస్పీ, మసాలా పాపడ్ చాలామందికి హెల్త్‌ఫుల్ అనే అభిప్రాయం ఉన్నప్పటికీ.. అది రక్తంలో చక్కెర స్థాయిలను వేగంగా పెంచుతుందని తేలింది. జర్నల్ ఆఫ్ న్యూట్రిషనల్ అండ్ మెటాబాలిక్ హెల్త్ సైన్సెస్‌లో ప్రచురించిన ఈ అధ్యయనంలో మసాలా పాపడ్‌లోని కార్బోహైడ్రేట్లు త్వరగా జీర్ణమై గ్లూకోజ్‌గా మారడంతో రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు కదిలి చక్కెర పెరుగుతుందని తేల్చింది. ఇది డయాబెటిస్ ఉన్నవారికి, షుగర్‌ను నియంత్రించుకొని జీవితం గడపాలి అనే వారికి ప్రత్యేకంగా హానికరం అని నిపుణులు హెచ్చరిస్తున్నారు.



మసాలా పాపడ్‌లో ఉండే కార్బోహైడ్రేట్లు త్వరగా జీర్ణమై రక్తంలో గ్లూకోజ్‌ను వేగంగా విడుదల చేస్తాయి. దీనివల్ల రక్తంలో చక్కెర స్థాయిలు త్వరితంగా పెరుగుతాయి, ఇది ఇన్సులిన్ రెసిస్టెన్స్ లేదా డయాబెటిక్ సమస్యలున్నవారికి ప్రమాదకరం. పాపడ్ తినేటప్పుడు పార్టషన్ నియంత్రించడం, ఫైబర్‌యూరితో కలిపి తినడం వంటి ప్రక్రియలు పాటిస్తే గ్లైసెమిక్ ప్రభావాన్ని తగ్గించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ఆరోగ్య నిపుణులు ఈ మసాలా స్నాక్‌ను మనోహరమైన రుచిగా గానే కాకుండా.. దాని పోషక విలువలను బట్టి కూడా ఆలోచించాలని సూచిస్తున్నారు. రక్తంలో చక్కెర నిల్వలు అత్యవసరంగా ఉన్నవారికి.. ప్రత్యేకంగా షుగర్ సమస్య ఉన్నవారికి పాపడ్ వంటి అధిక గ్లైసెమిక్ ఫుడ్‌లు తినేటప్పుడు జాగ్రత్తగా ఉండటం చాలా ముఖ్యమని చెబుతున్నారు. మీకు ఆరోగ్యకరమైన జీవనం కావాలంటే, సాధారణ రుచికర ఆహారాలకంటే స్టెడి షుగర్ కంట్రోల్ మీద ఎక్కువ దృష్టి పెట్టాలని ఆహార నిపుణులు సూచిస్తున్నారు. ఇది కేవలం సమాచారం మాత్రమే.. వైద్య సూచన కాదు. మీ వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా వైద్య సలహా తీసుకుని ఇలాంటి ఆహారాలను అందుకు అనుగుణంగా తినవచ్చు.

## శీతాకాలంలో వేడినీటితో స్నానం చేస్తే ఎముకలు బలహీనపడతాయా?

**హైదరాబాద్ పెన్ పవర్:** శీతాకాలంలో స్నానం చేసేటప్పుడు చాలా వేడి నీటిని ఉపయోగించవద్దు. చాలా వేడిగా లేని, కానీ చల్లగా అనిపించని నీటిని ఎంచుకోండి. స్నానం చేసిన వెంటనే మీ చర్మాన్ని పూర్తిగా తుడిచి ఆపై ఎక్కువగా ఎండకుండా ఉండటానికి మాయిశ్చరైజర్ లేదా నూనె రాయండి. శీతాకాలంలో స్నానం చాలా మంది ఇబ్బంది పడుతుంటారు. ఎందుకంటే తీవ్రమైన చలి కారణంగా నీళ్లను ముట్టుకోవాలంటేనే భయపడిపోతుంటారు. క్రమం తప్పకుండా స్నానం చేసేవారు కూడా శీతాకాలంలో గోరువెచ్చని నీటిని ఉపయోగిస్తారు. ఇప్పుడు చాలా మందిలో ఓ అపోహ ఉంది. వేడి నీటిలో స్నానం చేయడం వల్ల ఎముకలు బలహీనపడతాయని ప్రజలు చెప్పడం మీరు తరచుగా విని ఉండవచ్చు. వేడి నీరు ఎముకలలోని కాల్షియంను కరిగించి, వాటిని బలహీనపరుస్తుందని నమ్ముతుంటారు. ఇది నిజమేనా? దీని గురించి తెలుసుకుందాం. ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ పులక్ వాత్స్య ఒక ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో దీని గురించి ప్రస్తావించారు. వేడి నీటిలో స్నానం చేయడం వల్ల మీ ఎముకలలోని కాల్షియం కరిగిపోయి బలహీనపడుతుందనే వాదనలో ఎటువంటి నిజం లేదని ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ పులక్ వాత్స్యా వివరిస్తున్నారు. నిజానికి ఎముకల బలం మీ విటమిన్ డి స్థాయిలు, కాల్షియం, ప్రోటీన్ తీసుకోవడం, లైఫ్‌స్టైల్‌పై ఆధారపడి ఉంటుంది. మీరు చల్లని నీటిలో స్నానం చేస్తున్నారా లేదా వేడి నీటిలో స్నానం చేస్తున్నారా అనేది పట్టింపు లేదు. శీతాకాలం అయినప్పటికీ రోజూ స్నానం చేయడం మంచి అలవాటు అని, ఇది మీ పరిశుభ్రతను కాపాడుకోవడానికి సహాయపడుతుందని డాక్టర్ పులక్ అంటున్నారు. చలిగా ఉందని స్నానం చేయకుండా ఉండటం వెనుక ఎటువంటి శాస్త్రీయ కారణం లేదు. అయితే బ్యాలెన్స్ సమస్యలు ఉన్నవారు లేదా ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నరు ప్రతి 2-3 రోజులకు ఒకసారి స్నానం చేయాలని వైద్యులు సిఫార్సు చేస్తున్నారు. వేడి నీరు ఎముకలను బలహీనపరుస్తుందనే ఆలోచన ఒక అపోహ అయినప్పటికీ, శీతాకాలంలో చాలా వేడి నీటితో స్నానం చేయడం వల్ల కొంతమందికి సమస్యాత్మకంగా ఉంటుంది. అధికంగా వేడి నీరు చర్మంలోని సహజ నూనెలను తొలగిస్తుంది. దీని వలన పొడిబారడం, దురద, దద్దుర్లు వస్తాయి. ఇంకా, ఎక్కువసేపు వేడి స్నానం చేయడం వల్ల రక్తపోటు కూడా తగ్గుతుంది.



## ద్రాక్ష పండ్లతో గుండె పోటుకు చెక్..!

**హైదరాబాద్ పెన్ పవర్:** ద్రాక్ష పండ్లు అంటే ఎవరికి ఇష్టం ఉండదు. చిన్న పిల్లల నుంచి పెద్ద వారి వరకు ప్రతి ఒక్కరూ ఎంతో ఇష్టంగా, ద్రాక్ష పండ్లను తింటుంటారు. వీటిని తినడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ముఖ్యంగా ఇవి గుండె పోటు, స్ట్రోక్ వంటి ప్రమాదం నుంచి రక్షిస్తుందంట. ప్రతి రోజూ క్రమం తప్పకుండా వీటిని తీసుకోవడం వలన ఇది పేగు ఆరోగ్యాన్ని మెరుగు పరిచి, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుందని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ జావోపింగ్ లి అన్నారు. వారు ద్రాక్ష పండ్లను ప్రతి రోజూ తినే వారిపై అధ్యయనం చేయగా, అందులో ఆశ్చర్యకర విషయాలు వెలుగులోకి వచ్చాయంట. ముఖ్యంగా ద్రాక్ష పండ్లు తినే వారి ఆరోగ్యం క్రమంగా చాలా మెరుగు పడిందంట. ముఖ్యంగా గుండె సంబంధ సమస్యల ప్రమాదం చాలా వరకు తగ్గిందని వారు తెలియజేశారు. ద్రాక్ష పండ్లలో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉండటం వలన ఇవి చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, గుండె ఆరోగ్యానికి కారణం అవుతున్నాయని వారు తెలియజేయడం జరిగింది. పరిశోధకులు 21 సంవత్సరాల నుంచి 55 సంవత్సరాల మధ్య ఉన్న కొందరిని సర్వే చేయగా అందులో అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయంట. ముఖ్యంగా ప్రతి రోజూ క్రమం తప్పకుండా 40 ద్రాక్షలు తినే వారిలో కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గడమే కాకుండా, గట్ బ్యాక్టీరియా కూడా మెరుగు పడిందని వారు తెలిపారు. ముఖ్యంగా వీరిలో ఒఆఒ కొలెస్ట్రాల్ స్థాయిలు దాదాపు ఎనిమిది శాతం వరకు తగ్గిందని, అలాగే శరీరంలోని హనికరమైన కొవ్వులకు ఇదంనంగా పనిచేసే పిత్త ఆమ్లాల స్థాయిలు కూడా 40 శాతానికి పైగా తగ్గినట్లు వారు పేర్కొన్నారు. దీని వలన ప్రతి రోజూ ద్రాక్ష పండ్లు తినడం వలన ఇవి గుండె ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయని వారు సూచిస్తున్నారు. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించమే కాకుండా ప్రయోజనకరమైన గట్ బ్యాక్టీరియాకు ఇవి దోహద పడుతున్నాయంట. ప్రతి రోజూ ద్రాక్ష పండ్లు తినడం వలన ఇవి గట్ బ్యాక్టీరియాను మెరుగు పరిచి, జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. పేగు ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. ముఖ్యంగా ఇవి మలబద్ధకం, గ్యాస్, ఎసిడిటీ వంటి సమస్యలను కూడా తగ్గించడంలో కీలకంగా పని చేస్తాయంట. అందుకే పరిశోధకులు ద్రాక్ష పండ్లను సూపర్ ఫుడ్ అని అన్నారు. ఎందుకంటే, ఇవి గుండె ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా, కొలెస్ట్రాల్ స్థాయులను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.



## వరల్డ్ కప్‌తో పాటు 500 పైగా వికెట్లు: క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ కేన్ రిచర్డ్‌సన్ ప్రొఫెషనల్ క్రికెట్ కు గుడ్ బై చెప్పాడు. మంగళవారం (జనవరి 27) ఇన్‌స్టాగ్రామ్ వేదికగా రిచర్డ్‌సన్ తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటించాడు. 2009లో ఆస్ట్రేలియా జట్టులో అరంగేట్రం
చేసిన ఈ ఆసీస్ పేసర్ 17 ఏళ్ళ తర్వాత తన క్రికెట్ కెరీర్ కు వీడ్కోలు పలికాడు. ఆస్ట్రేలియా జట్టుతో పాటు బిగ్ బాష్ లీగ్ లో రిచర్డ్‌సన్ తనదైన ముద్ర వేశాడు. ముఖ్యంగా టీ20 క్రికెట్ లో ఈ ఆసీస్ పేసర్ తన మార్క్ చూపించాడు. చివరిసారిగా 2023లో ఆస్ట్రేలియా జట్టు తరపున ఆడిన రిచర్డ్‌సన్..ఈ మూడేళ్ళలో జట్టులో స్థానం కోసం పోరాడినా ఫలితం లేకపోయింది. "ఈ బిగ్ బాష్ లీగ్ ఆడి నేను ప్రొఫెషనల్ క్రికెట్ నుండి తప్పుకోవాలని నిర్ణయించుకున్నాను. 2009లో నా అరంగేట్రం నుండి ఇప్పటివరకు ప్రతి క్షణాన్ని ఆస్వాదించాను. నా కెరీర్ ముగించడానికి ఇదే నాకు సరైన సమయం. నా కెరీర్‌ను తీర్చిదిద్దిన కోచ్‌లు, నిర్వాహకులు, తోటి ఆటగాళ్లకు ముఖ్యంగా సౌత్ ఆస్ట్రేలియాకు నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నా దేశానికి ప్రాతినిధ్యం వహించే అదృష్టం నాకు కలిగింది. ప్రపంచవ్యాప్తంగా అనేక ఫ్రాంచైజీ జట్లతో పాటు, ఆస్ట్రేలియాకు కూడా ప్రాతినిధ్యం వహించాను". అని రిచర్డ్‌సన్ ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో రాశాడు.

34 ఏళ్ల రిచర్డ్‌సన్ ఆస్ట్రేలియా తరఫున 25 వన్డేలు, 36 టీ20 మ్యాచ్ ల్లో ఆడాడు. మొత్తం 84 అంతర్జాతీయ వికెట్లు పడగొట్టాడు. ఫస్ట్-క్లాస్ క్రికెట్‌లో 102 వికెట్లు.. లిస్ట్ ఎ క్రికెట్‌లో 153 వికెట్లు.. టీ20ల్లో 241 వికెట్లు తన
ఖాతాలో వేసుకున్నాడు. ఆస్ట్రేలియాలోని బిగ్ బాష్ లీగ్ లో రిచర్డ్‌సన్ వన్ ఆఫ్ ది బెస్ట్ బౌలర్ గా నిలిచాడు. 118 మ్యాచ్‌ల్లో 142 వికెట్లు తీసి టోర్నమెంట్‌లో అత్యధిక వికెట్లు తీసిన ఐదో బౌలర్ గా తన కెరీర్ ముగించాడు. 2021 టీ20 వరల్డ్ కప్ ఆస్ట్రేలియా గెలుచుకున్నప్పుడు రిచర్డ్‌సన్ జట్టులో ఉన్నాడు.

# ఒత్తిడిలో అతడు టీమిండియాకు కీలక ప్లేయర్.. యంగ్ క్రికెటర్‌పై రోహిత్ ప్రశంసలు

**హైదరాబాద్ పెన్ పవర్:** 2026 టీ20 వరల్డ్ కప్ కు 10 రోజుల సమయం మాత్రమే ఉంది. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఈ మెగా టోర్నీలో తొలిసారి 20 జట్లు ఆడుతుండడంతో భారీ హైప్ నెలకొంది. ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు ఈ టోర్నమెంట్ జరగనుంది. టోర్నీ ఇండియాలోనే జరుగుతుండడంతో డిఫెండింగ్ ఛాంపియన్ టీమిండియా టైటిల్ నిలబెట్టుకుంటుందని ఫ్యాన్స్ ఎంతో ఆతృత్తగా ఎదురు చూస్తున్నారు. దీనికి తోడు జట్టు సూర్య కెప్టెన్సీలోని టీమిండియా సూపర్ ఫామ్ లో ఉండడంతో అంచనాలు పెరిగిపోయాయి. జట్టు అత్యంత పటిష్టంగా ఉండడంతో పాటు గత రెండేళ్లలో తిరుగులేని విజయాలు సాధిస్తూ ముందుకు వెళ్తుంది.ఇండియాలో మ్యాచ్ విన్నర్లకు కొదువ లేదు. ఎవరికీ వారే తమదైన రోజున మ్యాచ్ ను టర్న్ చేయగలరు. అభిషేక్ శర్మ, సంజు శాంసన్ భారీ ఇన్నింగ్స్ లు ఆడగలరు. సూర్య ఎలాంటి ఆటగాడో ఇప్పటికే నిరూపించుకున్నాడు. స్వదేశంలో తిప్పేయడానికి స్పిన్నర్లు సై అంటున్నారు. పేసర్లుగా జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, హర్షిత్ రానా సూపర్ ఫామ్ లో ఉన్నారు. ఆల్ రౌండర్లు అక్షర్ పటేల్, హార్దిక్ పాండ్య, శివమ్ దూబే నిలకడగా రాణిస్తున్నారు. భారత జట్టులో ఎంతమంది మ్యాచ్ విన్నర్లు ఉన్నప్పటికీ వరల్డ్ కప్ ముందు టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ ఒక బిగ్ మ్యాచ్ ప్లేయర్ ను సూచించాడు. రోడ్‌మ్యాప్'లో జతిన్ సప్రుతో మాట్లాడుతూ రోహిత్ శర్మ ఇలా అన్నాడు.."అతని కెరీర్ ఇప్పుడే ప్రారంభమైందని నాకు తెలుసు. కానీ తిలక్ బిగ్ మ్యాచ్ ప్లేయర్. జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు చాలాసార్లు ఆదుకున్నాడు. మొదటసారి తిలక్ వర్మ ముంబై ఇండియన్స్ సెటప్ లో అడుగుపెట్టినప్పుడు అతనిలో ఏదో ఉందని నేను గుర్తించాను. నాతో మాట్లాడినప్పుడల్లా తిలక్ తనకు ఛాన్స్ ఇవ్వమని.. బ్యాటింగ్ ఆర్డర్ లో ముందుకు పంపితే తాను నిరూపించుకుంటానని చెప్పేవాడు. క్రికెట్ అంటే అతనికి పిచ్చి. ముఖ్యంగా ఆసియా కప్ లో పాకిస్థాన్ తో జరిగిన మ్యాచ్ లో అతని త నమ్మశక్యంగా లేదు. ఒకవైపు వికెట్లు పడుతున్నా మరోవైపు ఒత్తిడి తట్టుకొని రాణించడం చాలా కష్టం". అని



తిలక్ పై రోహిత్ ప్రశంసలు కురిపించాడు.

**ఫిట్ నెస్ సాధించని తిలక్ వర్మ:**

తిలక్ వర్మ విషయానికి వస్తే ప్రస్తుతం పూర్తి ఫిట్‌నెస్ సాధించలేదు. ఇప్పటికే న్యూజిలాండ్ తో తొలి మూడు టీ20 మ్యాచ్ లకు దూరమైన తిలక్ వర్మ చివరి రెండు టీ20లకు అందుబాటులో ఉండడం లేదు. పొత్తి కడుపు సర్జరీ నుంచి కోలుకుంటున్న తిలక్ ప్లేస్‌లో శ్రేయస్ అయ్యర్‌ను బుధ, శనివారాల్లో జరిగే నాలుగో, ఐదో మ్యాచ్‌ల్లో కొనసాగిస్తున్నట్టు బీసీసీఐ సోమవారం ప్రకటించింది. 'సర్జరీ తర్వాత తిలక్ ఫిజికల్ ట్రెయినింగ్ మొదలు పెట్టాడు. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో అతని రిహాబిలిటేషన్ సంతృప్తిగానే ఉంది. కానీ, ఫుల్ మ్యాచ్ ఫిట్‌నెస్ సాధించేందుకు మరికొంత సమయం అవసరం. అందుకే న్యూజిలాండ్‌తో చివరి రెండు మ్యాచ్‌లకు అందుబాటులో ఉండటం లేదు. పూర్తి ఫిట్‌నెస్ అందుకున్న తర్వాత ఫిబ్రవరి 3న ముంబైలో టీ20 వరల్డ్ కప్ వామప్ మ్యాచ్‌కు ముందు ఇండియా జట్టులో కలుస్తాడు' అని బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా పేర్కొన్నారు.

## మల్హోత్రా సూపర్ సెంచరీతో టీమిండియాకు భారీ స్కోర్.. జింబాబ్వే టార్గెట్ ఎంతంటే..?



**హైదరాబాద్ పెన్ పవర్:** అండర్-19 క్రికెట్ వరల్డ్ కప్ లో భాగంగా జింబాబ్వేతో జరిగిన మ్యాచ్ లో టీమిండియా బ్యాటింగ్ లో దుమ్ములేపింది. పసికూన జింబాబ్వే పై ప్రతాపం చూపిస్తూ భారీ స్కోర్ చేసింది. మంగళవారం (జనవరి 27) బులవాయో వేదికగా క్వీన్స్ స్పోర్ట్స్ క్లబ్ లో జరిగిన మ్యాచ్ లో విహాన్ మల్హోత్రా సెంచరీ (109)తో పాటు అభిజ్ఞాన్ కుండు (61), వైభవ్ సూర్యవంశీ (52) హాఫ్ సెంచరీలతో రాణించడంతో నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 352 పరుగులు చేసింది. 109 పరుగులు చేసిన విహాన్ మల్హోత్రా టాప్ స్కోరర్ గా నిలిచాడు. జింబాబ్వే బౌలర్లలో టటెండా చిముగోరో మూడు వికెట్లు పడగొట్టాడు. సింబరాషే ముడ్జెంగెరెరే, పనాషే మజాయ్ తలో రెండు వికెట్లు తీసుకున్నారు. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన ఇండియాకు తుఫాన్ ఆరంభం లభించింది. ఆరోన్ జార్జ్, వైభవ్ సూర్యవంశీ మెరుపులతో తొలి నాలుగు ఓవర్లలోనే ఒడియా 44 పరుగులు రాబట్టింది. ఉన్నంత సేపు వేగంగా ఆడిన ఆరోన్ జార్జ్ 23 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద ఔటయ్యాడు. అయితే సూర్యవంశీ మాత్రం మరో ఎండ్ లో తన విధ్వంసం ఆపలేదు. చూస్తుండగానే హాఫ్ సెంచరీ బాదేశాడు. రెండో వికెట్ కు మాత్రేతో కలిసి 56 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. మాత్రతో పాటు సూర్యవంశీ (52) స్వల్ప వ్యవధిలో ఔట్ కావడంతో ఇండియా 101 పరుగుల వద్ద మూడు వికెట్లు కోల్పోయింది.

వేదాంత్ త్రివేది (13) కూడా తక్కువ స్కోర్ కే ఔట్ కావడంతో ఇండియా 130 పరుగులకే నాలుగు వికెట్లు చేజార్చుకొని కష్టాల్లో పడింది. ఈ దశలో జట్టుకు ఆదుకునే బాధ్యత విహాన్ మల్హోత్రా, అభిజ్ఞాన్ కుండు తీసుకున్నారు. వీరిద్దరూ ఐదో వికెట్ కు 123 పరుగులు జోడించి జట్టును భారీ స్కోర్ దిశగా నడిపారు. హాఫ్ సెంచరీ చేసి కుండు ఔటైనా ఆ తర్వాత మల్హోత్రా మాత్రం చివరి వరకు క్రీజ్ లో ఉండి జట్టుకు భారీ స్కోర్ అందించాడు. చివర్లో ఖిలాన్ పటేల్ 12 బంతుల్లోనే 30 పరుగులు చేసి జట్టును 350 పరుగుల మార్క్ కు చేర్చాడు.

# రీజనల్ మార్కెట్ లో వీళ్లకు పోటీనే లేదా?

**దిశా పటానీ: ఎల్లే కవర్‌పై చంపు తోంది**







కమర్షియల్ చిత్రాలతో రీజనల్ మార్కెట్ ఫరిదిలో సినిమాలు చేసే దర్శకులు ఎంత మంది అంటే ? ప్రముఖంగా ముగ్గురు దర్శకులు హైలైట్ అవుతారు.కమర్షియల్ చిత్రాలతో రీజనల్ మార్కెట్ ఫరిదిలో సినిమాలు చేసే దర్శకులు ఎంత మంది అంటే ? ప్రముఖంగా ముగ్గురు దర్శకులు హైలైట్ అవుతారు. వాళ్లే త్రివిక్రమ్, అనీల్ రావిపూడి, గోపీచంద్ మలినేని, బాబి కొల్లి. వీళ్లు గాక హరీష్ శంకర్, పూరి జగన్నాథ్, సురేందర్ రెడ్డి, బోయపాటి శ్రీను లాంటి వారు ఉన్నా? వీళ్లంతా ఫెయిల్యూర్స్ లో ఉన్నారు. ప్రధానంగా ఫామ్ లో ఉంది మాత్రం పై నలుగురు దర్శకులే. కొంత కాలంగా టాలీవుడ్ లో వాళ్ల చిత్రాలకు తిరుగు లేదు. ఎలాంటి సినిమాలు చేసినా కమర్షియల్ గా మంచి ఫలితాలు సాధిస్తున్నాయి.అనీల్ రావిపూడి ఇప్పటి వరకూ తొమ్మిది సినిమాలు చేసాడు. తొమ్మిది బ్లాక్ బస్టర్లు అయ్యాయి. అవేమి గొప్ప కథలు కాదు. ఎంటర్ టైనింగ్ గా ప్రేక్షకులకు కనెక్ట్ చేసి కాసుల వర్షం కురిపించాడు. రెండున్నర గంటల పాటు ప్రేక్షకులకు చక్కని వినోదాన్ని అందించాడు. ఈ విషయంలో అనీల్ కూడా ఎంతో ఓపెన్ గా ఉంటాడు. తన సామర్థ్యం హాస్యం అని దాన్ని బేస్ చేసుకుని తన ఫరిదిలో ఎంటర్ టైన్ చేస్తానన్నాడు. అలాగే కంటున్యూ అవుతాడు. తానేదో గొప్ప సినిమాలు తీసానని ఏనాడు ప్రగల్బాలు పకలేదు. అనీల్ జమానా టాలీవుడ్ లో ఇంకొంత కాలం తిరుగుండదు.ఈ జానర్లో సినిమాలు చేసే దర్శకులు అనీల్ ఒక్కడే కనిపిస్తున్నాడు. డైరెక్టర్ బాబి ట్రాక్ రికార్డు కూడా బాగుంది. -పవర్- నుంచి -డాకు మహారాజ్- వరకూ కమర్షియల్ గా మంచి విజయాలు అందించాడు. -సర్దార్ గబ్బర్ సింగ్- తప్ప మిగతా సినిమాలన్నీ మంచి విజయం సాధించినవే. చిరంజీవి, బాలయ్య, వెంకటేష్ లాంటి సీనియర్లకు బాబి అంటే ఎనలేని నమ్మకం. వారందరితో పనిచేసి విజయాలు అందించి ఆ నమ్మకాన్ని ఏర్పరుచుకున్నాడు.మాస్ కంటెంట్ ని కొత్తగా ప్రజెంట్ చేసే ప్రయత్నం చేస్తాడు. అందుకే బాబి సక్సెస్ అయ్యాడు. తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ ఏర్పడింది.మరో మాస్ మసాలా డైరెక్టర్ గోపీచంద్ మలినేని కూడా బాబిలా సక్సెస్ అయిన డైరెక్టరే. కమర్షియల్ గా ఇతడి సినిమాలు మంచి విజయాలు సాధిస్తాయి. బడ్జెట్ కూడా భారీగా ఉండదు. -జాట్- సినిమాతో బాలీవుడ్ లో లాంచ్ అయిన సంగతి తెలిసిందే. నార్త్ లో సైతం దర్శకుడిగా మంచి గుర్తింపు తొలి సినిమాతోనే దక్కించుకున్నాడు. ఆ సినిమాకు సీక్వెల్ చేసే ఆలోచనలో కూడా మలినేని ఉన్నాడు. సీనియర్ హీరోలు గోపీచంద్ ని రిపీట్ చేస్తున్నారంటే? కారణం సక్సెస్ ఫార్ములా తెలిసిన దర్శకుడి కావడంతోనే సాధ్యమవుతుంది. వీళ్లందరికీ కాస్త భిన్నంగా త్రివిక్రమ్ విజయాలుంటాయి. బలమైన కథ గురూజీ సినిమాల్లో హైలైట్ అవుతుంది. ఆ పాత్రలను అంతే బలంగా చెబుతాడు. అదే ఈ మాస్టర్ ప్రత్యేకత. రీజనల్ మార్కెట్ ఫరిదిలో ఈ నలుగురుకి పోటీ లేనే లేదు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001
and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965